విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 338 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 24 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-

India Post

అమెరికాకు తపాలా సర్వీసులు
తాత్కాలికంగా బంద్

- ఈ నెల 25 నుంచే అమల్లోకి..
- 100 డాలర్ల దాకా విలువైన లేఖలు, డాక్యుమెంట్లు, గిఫ్ట్ ఐటమ్స్ పంపొచ్చు
- అవి మినహా ఇతర పార్సిళ్ల బుకింగ్‌లు నిలిపివేత
- తపాలా శాఖ ప్రకటన

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :

అమెరికాకు కొన్ని రకాల తపాలా సేవలను ఈ నెల 25వ తేదీ నుంచి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు భారత తపాలా శాఖ ప్రకటించింది. పన్ను నిబంధనల్లో అమెరికా ప్రభుత్వం మార్పులు చేయడమే ఇందుకు కారణమని వెల్లడించింది. ప్రధానంగా పార్సిల్ సేవలను నిలిపివేయనున్నట్లు పేర్కొంది. 800 డాలర్ల వరకు విలువైన వస్తువులపై పన్నురహిత మినహాయింపులను ఉపసంహరిస్తున్నట్లు - మిగతా3లో

స్వచ్ఛ గ్రామాలు..
స్వచ్ఛ ఆలోచనలు

- ఊరిని శుభ్రంగా ఉంచడమే కాదు.. మంచి దృక్పథమూ ఉండాలి
- వాళ్లు చెత్తపై పన్ను వేశారు.. మేం దాంతో సంపద సృష్టిస్తున్నాం
- పారిశుద్ధ్య కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా
- 'స్త్రీశక్తి'తో ఇప్పటికే కోటి మంది ఉచిత ప్రయాణం
- పెద్దాపురం 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' సభలో సీఎం

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :

'స్వచ్ఛ ఆంధ్ర అంటే ఊళ్లో చెత్తను తీయడమే కాదు మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండేలా చూసుకోవాలి. గత ప్రభుత్వంలో చెత్తపై పన్ను వేసి, ఎక్కడా చెత్త తీసింది లేదు. 85 లక్షల టన్నుల చెత్తను పట్టణాల్లో వదిలేశారు. మా ప్రభుత్వం పన్ను రద్దు చేయడంతో పాటు ఇళ్లలో వ్యర్థాలకు డబ్బులు ఇస్తున్నాం. ఇదీ నాటి పాలనకు, నేటి పాలనకు తేడా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో శనివారం నిర్వహించిన 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలి, ఆదాయం పెరగాలి, ఆనందంగా గడపాలని తమ లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. వ్యర్థాలతో సంపదను సృష్టించేలా సర్క్యులర్ ఎకానమీ పాలసీని తీసుకువచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. 'వరి గడ్డి నుంచి అట్టపెట్టెల తయారీ, సముద్రపు నాచుతో బయోకెమికల్, ప్రొటీన్, మెడిసిన్ తయారుచేసే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌ను నిషేధించి, ఈ-వ్యర్థాలను రీసైక్లింగ్ చేయిస్తాం. ఇళ్ల వద్దకే వాహనం - మిగతా2లో



ఇబ్బందైతే కొనకండి!

- చమురు ఉత్పత్తులపై ట్రంప్ సర్కార్‌కు తెగేసి చెప్పిన విదేశాంగ మంత్రి జైశంకర్
- స్వప్రయోజనాలతో కూడిన అధికారిక వ్యాపారం మీది!
- మాది వ్యాపారమంటారా?
- ట్రంప్ విదేశాంగ విధానం పూర్తిగా అగమ్యగోచరం
- ముందు సొంతిల్లు దిద్దుకోండి అమెరికాకు పదునైన చురకలు

5

అధికార లాంఛనాలతో..
సురవరం అంత్యక్రియలు

- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- నేటి మధ్యాహ్నం 3 గంటలకు అంతిమయాత్ర
- ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్
- సహా ప్రముఖుల సంతాపం

వివరాలు 5లో..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి
అత్యంత ఆందోళనకరం

- కేవలం ఈ 14 నెలల్లోనే రూ.1,86,361 కోట్లు అప్పు చేసిన కూటమి ప్రభుత్వం
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో ఇది ఏకంగా 56%
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 2019-24 మధ్య చేసిన అప్పు రూ.3,32,671 కోట్లు
- మీ అవినీతి వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- ఆదాయాలు తగ్గి.. ఆకాశాన్ని అంటేలా అప్పులు పెరగడం ఆందోళనకరం.. 2023-24తో పోల్చితే 2024-25లో రాష్ట్ర సొంత ఆదాయ వృద్ధి కేవలం 3.08 శాతమే

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :

చంద్రబాబు కూటమి ప్రభుుత్వం వైఫల్యాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ నమ్మబలికిన టీడీపీ, జనసేన కూటమి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తంగా మార్చేసిందని తూర్పారబట్టారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గణాంకాలను - మిగతా2లో

ఏడాదికి 50 రాకెట్లు ప్రయోగించగలమా?

- అంతరిక్ష శాస్త్రవేత్తలను ప్రశ్నించిన ప్రధాని మోదీ
- ప్రైవేటు రంగం ముందుకొచ్చి సహకరించాలని పిలుపు
- భవిష్యత్తులో చేపట్టే మిషన్ల కోసం భారత్ వ్యోమగాముల సమూహాన్ని ఏర్పాటు

5

సార్లొచ్చారు

- 16,347 మంది జీవితాల్లో వెలుగులు
- రాష్ట్ర చరిత్రలో ఇదే అతిపెద్ద డీఎస్సీ
- నాలుగు నెలల్లోనే భర్తీ ప్రక్రియ పూర్తి
- నేడు మెరిట్ అభ్యర్థులకు కాల్ లెటర్లు
- రేపటినుంచి జిల్లాల్లో సర్టిఫికెట్ల పరిశీలన
- ఒక్క పోస్టూ భర్తీ చేయకుండా జగన్ వంచన

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :

ప్రభుత్వ ఉద్యోగం అనేది ఓ కల. టీచర్ ఉద్యోగం సాధించడమనేది కొన్ని లక్షల మంది నిరుద్యోగుల జీవితాశయం. అలాంటి వారి లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. విభజిత రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని స్థాయిలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి ఒకేసారి 16,347 మంది జీవితాల్లో వెలుగులు నింపింది. సీఎం చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత మెగా డీఎస్సీ ఫైలుపైనే తొలి సంతకం చేశారు. ఎలాంటి న్యాయ వివాదాలకూ తావులేకుండా - మిగతా2లో

2047 నాటికి స్పేస్ లీడర్ ఇండియా

- అంతరిక్ష ప్రయోగాల్లో మనకు తిరుగులేదు
- 'గగన్‌యాన్' మిషన్ వ్యోమగాముల ధీమా
- అంతరిక్ష ప్రయోగాల్లో భారత్‌కిక స్వర్ణయుగమే శుభాంశు భవిష్యవాణి

5

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా అడుగులేద్దాం

- చెత్తే కదాని విసిరిపారేస్తే విష వలయమే
- విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగంతో మానవ మనుగడకే ముప్పు
- సీజనల్ వ్యాధులపై అవగాహన, అప్రమత్తత ముఖ్యం
- స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్య ఆంధ్రను సాకారం చేద్దాం
- భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని బహుమతిగా ఇద్దాం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వీరులపాడు, మహానగర్

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఆరోగ్య ఆంధ్ర తొలి సోపానమని.. ఇష్టానుసారం ప్లాస్టిక్‌ను వినియోగించడంతో పాటు ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే అది తిరిగి తిరిగి మనచుట్టూ విష వలయంగా ఏర్పడుతుందని.. అందుకే ప్రతిఒక్కరూ స్వీయ క్రమశిక్షణతో స్వచ్ఛాంధ్ర సంకల్పంలో భాగస్వాములమవుదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మండల పరిధిలోని జయంతి గ్రామంలో జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర (ఎస్ఏఎస్ఏ) కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. తొలుత స్థానిక మహాత్మాగాంధీ పార్కులో గ్రామ సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిశు వికాసం-అంగన్వాడీ కేంద్రాల సేవలు, సీజనల్ వ్యాధులపై అవగాహన, దోమల నియంత్రణ చర్యలు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ద్వారా ఉత్పత్తి చేసిన వర్మీ కంపోస్టు స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి నెలా ఒక్కో థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని, ఈ నెల సీజనల్ హైజీన్ (వర్షాకాల శుభ్రత) ఇతివృత్తంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వ్యక్తిగత శుభ్రత, ఇంటి శుభ్రత, పరిసరాల శుభ్రతపై ప్రతిఒక్కరూ దృష్టిసారించి సమష్టి భావనతో అడుగులేస్తే ఆరోగ్య ఆంధ్ర, ఆరోగ్య భారత్ సాకారమవుతుందన్నారు. భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని బహుమతిగా ఇద్దామని పేర్కొన్నారు. చెత్తను సరైన విధంగా వేరుచేసి ఇవ్వడం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ద్వారా ఉత్పత్తి అయ్యే వర్మీ కంపోస్టును వినియోగించడం, డ్రెయిన్లను క్లీన్‌గా ఉంచడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం వంటి వాటిలో భాగస్వాములు కావాలన్నారు. వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, ఆ సమస్యల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకొని, దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. డెంగీ, మలేరియా వంటి విష జ్వరాల బారినపడకుండా మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సెల్ఫీ స్టాండ్‌లో కలెక్టర్ లక్ష్మీశ ఫొటో దిగారు. తడి చెత్త, పొడి చెత్తను సరైన విధంగా వేరుచేసి ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్న గ్రామానికి చెందిన పది మంది మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి, పూల మొక్కలను బహూకరించారు. అదేవిధంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న సిబ్బందిని, ఆశా కార్యకర్తలను సత్కరించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంపొదిస్తూ గ్రామంలో చేసిన ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అధిక ఆదాయాలు ఇచ్చే ఉద్యాన పంటల సాగుపైనా దృష్టిపెట్టాలని.. ఉపాధి హామీ పథకం సహాయంతో ఉద్యాన పంటలను ఉచితంగా చేపట్టి ఆర్థిక సాధికారత దిశగా అడుగులేయాలని సూచించారు. జయంతి గ్రామం రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛాంధ్ర అవార్డును కూడా కైవసం చేసుకునేలా సమష్టిగా కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమానికి హాజరైన వారితో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, డీపీవో పి.లావణ్యకుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ప్రత్యేక అధికారి పి.ఎం.సుభాని, ఎంపీటీసీ సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ భరత్‌రెడ్డి, జిల్లా మలేరియా అధికారి డా. మోతిబాబు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలు.. స్వచ్ఛ ఆలోచనలు

-మొదటిపేజీ తరువాయి

పంపించి.. ప్లాస్టిక్, ఈ-వేస్ట్, ఇతర వ్యర్థాలను సేకరించి వాటికి డబ్బులిస్తున్నాం. మాకు సంపద సృష్టించడంతో పాటు ఆదాయాన్ని పంచడం తెలుసు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో 95, గ్రామీణ ప్రాంతాల్లో 48 శాతం చెత్తసేకరణ జరుగుతోంది. ఐదు లక్షల కుటుంబాలు కంపోస్ట్ తయారు చేసి, గార్డెనింగ్‌కు వినియోగిస్తున్నాయి. మరో 10.65 లక్షల మంది కిచెన్, టెర్రస్ గార్డెన్‌లతో ఆదర్శంగా నిలుస్తున్నారు. అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తాం. పురపాలక సంఘాలు మొదలుకొని అంగన్‌వాడీ కేంద్రాల వరకు స్వచ్ఛ పురస్కారాలు అందిస్తాం.

సూపర్‌హిట్ చేసి చూపించాం

నేను, పవన్ కల్యాణ్ ఆ రోజు సూపర్ సిక్స్ అని ముందుకొచ్చాం. చాలామంది సాధ్యం కాదన్నారు.. ఈరోజు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి చూపించింది. ఒకటో తేదీన నూరు శాతం పింఛన్లు, 47 లక్షల మంది రైతులకు అన్నదాతా సుఖీభవ సాయం, మరమగ్గాలు, చేనేత మగ్గాలకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం. త్వరలో నేతన్న భరోసా కింద రూ.25 వేలు ఇస్తాం. నాయీబ్రాహ్మణులు, సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు లబ్ధి చేకూర్చాం. ఉచిత బస్సు అంటే ఎగతాళి చేశారు. వారంలోనే కోటి మందికి పైగా మహిళలు ప్రయాణం చేశారు. డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి కార్యక్రమం చేపట్టాం. రూ.10 లక్షల కోట్లు విలువచేసే వివిధ ప్రాజెక్టులకు ఒప్పందాలు చేసుకున్నాం. ఇంతకన్నా సంక్షేమ పాలన ఉంటుందా?

భవిష్యత్తు మరింత ఆశాజనకం

ఒక్కో ఇటుక పేర్చుకుంటూ, ఒక్కో మెట్టు ఎక్కుతున్నాం. విదేశాల నుంచి పెట్టుబడులు, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నాం. విశాఖ ఉక్కు ప్రైవేటుపరం కాకుండా రూ.12 వేల కోట్లు మంజూరు చేయించి, పనులు ప్రారంభించాం. భవిష్యత్తు మరింత ఆశాజనకంగా ఉంటుంది. అక్టోబర్ నుంచి పేదలపై పన్నుల భారం తగ్గి, కొనుగోలు శక్తి పెరుగుతుంది. అభివృద్ధి, మెరుగైన జీవన ప్రమాణాలు సుస్థిర పాలనతో సాధ్యం. అందుకే వైకుంఠపాళిలా కాకుండా కొన్నాళ్లపాటు మాకే అవకాశమివ్వండి' అని సీఎం పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రం అందిస్తున్న సీఎం చంద్రబాబు. వేదికపై మంత్రి నారాయణ, ఎంపీలు సతీష్, ఉదయ్ శ్రీనివాస్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, ఎమ్మెల్యే దివ్య తదితరులు

పారిశుద్ధ్య కార్మికులకు కొత్తగా బీమా

పారిశుద్ధ్య కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా వర్తించేలా యాక్సిస్ బ్యాంకు కొత్త పథకాన్ని అమల్లోకి తెచ్చిందని చంద్రబాబు చెప్పారు. శాశ్వత ఉద్యోగి అయితే రూ.కోటి, తాత్కాలిక ఉద్యోగికి రూ.20 లక్షలు.. శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.కోటి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి రూ.20 లక్షలు, పాక్షిక వైకల్యానికి గురయితే 75 శాతం, కాంప్లిమెంటరీ ఎడ్యుకేషన్ గ్రాంట్ కింద రూ.8 లక్షల సాయం అందించనున్నారని వివరించారు. రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో 55,686 మంది పారిశుద్ధ్య సిబ్బందికి ఈ బీమా భద్రత లభించనుందన్నారు. పురపాలకశాఖ ఉన్నతాధికారులు, యాక్సిస్ బ్యాంకు ప్రతినిధులతో పారిశుద్ధ్య కార్మికులకు బీమా పాలసీ పత్రాలను అందించారు. తొలుత పెద్దాపురం పట్టణంలోని కుమ్మరవీధి దొరయ్యపేటలో ఏర్పాటు చేసిన మ్యాజిక్ డ్రెయిన్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలు, చిన్నారులతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తల్లికి వందనం అందాయా లేదా అని ఆరా తీశారు. ఆటోగ్రాఫ్ అడిగిన ముగ్గురు విద్యార్థుల చొక్కాలపై సంతకాలు చేశారు. మహిళలతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం పట్టణంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో పురపాలకశాఖ మంత్రి నారాయణ, ఎంపీలు ఉదయ శ్రీనివాస్, సానా సతీష్, ప్రభుత్వ విప్ యనమల దివ్య, పెద్దాపురం శాసనసభ్యుడు చినరాజప్ప, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

50 కుటుంబాల దత్తత

పెద్దాపురంలో లలితా రైస్ ఇండస్ట్రీస్‌కు చెందిన మట్టె శ్రీనివాస్, పట్టాభి ఆగ్రోఫుడ్స్ ఎండి బీవీ కృష్ణారావు మార్గదర్శులుగా చెరో 25 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు వేదికపై ప్రకటించారు. వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన అన్ని సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరం: వైఎస్ జగన్

-మొదటిపేజీ తరువాయి

ఉటంకిస్తూ చంద్రబాబు కూటమి సర్కార్ ఆర్థిక విధానాలను కడిగిపారేశారు. ఈ మేరకు వైఎస్ జగన్ శనివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో ఇంకా ఏమన్నారంటే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 2019%-%24 మధ్య అప్పటి విపక్షాలు తెలుగుదేశం, జనసేన పార్టీ లు పదే పదే అసత్యాలు ప్రచారం చేస్తూ, ప్రభుత్వంపై బురద చల్లడమే లక్ష్యంగా పని చేశాయి. ప్రభుత్వ విధానాల వల్ల అప్పులు విపరీతంగా పెరుగుతున్నాయని, మరోవైపు కీలక రంగాల్లో మూల ధన వ్యయం బాగా తగ్గడం వల్ల ప్రభుత్వ ఆదాయం దారుణంగా తగ్గుతోందని.. దీని వల్ల రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని, అది ఆర్థిక మాంద్యాన్ని సూచిస్తోందని నిందించాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టించి, రాష్ట్ర ఆదాయాన్ని చాలా వేగంగా పెంచడంతో పాటు, అప్పులు పెరగకుండా చూస్తామని గత ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీ లు హామీ ఇచ్చాయి. కానీ.. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వ పనితీరును ఒకసారి పరిశీలిస్తే, కఠోర వాస్తవాలు కనిపిస్తాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత ఆదాయంలో (పన్నులు, పన్నేతర వసూళ్లు), అంతకు ముందు ఏడాది (2023%-%24)తో పోల్చి చూస్తే కేవలం 3.08 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. అదే సమయంలో దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) 9.8 శాతం వృద్ధి ఉంటుందని అంచనా వేస్తే, కేంద్ర ప్రభుత్వ సొంత ఆదాయంలో 12.04 శాతం పెరుగుదల నమోదైంది. మరి ఇక్కడ టీడీపీ కూటమి ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్నట్లుగా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) 12.02 శాతం ఉంటే, ప్రభుత్వ సొంత ఆదాయం అత్యల్పంగా 3.08 శాతం వృద్ధికే ఎందుకు పరిమితమైంది? గత ఏడాది రాష్ట్ర ఆదాయం దారుణంగా పడిపోయినప్పటికీ, ఈ ఆర్థిక సంవత్సరం 2025%-%26లో పరిస్థితి మారుతుందని అంతా భావించారు. కానీ, ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో అదే ఆర్థిక అస్తవ్యస్త పరిస్థితి ప్రస్ఫుటమవుతోంది. గత ఏడాది ఇదే సమయంతో పోల్చి చూస్తే, వస్తు సేవల పన్ను (జీఎస్టీ), అమ్మకం పన్నుల ఆదాయంలో ఇప్పటికే తగ్గుదల కనిపిస్తోంది. ఇదే సమయంలో 2023%-%24లో తొలి నాలుగు నెలల్లో వచ్చిన ఆదాయంతో, ఇప్పుడు 2025%-%26లో మొదటి నాలుగు నెలల్లో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయాన్ని (సీఏజీఆర్) పరిగణనలోకి తీసుకుంటే అది కేవలం 2.39 శాతం మాత్రమే పెరిగింది. వాస్తవానికి అది కనీసం 10 శాతం ఉండాల్సి ఉంది. మరో అత్యంత ఆందోళకర అంశం రాష్ట్ర అప్పులు విపరీతంగా పెరగడం. వైఎస్సార్‌సీపీ హయాంలో 2019%-%24 మధ్య రాష్ట్ర ప్రభుత్వ మొత్తం రుణాలు (పబ్లిక్ డెట్, పబ్లిక్ ఎకౌంట్, ప్రభుత్వ గ్యారెంటీతో కార్పొరేషన్ల అప్పులు, ప్రభుత్వ గ్యారెంటీ లేకుండా చేసిన కార్పొరేషన్ల అప్పులు) రూ.3,32,671 కోట్లు. కాగా, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం ఈ 14 నెలల్లో చేసిన మొత్తం అప్పులు ఏకంగా రూ.1,86,361 కోట్లు. అంటే గత ప్రభుత్వం మొత్తం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో 56 శాతం రుణాలను కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల్లోనే చేసింది. ఒకవైపు రాష్ట్ర ఆదాయంలో వృద్ధి చాలా తక్కువగా ఉండడం, మరోవైపు అప్పులు ఆకాశాన్ని అంటే విధంగా పెరగడం అత్యంత ఆందోళనకరం. అందుకే ఇప్పటికైనా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం, తమ విధానాలను పునరాలోచించాలి. ఎందుకంటే ఇప్పటికే మీ విధానాల వల్ల తీవ్ర అవినీతితో ప్రభుత్వ ఆదాయానికి భారీగా దగండి పడింది.

స్త్రీ శక్తి పథకానికి మహిళల నుండి అపూర్వ స్పందన

కృష్ణాజిల్లా ఏపీఎస్ఆర్టీసీ ప్రజా రవాణా అధికారి కె. వెంకటేశ్వర్లు

గన్నవరం, మహానగర్

స్త్రీ శక్తి పథకానికి మహిళల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని కృష్ణాజిల్లా ఆర్టీసీ ప్రజా రవాణా అధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన గన్నవరం డిపోను సందర్శించినారు. గన్నవరం డిపోలో 61 బస్సులకు గాను 51 బస్సులకు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతి ఉందని తెలిపినారు. స్త్రీ శక్తి పథకం ఈనెల 15వ తేదీ న ప్రారంభించిన రోజు నుంచి 22వ తేదీ వరకు అనగా 8 రోజులకు గాను గన్నవరం డిపో బస్సులలో 1.10 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, 34 లక్షల రూపాయలు రాయితీ పొందారని ఆయన తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులు లేకుండా, ఎటువంటి బస్సు ఫెయిల్యూర్స్ లేకుండా గన్నవరం డిపోలో స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందుకు ఆయన డిపో మేనేజర్ ను, సూపర్వైజర్లను, సిబ్బందిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ జీరో బ్రేక్ డౌన్స్ లక్ష్యంగా, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తిస్తూ ఎటువంటి ఫిర్యాదులు లేకుండా పనిచేయాలని అన్నారు. ఆయన డిపోలోని అన్ని సెక్షన్లను, బస్సులను తనిఖీ చేసినారు. బస్సు రిపేర్ అయిన తర్వాత రోడ్ టెస్ట్ కు వెళ్లి బస్సు సామర్థ్యాన్ని పరిశీలించినారు. ఇకముందు కూడా గన్నవరం డిపోలో స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు.

వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడు అరెస్టు

గన్నవరం, మహానగర్

వరుసగా దొంగతనాలు చేస్తున్న ఒక నేరస్థుడిని ఉంగుటూరు పోలీసు అధికారులు అరెస్టు చేసి, అతని వద్ద నుండి సుమారు ఏడు లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు, మూడు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 3వ తేదీ అర్ధరాత్రి సమయంలో వెన్నుతల గ్రామంలో బొమ్మి సింహాచలం అనే మహిళ ఇంట్లో దొంగతనం జరిగింది. ఈ ఘటనపై ఉంగుటూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసు దర్యాప్తు చేయమని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆదేశాలు జారీ చేశారు. గన్నవరం డి.ఎస్.పి. చలసాని శ్రీనివాసరావు, సి.ఐ. శివ ప్రసాద్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందం ఏర్పడింది. సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా చిత్రాలు ఆధారంగా విచారణ జరిపిన పోలీసులు ఈ నేరానికి విజయవాడకు చెందిన పాత నేరస్థుడు బుగత శివ (34 సంవత్సరాలు) కారణమని గుర్తించారు. అతని పై గతంలో పలు పోలీసు స్టేషన్లలో ఇరవైకి పైగా దొంగతన కేసులు, ఒక హత్య కేసు ఉన్నట్టు తేలింది. ఇటీవల జైలు నుండి బయటపడి మళ్లీ దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ నెల 22వ తేదీన ఆనందపురం అడ్డరోడ్డు వద్ద వాహనాల తనిఖీ జరుగుతున్న సమయంలో బుగత శివ అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను వెన్నుతలలో దొంగిలించిన మూడు కాసుల బంగారు గొలుసు, బాదంపూడి ప్రాంతంలో దొంగిలించిన ఆభరణాలు, అలాగే ఎలూరు, వీరవల్లి ప్రాంతాల్లో దొంగిలించిన మూడు మోటార్ సైకిళ్లను పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో గన్నవరం ఉప పోలీసు అధికారి చలసాని శ్రీనివాసరావు పర్యవేక్షణలో గన్నవరం సి.ఐ. శివ ప్రసాద్ మార్గదర్శకత్వంలో ఉంగుటూరు ఎస్.ఐ. యు. గోవిందు, సిబ్బంది మట్టా నవీన్ బాబు, నిమ్మకురి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

సార్లొచ్చారు

-మొదటిపేజీ తరువాయి

పరీక్షలు, ఫలితాల ప్రక్రియను పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం ఆదివారం మెరిట్ అభ్యర్థులకు కాల్ లెటర్లు అందిస్తోంది. గత డీఎస్సీలు అంటే వివాదాలే గుర్తుకొస్తాయి. నోటిఫికేషన్లు జారీ అయినా రకరకాల వివాదాలతో అడుగడుగునా బ్రేకులు పడేవి. ఇక ఆ ప్రక్రియ ఎంతకాలానికి పూర్తవుతుందో ఎవరికీ అంతుపట్టేది కాదు. అలాంటి ఒకేసారి 16,347 పోస్టులు ప్రకటించిన డీఎస్సీని ప్రభుత్వం రికార్డు సమయంలో పూర్తిచేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 20న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటించారు. జూన్ 6 నుంచి జూలై 2 వరకు మొత్తం 67 విభాగాల్లో పరీక్షలు నిర్వహించారు. 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 3.12 లక్షల మంది పరీక్షలు రాశారు. మొత్తం ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ఆన్‌లైన్‌లో నిర్వహించింది. టెట్ మార్కుల్లోనూ వివాదాలకు అవకాశం లేకుండా అనేకసార్లు అప్‌డేషన్‌కు అవకాశం కల్పించింది. ఎంపికైనవారి జాబితాలు నేరుగా ప్రకటించాలని భావించినా, అభ్యర్థుల్లో అనుమానాలకు తావివ్వకూడదనే ఉద్దేశంతో శుక్రవారం రాత్రి మెరిట్ జాబితాలు ప్రకటించింది. ఆదివారం అభ్యర్థులకు కాల్ లెటర్లు అందించనుంది. ఈ మొత్తం ప్రక్రియకు 125 రోజులు మాత్రమే పట్టింది. మరో వారం రోజుల్లో భర్తీ ప్రక్రియ కూడా పూర్తికానుంది.

ఏడేళ్ల తర్వాత మెగా డీఎస్సీ

ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాలకు కలిపి ఎక్కువ టీచర్ ఉద్యోగాలు ఉండేవి. రాష్ట్ర విభజన తర్వాత ఆ సంఖ్య పరిమితమైంది. 2014లో టీడీపీ ప్రభుత్వం 9,061 పోస్టులతో డీఎస్సీ ప్రకటించి పూర్తిచేసింది. మళ్లీ 2018లో 7,729 పోస్టులతో డీఎస్సీ ప్రకటించగా ఆ ప్రక్రియ వైసీపీ ప్రభుత్వంలో పూర్తయింది. ఆ తర్వాత జగన్ ప్రభుత్వంలో ఒక్క టీచర్ ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదు. దీంతో ఖాళీలు పెరిగిపోయాయి. దాదాపు ఏడేళ్ల తర్వాత విడుదల చేసిన మెగా డీఎస్సీ కావడంతో అభ్యర్థులు పెద్దఎత్తున పోటీపడ్డారు. ఇంత పెద్ద డీఎస్సీ ఇప్పట్లో ఉండదనే ఆలోచనతో లక్షల మంది పరీక్షలు రాశారు. నిరుద్యోగులను అందులోనూ టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూసిన వారిని గత వైసీపీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. రాష్ట్రంలో 23వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీచేస్తానని 2019కు ముందు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ పదేపదే ప్రకటించారు.

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం 24 ఆగస్టు 2025

www.viswamvoice.com

చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసిన పెందుర్తి అభిరామ్.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర -స్వచ్ఛ్ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా పెద్దాపురం విచ్చేశారు. శనివారం పెద్దాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాజాన గరం మాజీ శాసనసభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టూర్ ప్రోగ్రాం కన్వీనర్ పెందుర్తి వెంకటేష్ తనయుడు, పెందుర్తి అభిరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్యా బాల మందిర్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో కరస్పాండెంట్ ఆర్ అనురాధ గారు అధ్వర్యంలో " స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర " కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అసెంబ్లీ లో ప్రతిజ్ఞ చేశారు.ర్యాలీ నిర్వహించారు. జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు బూసి శ్యామల మాట్లాడుతూ వర్షాకాలంలో పాటించవలసిన పరిశుభ్రత పాటించవలసిన జాగ్రత్తలు గురుంచి వివరించారు.తరచూ చేతులను సబ్బుతో కడుక్కోవాలి నీటి ద్వారా వ్యాధులు మరియు దోమల వల్ల వచ్చే వ్యాధులు నివారించడం,వేడి నీటిని త్రాగడం తాజా ఆహారం తీసుకోవాలి ముఖ్యంగా నీటి ద్వారా వచ్చే వ్యాధులు కలరా టైఫాయిడ్ వంటివి వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, సుధాకర్, హుస్సేన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ, బైక్ ఢీ- వ్యక్తి మృతి.

కోరుకొండ విశ్వం విశ్వం న్యూస్: కోరుకొండలో గ్యాస్ బండ్ ల లారీ బైక్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు ఏగి ప్రేమ్ కుమార్(44) అక్కడికక్కడ మృతి చెందినట్లు కోరుకొండ ఎస్సై నాగార్జున తెలిపారు. శనివారం గోకవరం నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న గ్యాస్ బండ్ల లారీ, కోరుకొండ నుండి గుమ్మడిదొడ్డి బైకుపై వెళుతున్న పిఎంపి డాక్టర్ ఏగి ప్రేమ్ కుమార్ సింహపురి లేఔట్ దగ్గర ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ప్రేమ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. తలకు బలమైన గాయం కాగా తీవ్ర రక్తస్రావమై అక్కడక్కడ మృతి చెందాడన్నారు.మృతిని బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై నాగార్జున సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఇదేక్కడ దారుణం అన్నం లో సీసా పెంకులా?

తూర్పు పాలెం సంక్షేమ హాస్టల్ లో పిల్లలు తినే భోజనంలో సీసా పెంకులు

రాజోలు నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :- మల్కిపురం మండలం తూర్పు పాలెం సంక్షేమ హాస్టల్లో 6 వ తరగతి చదువుతున్న పిల్లలు భోజనం లో సీసా పెంకులు రావడంతో పిల్లలు భయపడిపోయారు.ఆ పెంకులు తీసుకుని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. పిల్లలకు సరైన ఆహారం అందటం లేదు, టాయిలెట్లు పరిశుభ్రంగా లేవు,కనీసం వారి తినే ఆహారం గురించి పట్టించుకునే నాధుడే లేడు అంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వేల పిల్లలు తినేసాక జరగరాని ప్రమాదం ఏమైనా అయితే అని వాపోతున్నారు.

సంక్షేమ వసతి గృహాలలో శ్వాస మీద ధ్యాస

అమలాపురం రూరల్ విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 23: కోనసీమ జిల్లా లో విద్యార్థిని విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని మరి యు క్రమశిక్షణ అలవాడేలా పైలెట్ ప్రాజెక్టుగా 8 సంక్షేమ వసతి గృహాలను శ్వాస మీద ధ్యాస వచ్చేటట్లు పాఠశాల ప్రారంభానికి ముందు 10 నిమి షాలు ముగింపుకు పది నిమి షాలు ముందు విపశ్యన యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక మండల పరిధిలోని సమనస మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్ర ప్రదేశ్ బీసీ వెల్ఫేర్ బాలుర రెసిడె న్షియల్ స్కూల్ను సందర్శించి విద్యార్థులతో తరగతి గది నందు ముచ్చటిస్తూ విపశ్యన యోగ సాధన పట్ల పొందు తున్న ఆసక్తిని క్రమ శిక్షణను గూర్చి ఆరా తీశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ విపశ్యన ధ్యాన బోధన జిల్లాలో 8 ఆశ్రమ పాఠశాలలో మూడు నెలల పాటు నిర్వహించి సత్ఫలితాలను ఇస్తే తదు పరి అన్ని పాఠశాలలో దశలవారీగా యోగా భ్యాసన ప్రక్రియను నిర్వహిస్తామన్నారు.విపశ్యన యోగాభ్యాసన భారతదే శపు పురాతన ధ్యాన పద్ధతులలో ఒకటని. వేల సంవత్సరాల క్రితం గౌతమ బుద్ధుడు కను గొన్న ఒక ఆత్మ పరిశోధనా పద్ధతని. ఈ పద్ధతి మనసు మరియు శరీరం మధ్య ఉన్న లోతైన సంబంధాన్ని నేరుగా అనుభవించడం ద్వారా స్వీయ- పరిశోధన చేసి మన జీవితంలో ఏర్పడే సమస్యలకు మూల కారణాలను గుర్తించి వాటిని తొలగించడానికి సహాయపడు తుందన్నారు.విపశ్యన ధ్యాన పద్ధతిలో, సాధకులు తమ శ్వాస ధ్యాస పై పూర్తి శ్రద్ధ పెడతారనీ శ్వాసను గమనించడం ద్వారా మనసును ఏకాగ్రత చేయడం మొదటి దశ, తరువాత, శరీరం పై కలిగే వివిధ సూక్ష్మమైన సంచ నాలను నిష్పక్షపాతంగా గమని స్తారన్నారు. ఇలా నిరంతరం గమనించడం వల్ల, మన మనసులో ఉండే అశాంతి, కోపం, దుఃఖం వంటి ప్రతికూల భావనల న్నీ క్రమంగా తగ్గుతా యనీ.విపశ్యన ధ్యానం యొక్క ప్రయోజనాలు విపశ్యన ధ్యానం క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల అనేక ప్రయోజ నాలు ఉన్నాయన్నారు. మనసులో ఉండే ఒత్తిడి, ఆందోళన, కోపం వంటివి తగ్గి ప్రశాంతత పెరుగుతుందన్నారు. మన సు పని చేసే విధానం, ఆలోచనల మూలాలు మన ప్రవర్తనపై వాటి ప్రభావం గురించి లోతైన అవగాహన లభి స్తుందన్నారు నిరంతర సాధన వల్ల ఏకాగ్రత శ్రద్ధ గణనీయంగా మెరుగుప డతాయన్నారు ప్రతికూల భావనల నుండి విముక్తి భయం, ఈర్ష్య, ద్వేషం వంటి ప్రతికూల భావనలు క్షీణించి, మనసు మరింత స్వేచ్ఛగా మారు తుందని. ఇది వ్యక్తిగత అనుభవం ద్వారా మాత్రమే పూర్తిగా అర్థం చేసుకోవడానికి వీలైన లోతైన పద్ధతి అన్నారు. ఈ విపశ్యన యోగ సాధన వల్ల విద్యార్థులలో క్రమేపి విద్య పట్ల ఆసక్తి, క్రమ శిక్షణ మెరుగుపడి కొంత మేర ప్రయోజనం చేకూరుతోందని విద్యార్థులు అభి ప్రాయాలు వ్యక్త చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి మమ్మీ విపశ్యన యో గా నిపుణులు అమర్, తాసిల్దారు అశోక్ ప్రసాద్ పాఠశాల అధ్యా పక సిబ్బంది పాల్గొన్నారు

కలెక్టరేట్లో టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలు

అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 23: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమనీ జిల్లా రెవెన్యూ అధికారి కే మాధవి అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు ఆంధ్రకేసరి టంగు టూరి ప్రకాశం పంతు లు154 వ జయంతినీ పురస్కరిం చుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంక రించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పిం ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ నేతలు ఎంతమంది ఉన్నా, ప్రజాభిమానాన్ని చూరగొనేది మాత్రం కొందరేనని. అలాంటి కొద్దిమంది నేతల్లో టంగుటూరి ప్రకాశం పంతులు ఎన్నటికీ చిరస్థాయిగా, చిరస్మరణీయులుగా నిలు స్తారన్నారు. ఆంధ్రకేసరిగా సమరాగ్నిని రగిలించి, తెలుగు నేలను ఉర్రూతలూగించి స్వాతంత్రోద్యమ బాట పట్టించారన్నారు. తన యావదాస్తిని ఉద్యమానికే ధారపోసిన టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని నేడు ఊరువాడా జరుపుకుం టోందన్నారు.. టంగుటూరి ఆంధ్రకేసరిగా ప్రసిద్ధి చెందార నీ,.ఆంధ్రరాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఈయన, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ముఖ్య పాత్ర పోషించారన్నారు. తన జీవితాన్ని దేశం కోసం, ప్రజల కోసం అంకితం చేశారన్నారు. ప్రకాశం పంతులు ధైర్యసా హసాలకు ప్రతీకని కొని యాడారు. తెలుగు వారిలో స్వాతంత్ర్య జ్వాల రగిలించిన ధీరోదాత్తుడు, త్యాగమూర్తి టంగుటూరి ప్రకాశం పంతు లన్నారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రకాశం పంతులు గారి ప్రజాసేవ, దేశభక్తి ఎప్పటికీ ఆదర్శమన్నా రు ఆయన పేరును ప్రకాశం జిల్లాగా నామకరణం చేయడం తెలుగు వారంద రికీ గర్వకార ణమన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగం గా రెవెన్యూ సిబ్బందితో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందితో తదుపరి" స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. "నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయి స్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముంద డుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ, ఈరోజు నుండి నా తోటి వారికి కూడా "వర్షాకాలంలో కలిగే అనా రోగ్యసమస్యలు, తగు జాగ్రత్తల" పై అవగా హన కల్పించే దిశగా ప్రయ త్నిస్తానని..మన ఆంధ్రప్ర దేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని" ప్రమాణాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వరరావు చేయించారు ఈ కార్యక్ర మంలో కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు నాగ లక్ష్మమ్మ ఏసుబాబు , రమణ కుమారి, డీటీలు వంశీ, సిబ్బంది భరత్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 23: స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయ తీలలో పరిశుభ్రత కీటక జనితవ్యాధుల నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించి నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు శనివారం స్థానిక మండల పరిధిలోని కామనగరువు పేరూరు చింతాడ గరువు రోళ్లపాలెంలలో జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు డిఆర్ఓలు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పరిశీలించారు. తొలుత పేరూరు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెనుక భాగాన సందర్శించి ఇటీవల జిల్లా కేంద్రానికి మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ఉన్నత పాఠశాల లో కొన్ని తరగతి గదులు ఖాళీగా ఉండడానికి గమనించి తొలుతగా డిగ్రీ కళాశాలను ఆ యొక్క రూములలో ప్రారంభించి దశలవారీగా భవన నిర్మాణానికి చర్యలు గైకొనడం జరుగుతుందని అయితా బత్తుల ఆనంద రావు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఒక అభిప్రాయానికి వచ్చారు. తదుపరి చిందాడ గరువు రోల్లపాలెం శ్రీ స్వర్ణ దుర్గ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ఎరువుల విక్రయాన్ని స్థానిక రైతులు ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ డిఆర్ఓ మాధవి లుతనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలు ఈపాస్ మిషన్ సక్రమంగా పనిచేయక పోవడంతో ఎరువుల నిల్వల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు త్వరగా మిషన్ రిపేర్ చేయించి వాడుకలోకి తెచ్చి నిల్వలను కచ్చితంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. కామన్గరువు నందు వస్తు మార్పిడి విధా నంలో ప్లాస్టిక్ కు బదులు నిత్యావసరాలు సరఫరా చేసేలా ప్రవేశపెట్టిన స్వర్ణ రథాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు స్వర్ణాంధ్ర స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమంలో ఆగస్టు నెలకు ఇతివృత్తం వర్షా కాలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంగా నిర్ణయించడం జరిగిందని, వర్షాకాలంలో వరదలు, నీటి నిల్వలు నివారించడం, మరియు అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇందులో భాగంగా మురుగునీటి కాలువలను శు భ్రపరచడం, నీటి నిల్వల నివారణ, వంటి పనులు స్వచ్ఛం – పల్లె ప్రగతి" అనే నినాదంతో నిర్వహించా రన్నా రు .గ్రామాలను చెత్త రహితంగా చేయడం. పారిశుధ్య మెరు గుదల.ప్రజలలో స్వచ్ఛత పట్ల అవగాహన పెంచడం. మంచి నీటి నిర్వహణ, పల్లె పచ్చదనం. ప్రజల భాగ స్వామ్యం ద్వారా గ్రామాల ను మరింత పరిశు భ్రంగా, పచ్చగా మార్చడానికి అనేక కార్యక్రమాలు చేపట్టామ న్నారు. శాసనసభ్యులు ఆనందరావు మాట్లాడుతూ స్వచ్ఛతపై అవగాహనా ర్యాలీలు, పరిశుభ్రతా శ్రమదానం, మొక్కలు నాటడం వంటివి నిర్వ హించామ న్నారు.ఈ-వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేం దుకు ప్రాధాన్యత ఇస్తున్నామ న్నారు ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగించే ప్రతిఒక్కరూ రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనే మూడు విషయాలను గుర్తుంచుకో వాలన్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా వాతావ రణంలో వచ్చే మార్పులను అధిగ మించేందుకు ప్రతీ పౌరుడు సామాజిక బాధ్యతగా మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. డి ఆర్ ఓ మాధవి మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర విజయ వంతంలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత కీలకమని, పచ్చదనం పరి ఢవిల్లితేనే మానవాళి మనుగడ సాధ్యమవు తుందన్న విషయాన్ని అందరూ గ్రహిం చాలన్నారు. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందన్నారు, పర్యా వరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని గట్టిగా అమలు చేయకుంటే మన భావితరాల మనుగడ ప్రశ్నార్థకం అవుతుంద న్నారు. ఈ కార్యక్ర మాలలో అమ్ముడా చైర్మన్ ఆ ల్లాడ స్వామి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, డిపిఓ శాంత లక్ష్మి, తాసిల్దార్ అశోక్ ప్రసాద్ పిఎసిఎస్ చైర్మన్ ఎం మహాలక్ష్మి ప్రభాకర రావు, సర్పంచ్ నక్క రమణ కుమారి స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

స్వర్ణాంధ్ర -స్వచ్ఛంద్ర ప్రతి ఒక్కరి బాధ్యత.

– ఇంచార్జ్ ఎంపీడీవో ప్రతాప్.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర -స్వచంద్ర ప్రతి ఒక్కరి బాధ్యత అని కోరుకొండ ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రతాప్ అన్నారు. శనివారం కోరుకొండ కాంప్లెక్స్ వద్ద స్వర్ణాంధ్ర -స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా కోరుకొండ సచివాలయం నుండి ప్రధాన రహదారి మీద విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, ఆశ తదితరులు ర్యాలీ నిర్వహించి, ప్రజలకు పారిశుద్ధ్య నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో ప్రతాప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలతో పాటు వీధుల్లో పారిశుద్ధ్య నిర్మూలనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షాకాలంలో ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల నిర్మూలనకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి విషయంలోనూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలన్నారు. పరిశుద్ధ నిర్మూలనకు ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రి లక్ష్మిసరోజ గణేష్, సెక్రటరీ రమేష్ బాబు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి, ఆశ వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పురుషోత్తపట్నంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా పరిశుభ్రత పారిశుద్ధ్యం మరియు వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించేలా ప్రతినెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టవలసిం దిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పురుషోత్త పట్నంలో పంచాయతీ కార్యదర్శి మదర్ బి బి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది.కూటమి నాయకులు,పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి, డ్వాక్రా,ఆశాలు వైద్య సిబ్బంది కలసి స్వచ్ఛందర ప్రతిజ్ఞను చేశారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై స్వచ్ఛంద నిర్మించుకోవాలని పంచాయతీ కార్యదర్శి మదర్ బీబీ తెలియాజేశారు.

తోలేటి గాయత్రి - జిల్లా 3వ ర్యాంకుతో డి.ఎస్.సిలో ఘన విజయం

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: సీతానగరం మండలంలోని లంకూరు గ్రామానికి చెందిన తోలేటి గాయత్రి జీవన పోరాటంలో అనేక కష్టాలను అధిగమించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిం చిన ఏపీ మెగా డి ఎస్ సి లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్ జి టి)పోస్టుకుజిల్లా స్థాయిలో 3వ ర్యాంకు సాధించారు.2003లో 10వ తరగతి పూర్తి చేసిన తర్వాత కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలం కాకపోవడంతో ఆమె విద్య ఆగిపోయి, వివాహం జరిగింది. 2012లో భర్తను కోల్పోవడంతో తీవ్ర మానసిక వేదనలో మునిగిపోయినా, తనలోని ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మళ్లీ చదువు ప్రారంభించారు.తన చిన్ననాటి కల అయిన టీచర్ అవ్వాలి అనే సంకల్పంతో, ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ ఇంటర్ పూర్తి చేశారు. అనంతరం డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డి.ఈఎల్. ఈడి)కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు.కష్టసాధ్యమైన పరిస్థితుల్లో, ఎటువంటి కోచింగ్ సెంటర్ సహాయం లేకుండా స్వయంగా రాత్రింబవళ్ళు కృషి చేసి, డి ఎస్ సిలో93.5 మార్కులు సాధించి, తన ప్రతిభను చాటుకున్నారు.తన విజయానికి ప్రేరణనిచ్చిన తాతయ్య చేకూరి అరవలరాజు, తల్లిదండ్రులు తోలేటి సూర్యనారాయణ %–% నాగమణి, అలాగే తనను ఎల్లప్పుడూ ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు గాయత్రి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను నెరవేర్చడానికి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నా వంతు కృషి చేస్తానని గాయత్రి పేర్కొన్నారు.

ఎడిటర్ వాయిస్

ఎన్నికల కమిషన్ విశ్వాస సంక్షోభం

ఇలా జరుగుతుందని చాలా కాలంగా అనుకుంటున్నదే. గత పక్షం రోజుల్లో వరుసగా సాగిన కల్లోల భరితమైన ఘటనలు ప్రజాస్వామ్యంపై పథకం ప్రకారం జరుగుతున్న తీవ్రదాడిని ముందుకు తెచ్చాయి. ఈదాడి అనేక స్థాయిల్లో జరుగుతున్నది. అట్టడుగున చూస్తే (ప్రజాస్వామ్యం పునాదుల పైన, ప్రాతినిధ్య ప్రభుత్వ వ్యవస్థ పైన) రాజ్యాంగ హక్కుగా వచ్చిన పౌరుల ఓటు హక్కుకే తీవ్ర ప్రమాదం. బీహార్‌లో ప్రత్యేక సమగ్ర పరిశీలన ఎస్.ఐ.ఆర్ (సర్) రూపంలో ఎదురైంది. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన భారత ఎన్నికల కమిషన్ (ఇ.సి.ఐ)నీ దెబ్బ తీయడం దీనికి మరో కోణం. ఆ ప్రకారం అది స్వతంత్రంగా పనిచేయడం, అందరి పట్ల ఒకేలా వ్యవహరించటం జరగాలి. ఇక మూడో దాడి అసలు జవాబుదారీతనం అన్నదాన్నే మోసపూరితంగా దెబ్బతీయడం జరుగుతున్నది. ఎస్.ఐ.ఆర్ గురించి జూన్ 24వ తేదీన ఇ.సి.ఐ చేసిన బహిరంగ ప్రకటనతోనే సార్వత్రిక వయోజన ఓటింగ్ హక్కు సూత్రంపై దాడి మొదలైంది. ఎస్.ఐ.ఆర్ కు సంబంధించిన వివిధ అంశాలను ఇప్పటికే పాఠకులతో పంచుకుంటూనే వుస్తున్నాము. కొంచెం సంతోషకరమైన విషయం ఏమంటే ప్రజాస్వామ్య, లౌకిక, ప్రతిపక్ష పార్టీలు బీహార్‌లోనూ, జాతీయంగాను కూడా ఒక్కతాటిపై నిలబడి దీని గురించి ప్రతిస్పందించడం. ఉమ్మడి ప్రతిపక్ష కార్యాచరణలో చాలాకాలం పాటు స్తబ్దత నెలకొన్న తర్వాత ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ఆ ఐక్యతకు కొత్త ఊపు తీసుకొచ్చింది. ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేయడానికి నిర్ణయించిన కాలవ్యవధి చాలా అల్పంగా ఉండింది. ఎలాంటి అర్థవంతమైన, సమగ్రమైన పరిశీలనకు అది ఏ విధంగానూ సరిపోయేది కాదు. అందువల్ల దాని నిజమైన ఉద్దేశాన్ని గ్రహించటం, తగువిధంగా స్పందించటం సులభమైపోయింది. జూన్ 25నే బీహార్‌లో నిరసనలు ప్రారంభమై దేశమంతటికి విస్తరించాయంటే అదే కారణం. ఇ.సి.ఐ స్వతంత్ర పని విధానం కొడిగట్టిపోవడం అన్నది మొదటి నుంచి కనిపిస్తూనే ఉంది. ఈ విస్తార ప్రక్రియను ప్రారంభించడానికి ముందు ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీలను విడివిడిగాగాని, ఒక్కటిగాగాని కలుసుకునే ప్రయత్నమేది చేయలేదు. ఇది దీర్ఘకాలంగా అమలవుతున్న సంప్రదాయానికి పచ్చి ఉల్లంఘనే. ఈ మినహాయింపు ఏదో యథాలాపమైంది కాదని, పక్షపాతంతో కూడిందని భావించటం అనివార్యమైంది. ప్రతిపక్ష పార్టీలు తమ నిరసనలు ప్రత్యక్షంగా ఇ.సి.ఐ కి తెలియజేస్తుంటే కమిషన్ నిర్ణయాన్ని బలపరచడం కోసం బీజేపీ ఉబలాటపడింది. పౌరుల దరఖాస్తు పత్రాలతో ఇ.సి.ఐ కోరిన పదకొండు పత్రాలలో ఏదైనా ఇవ్వడమనేది పేద పౌరులకు, ప్రత్యేకించి వలస కార్మికులకు చాలా క్లిష్టమైన విషయమని అర్థమైపోయింది. ఎందుకంటే వలస కార్మికులు తరచూ జీవనోపాధి కోసం తిరుగుతూ ఉంటారు. రేషన్ కార్డు, ఓటర్ కార్డు ఆధార్‌ను సాధారణంగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే పత్రాలుగా పరిగణిస్తారు. అయితే వాటిని ఆమోదించడానికి ఇ.సి.ఐ నిరాకరించడంతో ఎస్.ఐ.ఆర్ కసరత్తు నిజంగా అర్థవంతమైన పరిశీలన కోసం కాదనీ, సామూహిక ఓట్ల తొలగింపునకు మాత్రమే ఉద్దేశించబడిందని స్పష్టంగా తెలిసిపోయింది. ఎన్నికల కమిషన్ ఏర్పడినప్పటి నుంచి ఓటరు నమోదు కోసం అనుసరిస్తున్న పద్ధతుల నుంచి మౌలికంగా వైదొలగే విధంగా ఎస్.ఐ.ఆర్ కొలబద్ధలున్నాయి. ఓటు హక్కు ఎల్లప్పుడూ వయోజనులకు సార్వత్రికమైందిగా ఉండింది. యంత్రాంగమే దానికి వాస్తవ రూపం కల్పిస్తుండేది. అంతేకానీ పౌరులపై తమ పౌరసత్వం నిరూపించు కోవలసిన భారం మోపేదికాదు. దీనిపై ప్రశ్నించినప్పుడు ఎన్నికల సంఘం 326వ అధికరణను ప్రస్తావించింది. ఈ అధికరణం ప్రధాన లక్ష్యం ఓటు వేయడానికిగల సార్వత్రిక హక్కును రక్షించడమే తప్ప పౌరసత్వం ప్రస్తావన ఈ నిబంధనకు కీలకమేమి కాదు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా రాజ్యాంగంలోని ఈ నిబంధన పౌరసత్వాన్ని నిర్ధారించే అధికారం ఇ.సి.ఐ కే ఉంటుందని చెప్పడం లేదు. సంవత్సరాల తరబడి అమలవుతూ వచ్చిన పద్ధతి అందుకు పూర్తి భిన్నమైంది. నిర్దిష్టమైన అభ్యంతరాలతో, హోంశాఖ నుంచి తనిఖీలతో మాత్రమే ఓట్ల తొలగింపు జరుగుతూ వచ్చింది. ఈ తనిఖీపై హోంశాఖ పూర్తి సాధికారత కలిగి ఉండేది. జులై మొదటి వారంలో ప్రతిపక్షాలు ఇ.సి.ఐని కలుసుకొని తమ ఆందోళన తెలియజేశాయి. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పరిస్థితిని చక్కదిద్దడానికి చేసిన ప్రయత్నాలను పట్టించుకోవడానికే ఎన్నికల కమిషన్ నిరాకరించింది. దాంతో ఆ పార్టీలకు చివరి ప్రయత్నంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ రాజ్యాంగ బద్ధతను సవాల్ చేయటానికి సుప్రీంకోర్టును ఆశ్రయించడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. అలాగే ముసాయిదా ప్రతి (డి.ఇ.ఆర్) ప్రచురణ తర్వాత ఈ అంశం మరింత తక్షణాంశంగా ముందుకు వచ్చింది. దాన్ని ప్రారంభించడానికి ముందున్న వాటిలో 65 లక్షల ఓట్లు తొలగించబడినట్టు డి.ఇ.ఆర్ చెప్పింది. ఇందులో అధికమైన తొలగింపులు ఓటర్ల మరణం వల్ల లేక ఆచూకీ తెలియక పోవడం వల్ల జరిగినట్టు పేర్కొనబడింది. మామూలు భాషలో చెప్పాలంటే ఇవన్నీ వలస కార్మికులకు ప్రస్తావనలే. ఇప్పుడు మన ముందున్న అతి పెద్ద ప్రశ్న తక్షణ పరిశీలన తర్వాత భారీ సంఖ్యలో తొలగింపులకు సంబంధించిన ఆందోళన. 2025 జనవరిలో జరిగిన ఈ ప్రక్రియ తర్వాత ఏప్రిల్, మేలో జాబితా ప్రకటించబడింది. అది నిజానికి పరిశీలన కానే కాదు. కొత్త తరహాలో సృష్టించబడిన సరికొత్త జాబితా మాత్రమే. సామూహిక తొలగింపు అనే లక్ష్యంతోనే జరిగింది. ఓటర్ల జాబితాలో ఒక్క ఓటు కూడా కొత్తగా చేర్చబడలేదు. దీంతో ఇ.సి.ఐ అసలు ఉద్దేశం నగంగా బయటపడింది. ఈ క్రమంలో కమిషన్ కేవలం 65 లక్షల మంది ఓట్లను తొలగించడమే కాదు అలా తొలగించబడిన వారి పేర్లను అందుకు గల నిర్దిష్ట కారణాలను ప్రచురించడానికి కూడా నిరాకరించింది. ఈ కసరత్తు వక్రబుద్ధి ఏమిటో అర్థమైన తర్వాత సుప్రీంకోర్టు తాత్కాలిక ఉత్తర్వుతో కమిషన్‌ను తొలగించిన వారి పేర్లను అందుకు కారణాలను యాంత్రిక రూపంలో చదువుకునే విధంగా విడుదల చేయాలని ఆదేశించింది. ఆధార్‌ను నివాసానికి సాధికార సాక్ష్యంగా ఆమోదించాలని కూడా ఆదేశించింది.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

'కేదార్‌నాథ్' నిర్మాతలు కోయరాజులే!

భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కేదార్‌నాథ్ ఆలయం ఉత్తరాఖండ్ రుద్రప్రయాగ్ జిల్లాలో ఉంది. పూర్వం ఈ ఆలయాన్ని పాండవులు నిర్మించారు. 8వ శతబ్దంలో ఆది శంకరాచార్యులు పునర్నిర్మించినట్టు పేర్కొంటున్నారు. సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ అండ్ ఇండీజినస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (తెలంగాణ)నుండి బుగ్గ కోటేశ్వర్ రావు, కాక నవ్య బృందం తమకు లభించిన తాళపత్రాల ఆధారంగా 2024 అక్టోబర్ నెలలో ఆలయ పూర్వమూలాలపై పరిశోధన చేయడం జరిగింది. కోయ గిరిజన సమాజంలో 3 నుండి 7 గొట్టుల సంబంధ బాంధవ్యాలుంటాయి. మూడోగట్టు వంశంలోని బంగారుకొండ కాటూరయ్య ముఖ్యమైన వ్యక్తి. అతని వంశమే ఈరోజు మూడవ గొట్టు కుటుంబంగా నిలబడింది. కోయ రాజులు 8వ శతాబ్ద కాలంలో రాసిన పూర్వ తాళపత్రాలు ద్వారా ఆలయ విశిష్టత గురించి తమ పరిశోధన ప్రారంభించారు. తాళపత్రాల ఆధారంగా 17 మంది గల వారి పరిశోధన బృందం ప్రయాణం హరిద్వార్ నుండి గౌరీ కుండ్‌కి సాగింది. గౌరీ కుండ్ నుండి కేదార్‌నాథ్‌కి 22 కిలోమీటర్లు దూరాన్ని హిమాలయాలలో మైనస్ 14 నుండి 5 డిగ్రీల చలిలో, అదీ రాత్రి సమయంలో దట్టమైన అడవి కొండల్లో శశిమందాకిని నది ఒడ్డునుండి కాలి నడకన తెల్లవారి 9 గంటలకు చేరుకుంది. ఈ మందాకిని 6వ గొట్టు బెరంబోయిన రాజుకు ఇష్టమైన చెల్లెలు. కాబట్టి ఈ నదికి ఆ పేరు వచ్చింది. పూజలు చేసే సందర్భంలో మందాకిని ఈ నది నుండే నీటిని కుండలో తెచ్చి శివుడికి అభిషేకం చేసిందట! కాబట్టి ఆ నదికి ఆమె పేరుతోనే స్థిరపడింది. అంటే దేశంలో నదులకు, కొండలకు పేర్లు పెట్టింది ఆదివాసీలే అనేది సుస్పష్టం.ఎటు చూసినా ఎత్తైన కొండలు, పేరుకుపోయిన మంచు ఉన్నప్పటికీ దృఢమైన స్వెటర్లతో పరిశోధక బృందం సాహసం చేసింది. పరిశోధన కేంద్రం సేకరించిన తాళపత్రాలను పరిశీలించగా.. కేదార్‌నాథ్ ఆలయం కోయరాజులు నిర్మించినట్టు ఇక్కడున్న మూడవ గొట్టు వారు రాజ్యాలు పాలించినట్టు ఉంది. దానిని నిర్ధారించడమే కోయ పరిశోధకుల లక్ష్యం. ఇక్కడ సూర్యుడు ఉదయించే సమయంలో సూర్యకిరణాలు హిమాలయ కొండలపై పడుతుంది. ఆలయం చూస్తే బంగారం రంగులో త్రిభుజాకారంలో కనిపిస్తుంది. అందుకే 3వ గొట్టు రాజు రాజ్యం కూడా బంగారుకొండ రూపంలోఉంది. కాబట్టి బంగారుకొండ కాటూరయ్య అనే పేరు వచ్చింది. 'సూర్యోదయం వేళ ఆ కొండపై బంగారం రంగులో కొండ కన్పించడం ప్రత్యక్షంగా చూశాం. ఒక పక్క మంచు పైన కూడా బంగారం రంగు కన్పించడంతో కోయల మూలం నిర్ధారణ చేసాం' అని పేర్కొంటున్నారు పరిశోధకులు. ఈ గుడి మూడవ గొట్టు వారిది. దీని నిర్ధారణ కోసం గుడిలో పరిశీలించగా.. శివలింగం ఎద్దు మూపురం ఆకారంలో ఉంది. దానిపై కూడా స్పష్టంగా లిపి ఉంది. ఈ గుడి 3వ గొట్టు వారి రాజ్యపాలనలో కట్టించింది. తన తండ్రి కాటురుడికి గుర్తుగా రెండవ కొడుకు పిడగరాజు మూగలముయ్య భార్య కట్టించారు. బేరంబోయిన రాజు భార్య వరాందేవి (కట్టుపిడియ). ఈమెని కూడా ఇక్కడ పూజిస్తున్నారు. ఎందుకంటే, మూడవ గొట్టుకి మొదటి బిడ్డను ఇచ్చివారు కాబట్టి 6వ గొట్టు వారి బొట్టు నెలవంక అయింది. అందుకనే వరాందేవి ఉన్న దగ్గర నెలవంక కన్పిస్తోంది. గుడిలో ఎక్కడ చూసినా కోయ పూర్వ లిపి ఉంది. గుడిపైన చూసినప్పుడు ఐదవ గొట్టుని తెలియజేసే గొబ్బెను పోలిన 5 గుర్తులు, అంటే బండాని గోత్రం బొట్టు త్రిశూలం ఉంది. అంటే అయిదవ గొట్టు వారి బొట్టు త్రిశూలం ఆకారం. ఈ గుడిలో సమ్మక్క తల్లి కూడా పూజలు అందుకుంటోంది. గుడి నిర్మాణం చూసినప్పుడు మూడవ గొట్టు వారి గుర్తులతో నిర్మించబడి ఉంది. గుడి నిర్మాణంలో పేర్చిన రాయి– భిమ్ శిల 3 వరుసలుగా ఉంది. గుడి కూడా రాజ్యం గుర్తు త్రిభుజాకారంలో ఉంటుంది. అన్నిటికంటే ముఖ్యంగా కోయ గోండు రాజ్య సంకేతంగా పేర్కొనే ఏనుగుపై సింహం కూడా అమర్చి ఉంది. అంటే ఇది కోయ రాజులు ఏర్పాటు చేసింది అని చెప్పవచ్చు. దానిపైన ఇంకొక చిన్న గుడి ఉంది. ఆ గుడిలో తుల్ మూతి, నాగులమ్మ, కాలభైరవుడు, వరాందేవి ప్రతిమలు ఉన్నాయి. పర్వతాల మీద కూడా లిపి ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొత్తంగా తాళపత్రాలలో ఉన్నవన్నీ యథాతథంగా కన్పించినట్లు పరిశోధకులు చెబుతున్నారు. అదే విధంగా ఇక్కడ చిత్ర లిపి రూపంలో ఆరవ గట్టు వంశం బెరంబోయిన రాజు వరాందేవి కొడుకులు పెదరాము(కొమరం), చినరాము (మొసం), ఈదెల్ పురల్ (సోలం), మైసయ్యా (ఎట్టి), దారెల్ రాజ్ (కారం), బంగారు పాపల్(పోడెం) స్పష్టంగా ఉన్నాయి. ఈ విధంగా కేదార్‌నాథ్ మూడవ గొట్టు వారి సొంతం అని తెలుస్తోంది. ఇక్కడ ఉన్న ఆదివాసీలు కోయతెగ వారే. కోటియ, బుక్ష జన్సరిస్, రాజిస్, తారస్, రంగ్ కాస్‌గా వంటి పేర్లతో ఉన్నారు. కోయ తెగకు, కోయ భాష పుట్టుకకు మూలం ఉత్తరాంచల్ అని చెప్పవచ్చు. ఆదివాసీలు అనాగరికులు కారు. నవీన నాగరికతకు నిర్మాతలు అని చెప్పడానికి.. ఈ దేశ భూభాగాన్ని 18 దిక్కులుగా విభజన చేసి పకృతి ఆధారంగా పరిపాలన నడిపారు. 101 రాజ్యాలను ఈ దేశంలో కోయ గోండు రాజులు పూర్వం పరిపాలించారు. అందులో 18 శక్తిపీఠాలు కూడా ప్రకృతిని అంచనా వేయటానికి ఏర్పాటు చేశారు. ప్రస్తుత దేశంలోని చాలా పురాతన కోటలు కోయ రాజుల ఏర్పాటు చేసినవే. మగధ సామ్రాజ్యం నుండి మొదలుకొని గుప్తులు, మౌర్యులు, చోళులు, ఇక్ష్వాకులు, రాష్ట్రకూటులు పాలించిన రాజ్యాలన్నీ పూర్వం కోయ రాజులు ఏర్పాటు చేసినవే. కాలక్రమంలో ఆర్యుల చేతిలో కోయ రాజ్యాలు కోల్పోయాక, తమ మూలాలను వెతికి పట్టుకొని దట్టమైన గోదావరి లోయ అడవి ప్రాంతంలోకి వలస వచ్చి ఆదివాసీలుగా మారారు. అందుకే నేడు వేల్పు జాతరలలో పడిగె గుడ్డలో కోయరాజుల చరిత్ర డోలీవాయిద్యం ద్వారా మౌఖిక సాహిత్య రూపంలో చెప్పబడుతోంది. అది పుక్కిటి పురాణం కాదు, అది ఈదేశ మూలవాసుల చెరగని చరిత్ర. ఆవైపుగా పరిశోధనలు జరిగిన రోజు దేశంలో వాస్తవ ఆదివాసీల ఘన చరిత్ర తెలుస్తుంది.

శుభప్రదం... భాద్రపదం

తెలుగు మాసాల్లో ఆరవ మాసం భాద్రపదం. చాంద్రమానం ప్రకారం పౌర్ణమినాడు పూర్వాభాద్ర లేదా ఉత్తరాభాద్ర నక్షత్రం ఉండే మాసానికి భాద్రపద మాసమని పేరు. వర్షాలు అధికంగా కురిసే మాసం. ఏకాన్న ఆహార వ్రతాచరణ వల్ల ధనం, ఆరోగ్య ప్రాప్తి కలగగలవని విశ్వాసం. భాద్రపద శుక్ల పక్ష విదియ కల్కి జయంతిగా, తృతీయ హరితాళికా వ్రతం, పదహారు కుడుముల తద్దిచేస్తారు. కొందరు సువర్ణగౌరీ, హరితాళికా, షోడశోమా వ్రతాచరణ కూడా చేస్తుంటారు. మనువులలో నాలుగవ వాడైన తామస మన్వంతరాది. చవితి ఆదిదేవుడైన వినాయక చతుర్థి. భవిష్య పురాణం ప్రకారం పంచమి రజస్వల అజ్ఞాత దోషాల నివారణకై స్త్రీలు ప్రాయశ్చిత్తానికై రుషి పంచమి వ్రతాన్ని ఆచరిస్తారు. సూర్యపూజకు సూర్య షష్ఠి ఉద్దిష్టమైనదని చతుర్వర్గ చింతామణి, పురుషార్థ చింతామణి, కృత్యసార సముచ్చయములు వివరిస్తున్నాయి. స్కంద దర్శనం చేసుకోవాలని స్మృతి కౌస్తుభం పేర్కొంటున్నది. మంథా షష్ఠి, దేవీషష్ఠి, లలితాషష్ఠి, చంపాషష్ఠి పేర్లతో వ్రత గ్రంథాలలో ప్రస్తావనలు ఉన్నాయి. లలితా సప్తమిగా అమాదేర్ జ్యోతిషీ, అలంకార పూజ చేయాలని నీలమత పురాణం పేర్కొంటుండగా, ద్వాదశ సప్తమి, అనంతఫల సప్తమి, పుత్రసప్తమి, ఫల సప్తమి, అపరాజితా సప్తమి, మున్నగు వ్రతాలను చతుర్వర్గ చింతామణి పేర్కొంటున్నది. అష్టమిని శ్రీకృష్ణుని చిత్తాన్ని లయింపచేసి, కృతార్థురాలైన శుభదినం రాధాష్టమిగా, గణేశ చతుర్థి వెళ్ళిన మూడు దినాలకు ఆరంభమై మూడు రోజులు ఉండే గౌరీ పర్వంగా, నవమి దినాన్ని దుర్గా పూజనం చేయాలని స్మృతి కౌస్తుంబీ నందికా నవమీ, గోధుమ నవమీ అని నీలమత పురాణం, శ్రీవృక్ష నవమీ వ్రతాన్ని చతుర్వర్గ చింతామణి, అదు:ఖ నవమీ అని ఆమాదేర్ జ్యోతిషీ పేర్కొంటున్నాయి. దశమి నాడు దశావతారాలను అవతార ప్రతిమలతో పూజించడం, దేవతలకు రుషులకు పితరులకు తర్పణాల్విడం, కృత్యాలుగా చెప్పబడినాయి. ఏకాదశిని పరివర్తిన ఏకాదశి అంటారు. విష్ణువు ఆషాఢ శుక్ల ఏకాదశినాడు నిద్రకు ఉపక్రమించి, రెండు మాసాల అనంతరం ఒత్తిగిలే దినంగా సందర్భంగా పరివర్తినేకాదశి, పార్శ్వ పరివర్తినేకాదశిగా పేరు వచ్చింది. విష్ణువు ఐదవ అవతారమైన వామనునికి ప్రీతి పాత్రమైనదిగా, శ్రవణా నక్షత్రంతో కూడిన శుక్ల ద్వాదశిని వామన జయంతిగా జరుపుకుంటారు. శుక్ల పక్షంలో తిథి ద్వాదశి, శ్రవణా నక్షత్రం ఉన్న ఈ రోజునే వామనా వతారానికి శ్రీకారం చుట్టాడు శ్రీహరి. ప్రహ్లాదుడి మనవడైన బలిచక్రవర్తి పరమ ధార్మికుడు. అతడు స్వర్గాన్ని జయించడంతో దేవతలు అక్కణ్ణుంచి వెళ్లిపోవాల్సి వస్తుంది. బలిచక్రవర్తిని సంహరించకుండానే అతడి నుంచి స్వర్గాన్ని తీసుకుని దేవతలకు ఇచ్చేందుకు%% అదితి, కశ్యప ప్రజాపతులకు బిడ్డగా జన్మిస్తాడు శ్రీహరి. సకల భూమండలాన్నీ స్వర్గాన్నీ దానంగా పొందుతాడు. దానికి ప్రతిగా సుతల లోకాన్ని బలిచక్రవర్తికి ఇచ్చి, చివరిలో మోక్షాన్ని ప్రసాదిస్తాడు. అందుకే ఈ రోజున శ్రీహరిని స్మరించినంతనే మోక్షం లభిస్తుందట. శ్రవణ ద్వాదశి, వామ ద్వాదశి, విజయ ద్వాదశి అని పిలుస్తారు. అనంత పద్మనాభ చతుర్దశినాడు అనంతుని పూజకు ఉద్దిష్టమైనది. శ్రావణ పౌర్ణమి నాడు ఉపాకర్మ చేసుకోని వారు భాద్రపద పౌర్ణమినాడు యజ్ఞోపవీత ధారణలు గావిస్తారు. ఈనాడు భగవత పురాణాన్ని దానమిస్తే పరమపదం కలుగుతుందని విశ్వాసం. నిష్ఠాపరులు నాందీ శ్రాద్ధం, పితృశ్రాద్ధం ఈనాడు విధిగా చేయాలని చెపుతారు. ఉమా మహేశ్వర వ్రతాచరణ కూడా ఉంది. భాద్రపద బహుళ పాడ్యమి నుంచీ మహాలయ పక్షాలు ప్రారంభ మవుతాయి. దీన్నే పితృదేవతలకు ఇష్టమైన కాలంగా చెబుతారు. ఈ పదిహేను రోజులూ నిత్యం తర్పణాలు వదలడం, శ్రాద్ధ విధులను నిర్వహించడం ద్వారా పితృదేవతల అనుగ్రహాన్ని పొందుతారు. పాడ్యమి నుంచి అమావాస్యవరకూ వీటిని ఆచరించలేని వారు కనీసం మహాలయ అమావాస్య రోజైనా పితృదేవతల ఆరాధన చేయాలి. వేదకాలం నుండి ఇది ఆచరణలో ఉంది. బహుళ తదియను ఉండ్రాళ్ళ తద్దిగా తెలుగువారు వ్యవహరిస్తారు. పార్వతి శివుని గూర్చి తపస్సు చేయగా, మహేశ్వరుడు ప్రత్యక్షమైన దినంగా ధర్మసింధువు పేర్కొంటున్నది. పంచమి నాడు నాగపూజ చేయడం, రుషుల పూజనం ద్వారా సప్తర్షుల అగ్రహం పొందడం పేర్కొన బడినాయి. అష్టమి జీమూత వాహన పూజ, నవమి నాడు దుర్గాపూజ, గౌరీపూజలు చేయాలని నీలమత పురాణాధారాలు. ఏకాదశి నాడు ఇంద్రైకాదశిగా, ద్వాదశి నాడు ద్వాపర యుగాదిగా తిథితత్వం, కృష్ణ త్రయోదశి కలియుగాది దినంగా పేర్కొనబడినాయి. చతుర్దశి నాడు మాస శివరాత్రి, మరునాడు మహాలయ అమావాస్యగా జరుపుకోవడం సనాతన సంప్రదాయం. ఇంత విశేషమైన మాసం కాబట్టే కలియుగం భాద్రపద కృష్ణపక్ష త్రయోదశి ఆశ్లేష నక్షత్ర వ్యతీపాత యోగం అర్ధరాత్రి సమయము నందు కలియుగం మొదలైందంటారు. భాద్రపదం అంటే కేవలం ఒక మాసాన్నో ఒక నక్షత్రాన్నో కాకుండా ప్రజలంతా

మట్టి వినాయకుడిని పూజిదాం ప్రకృతిని పరిరక్షిదాం

రామచంద్రపురం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :-రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శేఖర్ ఆధ్వర్యంలో ప్రకృతిని కాపాడటం పూజలో ఒక భాగమనే కార్యక్రమంపై అవగాహన కల్పించారు.స్థానిక లవ్ టు సెర్వ్ అనే స్వచ్ఛంద సంస్థ,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ద్రాక్షారామలో మట్టి వినాయక ప్రతిమల పోటీలు నిర్వహించి, వాటిలో ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతుల్ని అందజేశారు.పాఠశాల పని గంటల అనంతరం జరిగిన ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల వినాయక ప్రతిమలను మట్టితో చక్కగా అలంకరిం చారు.ఈ పోటీల్లో ప్రథమ స్థానం యు.మణికంఠ ద్వితీయ స్థానం, జి.జీవన్ కుమార్ తృతీయ స్థానం,జి.వైష్ణవి గెలుపొందారు.ఈ ముగ్గురు చేసిన వినాయక ప్రతిమలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 50 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా బహుమతులు అందజేయడం జరిగింది. లవ్ టు సెర్వ్ సంస్థ ప్రతినిధి శ్రీ సమయ పంతుల సాయి గణేష్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో సేవాగుణాన్ని పెంచటం, మరియు ప్రకృతిని పరిరక్షించాలని భావనతో ఈ పోటీలు నిర్వహించామని భవిష్యత్తులో మరిన్ని పోటీలను నిర్వహించి,ఈ స్కూలు క అభివృద్ధికి పాటు పడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ అరవవిస్సు,జి ఉమాపతి అని శ్రీనివాస్, ఉమా,కోడి ప్రసాద్, స్వామి,మొహిద్దీన్,కెవి ఎస్ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ముంపు బారిన పడిన1,291 కుటుంబాలు వెల్లడించిన కలెక్టర్

అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 23 జూలై 23: ఇటీవల కురిసిన భారీ వర్షాలు,గోదావరి వరదలు మూలంగా జిల్లాలో 1,291 కుటుంబాలు వారు ముంపు బారిన పడడంతో 4,257 మంది ముంపుకు బారిన పడి నిరాశ్రయులు అయ్యా రని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. వరద ఉధృతి తగ్గుముఖం పట్టినట్లు ఆయన వెల్లడించారు ఇప్పటివరకు మూడు కుటుంబాలలో పది మం దిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని 7 పునరా వాస కేంద్రాలు సిద్ధం చేశామని 1,098 గృహాలు ముంపు బారిన పడ్డాయని ముంపు బాధితుల తరలిం పుకు 23 బోట్లు సిద్ధం చేశామని 282 మందికి సహాయక చర్యలు చేపట్టామని శనివారం 400 ఆహార ప్యాకెట్లను, 20 లీటర్ల సురక్షిత త్రాగునీటిని 810 టిన్నులు సరఫరా చేయడం జరిగిందన్నారు. కేవలం అమలాపురం డివిజన్లోనే బోడసకుర్రు పల్లిపాలెం, లంక ఆఫ్ తానేలంక, పాసర్లపూడి పాసర్లపూడి లంక, చింత పల్లి లంక కూనలంక గురజాపులంక లక్ష్మీదేవి లంక, గోడి లంక కొండుకుదురు గ్రామా లు ముంపు వారిని పడ్డాయ న్నారు. వరద ఉధృతి తగ్గ ముఖం పట్టడం జరిగిందని ముంపు తగ్గేందుకు అవకా శాలు ఉన్నట్లు ఆయన ఆ ప్రకటనలో వెల్లడించారు .

అన్న క్యాంటీన్ లో అరిటాకు భోజనం...

శుభ్రతకు ప్రాధాన్యత...

అన్నక్యాంటీన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే వేగుళ్ళ...

మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్... అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్ లో నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందిస్తున్నారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శనివారం ఏడిద రోడ్లోని అన్న క్యాంటీన్ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనం చేసేందుకు వచ్చిన వారితో ఎమ్మెల్యే మాట్లాడి భోజనంపై వారి అభిప్రాయాలు అడిగారు. కేవలం రూ.5 లకే నాణ్యమైన భోజనం అందుతున్నందుకు వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తినే పళ్లెంలో అరిటాకు వేసి శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమన్నారు. తాను గతంలో రెండు మూడు సార్లు ఇక్కడ భోజనం రుచి చూసినట్లు గుర్తుచేశారు. అదే నాణ్యత కొనసాగించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు, డిఈ కే శ్రీనివాస్, మేనేజర్ బీ రవికిరణ్, ఏఈలు డీ పవన్ కుమార్, కే అనూష లక్ష్మి, ఆర్వో జేవీఎస్ శాస్త్రి, ఇన్ చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

కాపవరం గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

రామచంద్రపురం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :- రామచంద్రపురం మండలం కాపవరం ఎంపీటీసీ రెడ్నం సతీష్ సమక్షంలో వర్షకాలంలో నీటి నిల్వలు నివారించడం మరియు అంటువ్యాధులు వ్యాప్తిని అరికట్టడంపై గ్రామస్థులకు అవగాహన కలిగించడం కోసం హై స్కూల్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రతీ ఒక్కరూ మురుగు నీటి కాలువలలో మట్టి,చెత్తను తొలగించాలని, డ్రైనేజీలలో ఎలాంటి వ్యర్థ పదార్థాలు వేయరాదని, ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలను ఎంపీటీసీ రెడ్నం సతీష్ గ్రామస్తులను కోరారు.అదే విధంగా విద్యార్థులుకు అంటువ్యాధుల నివారణపై అవగాహన కల్గించారు. స్కూల్ వీధిలో ఎంపీటీసీ రెడ్నం సతీష్,విద్యార్థులుతో కలిసి రోడ్ మీద ఉన్న నిల్వ ఉన్న నీరు వద్ద బ్యాక్టీరియా ఏ విధంగా వ్యాప్తి చెందుతుందో తెలియజేశారు. ప్రత్యేకంగా పంచాయతీ రాజ్ శాఖ సంబంధించిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీలను సక్రమంగా పనిచేయడంలో ప్రత్యేక శ్రద్ధా చూపుతున్నారని ఎంపీటీసీ రెడ్నం సతీష్ తెలియజేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్,స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర పేరున అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు.అనంతరం గ్రామస్థులతో కలిసి మురుగు నీటిని పారద్రోలి కాలుష్యాన్ని అంతమొందించాలని నినాదాలు చేస్తూ గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు,స్కూల్ ప్రధానోపాధ్యాయులు ముమ్మిడి సత్యనారాయణ, ఉపాధ్యాయులు సచివాలయం, పంచాయతీ సిబ్బంది,అంగన్వాడి,ఆశాలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీలో ఎమ్మెల్యే వేగుళ్ళ...

మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...ల పరిసరల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ విధిగా అలవర్చుకోవాలని తద్వారా ఆరోగ్యవంతులుగా ఉండడానికి ఎంతగానో దోహద పడుతుందని అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండపేట పురపాలక సంఘ కార్యాలయము వద్ద సాయంత్రం మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన తదుపరి స్వచ్ఛత ర్యాలీ చేయడం జరిగింది.ఈ సందర్భముగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంద్ర %-% స్వచ్చాంద్ర" కార్యక్రమములో భాగంగా మండపేట పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణముగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో మండపేట కౌన్సిల్ మరియు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు ముందుకు సాగుతున్నారని ప్రతి నెల మూడవ శనివారం ప్రజలను జాగృతం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమమును చేపట్టుట జరుగుచున్నదని, దీనికి పట్టణ ప్రజలు పూర్తి భాధ్యత తీసుకొని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని తెలియజేసారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలతో పాటు పర్యావరణం కూడా పూర్తిగా దెబ్బతింతుందని కావున పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని కోరారు.అనంతరం సదరు సిబ్బంది అందరితో కలిసి మెయిన్ రోడ్డు నుండి సైదిల్ పేట మరియు టౌన్ హాల్ రోడ్డు మీదుగా ప్లాస్టిక్ నిషేదించాలని అనే నినాదాలతో ర్యాలీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, 6 వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం,రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ , మున్సిపల్ కమీషనరు టి.వి.రంగారావు, మున్సిపల్ శాకాధిపతులు, మేనేజర్, ఆఫీస్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది,సీవోలు, ఆర్.పి లు, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

ఆర్డీవో కే మాధవి

అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 23: మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపా డుదామని ఆర్డిఓ కె మాధవి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయము నందు ఈనెల 27 నుండి సెప్టెంబర్ 4 వరకు నిర్వహించనున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల పై వివిధ మండలాల తాహసిల్దార్లు, ఉత్సవ కమిటీ పెద్దలు ,సర్కిల్ ఇన్స్పెక్ట ర్లతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్క రించు కొని పూజకు అందరూ మట్టి వినాయక ప్రతిమల ను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలనీ మనం చేసే పూజల వల్ల మనకు మన తోటి వారికి, సమాజానికి కూడా మేలు కలిగినప్పుడే భక్తి, ముక్తి, ఆనందమని, ఆడంబ రాలకు పోయి ప్రకృతికి హాని కలిగించే ఖరీదైన రంగుల పాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు వినియోగించి పర్యావరణానికి హాని చేయ వద్దని హితవు పలికారు. మట్టిలో నీటిలో త్వరిత%శీ%గా కరిగి పోయే మట్టి వినాయక ప్రతిమలను వినియోగించా లని ఇతర పదార్థాలతో చేసిన విగ్ర హాలు వినియోగించి మన భావితరాలకు ముప్పు కొనితేవడం మంచిది కాదని, పర్యావరణ సంబంధమైన వినాయక చవితి పర్యావరణ హితంగా జరిపి ప్రకృతిని కాపా డాలన్నారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరు బాధ్యత తో ఈ విషయమై శ్రద్ధ వహించి పర్యావరణ పరిరక్షణకు నడుంకట్టాలని పిలుపు నిచ్చారు. ఈ విషయం పై ప్రజలలో అవగాహన పెరగాలన్నారు. యువత స్వచ్ఛంద సంస్థలు, నాయకులు మట్టి వినాయక ప్రతిమలు వినియోగించే విధంగా ప్రజలలో అవగా హన కల్గించి పర్యావరణ పరిరక్షణకు కృషిచే యాల న్నారు. ప్రకృతికి నచ్చేలా గణపతి మెచ్చేలా వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి చెక్ పెట్టి, పర్యావరణ హితంగా పం డగలు జరుపుకొనేలా ప్రజలను జాగృత%శీ% చేయా లన్నారు భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే పర్యావరణ హితమార్గాలను అనుసరిం చాలన్నారు. చవితి ఉత్స వాల్లోనూ మట్టి ప్రతి మలను పూజించి ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండగను జరుపుకునేలా ప్రోత్సహిం చాలన్నారు వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిస రన్నారు వినాయకుడి విగ్ర హాలు ఏర్పాటు చేసుకునే ప్రజలు తప్పని సరిగా అను మతులు పొందాలన్నారు మైక్ సెట్, ఎలక్ట్రిసిటీ. ఉపయోగించుకునేందుకు అనుమతులు తప్పనిసరని అంతే కాకుండా విగ్రహం ఏర్పాటు చేసే కమిటీ మెంబర్ల పూర్తి సమాచారం ముందుగానే పోలీసులకు ఇవ్వాల్సి ఉంటుందని ఎన్ని రోజులు విగ్రహం ఏర్పాటు చేస్తారో, ముందుగానే తెలియ జేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో పూర్తి సమాచారం తెలియ జేస్తూ లిఖిత పూర్వ కంగా అందించాలన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా ఉం చాలన్నారు, ఈ కార్య క్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు ప్రశాంత్ వీర బాబు డిఎల్పిఓ బుజ్జిబాబు తాసిల్దార్లు సిఐలు పలు ఉత్సవ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

డీఎస్సీలో మెరిసిన పాలింగి అనూష

86.39 మార్కులతో 69వ ర్యాంక్...

ఎస్సీ కేటగిరీలో 5వ స్థానం...

కపిలేశ్వరపురం మండలం... విశ్వంవాయిస్ న్యూస్... కపిలేశ్వరపురం మండలం వడ్లమూరు గ్రామానికి చెందిన పాలింగి అనూష తాజాగా విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో 86.39 మార్కులు సాధించి జిల్లాలో 69వ ర్యాంక్, ఎస్సీ కేటగిరీలో 5వ ర్యాంక్ సాధించింది. నిరుపేద కుటుంబంలో జన్మించిన అనూష చిన్నప్పటి నుంచే చదువుపట్ల ఆసక్తి, పట్టుదల కనబరిచింది. వడ్లమూరులోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించిన ఆమె, కాలేరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసింది. అనంతరం రామచంద్రపురం మోడరన్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్లో 928 మార్కులు సాధించింది. డీ సెట్లో రాష్ట్ర స్థాయిలో 89వ ర్యాంక్ సాధించి, బొమ్మూరు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ డైట్ సెట్ కాలేజీలో ఉత్తీర్ణత పొంది ఉపాధ్యాయ వృత్తి వైపు అడుగులు వేసింది. ఆమె చదువులో ముందుకు సాగేందుకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు పాలింగి శ్రీనివాసరావు, బేబీ దంపతులు అహర్నిశలు శ్రమించారు. సాధారణ కూలీ అయినా తన కుమార్తె చదువుల కోసం వెనుకాడని తండ్రి త్యాగం ఫలించిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. అనూష సాధించిన విజయంపై భర్త చంద్రశేఖర్, బంధువులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, దళిత సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

ఘనంగా నేదునూరి కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్ అంబాజీపేట మండలం మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు , అంబాజీపేట మండల ప్రజా సంఘం ప్రెసిడెంట్ అయినా నేదునూరి కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరిగంటి వెంకట్రావు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి తెలుగుదేశం కార్యదర్శి అధికారపు బాబి రజక సంఘం కోశాధికారి ట్రెజరర్ నేదునూరి వెంకటరమణ పుల్లేటికుర్రు రైతుల సంఘం రజక సంఘం పసిలేటి సుబ్రహ్మణ్యం పాల్గొని నేదనూరి కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా వక్కలంక బుల్లియ్య నివాస గృహంలో నిర్వహించారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి.....

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం పరిశుభ్రమైన పరిసరాలు అభివృద్ధికి చిహ్నాలుగా నిలుస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఎమ్మెల్యే అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీని శుభ్రం చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ వారు ప్రతి రోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి చేస్తున్న కృషిని అభినందించారు. వారి వల్లనే పల్లెలు, పట్టణాలు స్వచ్ఛంగా ఉంటున్నాయని కొనియాడారు. పారిశుధ్య కార్మికులకు సత్కారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. పరిసరాల్లో చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ, మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కెవి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, కొప్పిశెట్టి ప్రసాద్,కొవ్వూరి కృష్ణారెడ్డి, కొవ్వూరి అచ్చిరెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి

రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం పట్టణంలో ఉన్న అన్నా క్యాంటీన్ ను వాసంశెట్టి సత్యం,మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి లు శనివారం తనిఖీ చేశారు.అన్నా క్యాంటీన్లో అన్నార్తులకు అందిస్తున్న భోజనాన్ని తిని రుచిని పరిశీలించారు.పరిసరాల పరిశుభ్రత,భోజనం యొక్క క్వాలిటీ తదితర అంశాలపై ఆరా తీశారు. అన్నా క్యాంటీన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు సలహాలు అందించారు. అన్నా క్యాంటీన్ కు సోలార్ వ్యవస్థ ఏర్పాటు, తదితర విషయాలపై చర్చించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం,చైర్ పర్సన్ శ్రీదేవి లు మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తుందన్నారు. దూర ప్రాంతాల నుంచి ఉపాధి,రోజువారి కూలీ పనులు నిమిత్తం వచ్చేవారికి అన్నా క్యాంటీన్లు ద్వారా కేవలం 5 రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సుమారు 250 వరకు అన్నా క్యాంటీన్లు ద్వారా లక్షలాదిమంది అన్నార్తుల ఆకలి తీరుస్తున్నామన్నారు. త్వరలో గ్రామాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రుచికరమైన భోజనంతోపాటు, పరిసరాల పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి క్యాంటీన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ శ్రీకాంత్, అధికారులు,కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి పంపిణీకి కొత్త రేషన్ కార్డులు సిద్ధం

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.డి.ఏ. ప్రభుత్వం మరో కీలక నిర్ణయాన్ని అమలులోనికి తీసుకు వస్తోంది. 2019 - 2024 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనా కాలంలో ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల నిత్యావసర సరుకుల పథకం లబ్దిదారులకు పంపిణీ చేసిన రేషన్ (గుర్తింపు) కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నది. అర్హులు అందరికీ కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని ఎన్నికల ముందు కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. ఆ మేరకు కార్డుల జారీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డులకూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏటీఎం కార్డు పరిమాణంలో రూపొందించింది. కార్డు ముందు వైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ పెద్ద చిత్రం, రేషన్ దుకాణం సంఖ్య, క్యూఆర్ కోడ్ వంటి సెక్యూరిటీ ఫీచర్లు ఉన్నాయి. ఈ-పోస్ నూతన యంత్రాల సాయంతో కార్డుపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబానికి సంబంధించి తీసుకునే సరకుల వివరాలన్నీ కనిపించేలా కార్డును డిజైన్ చేశారు. కుటుంబ పెద్ద ఫోటో, కుటుంబ సభ్యుల పేర్ల వివరాలు, దీని ద్వారా లబ్ధిదారుల గుర్తింపు మరింత తేలిక అవుతుందని, కార్డుదారులు దుకాణాల వద్ద గంటల కొద్దీ పడిగాపులు కాయాల్సిన అవసరం ఉండదని సర్కార్ చెబుతోంది. తాజాగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కొత్తగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు ఆయా ముద్రణా సంస్థల కార్యాలయాల నుంచి ఇప్పటికే జిల్లాలోని మండలాలకు చేరుతున్నాయి. ఇప్పటికే పాత కార్డులు పొందిన వారితో సహా కొత్త వారికి కూడా ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం వేచి చూస్తున్న నూతన లబ్దిదారులకు మాత్రం ఇది నిజంగా ఓ శు భవార్త. ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ఈ నెల 25 వ తేదీ నుంచి ప్రారంభించేందుకు తుది కసరత్తు జరుగుతోంది. 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల మందికి పైగా రేషన్ కార్డులు అందజేయ నున్నారు. అర్హతే ప్రధాన ఏకైక ప్రామాణికంగా కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా, అర్హత కలిగిన వారు లబ్దిదారుల జాబితాల్లో తమ పేరును నిర్ధారణ చేసుకునే అవకాశం కూడా ప్రభుత్వం కల్పించింది. ఇందుకు అనుకూలంగా ఆయా జాబితాలను సచివాలయాల్లో అందుబాటులో ఉంచింది. లబ్ధిదారుల జాబితాల్లో పేర్లు ఉన్నవో లేదో తెలుసుకోవాలని భావిస్తే రాష్ట్ర ప్రభుత్వం అధికారిక %ష్ట్రజూం://జంఫ్ఠంశీఅశ్రీఱఅవ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా హెూమ్ పేజీలో ఉన్న సర్వీసు రిక్వెస్ట్ స్టేటస్ చెక్ లింక్‌పై క్లిక్ చేసి, దరఖాస్తు సమయంలో పొందిన నంబర్‌ను నమోదు చేయాలి. దీంతో రేషన్ కార్డు దరఖాస్తు ఏ దశలో ఉందో పూర్తి సమాచారం తెలుస్తుంది. ఇక స్మార్ట్ రేషన్ కార్డుల జారీ ద్వారా నిత్యవసరాల పంపిణీ పూర్తి పారదర్శకంగా చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వం రాష్ట్రంలో తాజాగా ఇచ్చే కార్డులతో కలిపి మొత్తం 1,45,97,486 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనుంది. కొత్త స్మార్ట్ కార్డుల ఆధారంగా లబ్ధిదారులు సెప్టెంబర్ నెల నుంచి రేషన్ సరుకులు పొందుతారని అధికారులు తెలిపారు. త్వరలో స్మార్ట్ ఈ-పోస్ మిషన్లను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు రానుంది. ఇప్పుడు ఇస్తున్న స్మార్ట్ కార్డులను ఈ యంత్రం ద్వారా స్వైప్ చేస్తే కార్డుదారుడి వివరాలు వస్తాయి. సిమ్, వైఫై, హాట్ స్పాట్, బ్లూ టూత్, టచ్ స్క్రీన్ వంటి ఆధునిక సదుపాయాలతో, ఆండ్రాయిడ్ సాంకేతికతతో ఈ నూతన వ్యవస్థ పని చేస్తుంది.

బ్యాట్ కోసం సహస్రను చంపేశాడు

హైదరాబాద్ : హైదరాబాద్ కూకట్ పల్లిలో బాలికను హత్య చేసిన బాలుడి ఘటనలో పోలీసులు అధికారిక ప్రకటన చేశారు. ప్రచారం జరుగుతున్నట్లుగా డబ్బుల దొంగతనం కోసం ఈ హత్య జరగలేదని.. క్రికెట్ బ్యాట్ కోసమే హత్య జరిగిదని సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బాలుడే హత్య చేశాడని అన్ని ఆధారాలు ఉన్నాయని.. దొంగతనం కోసం నెల రోజుల ముందే బాలుడు ప్లాన్ చేసుకున్నట్లుగాతెలిపారు. బాలిక హత్యకు వాడిన కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నమని పోలీసులు తెలిపారు. రెండు కుటుంబాలకు పరిచయాలు ఉన్నాయి. ఇరువురి ఇళ్లల్లో ఏవైనా వేడుకలు జరిగితే వచ్చిపోతూంటారు. గత ఏడాది సహస్ర బర్త్ డే వేడుకలకూ ఆ బాలుడు వెళ్లాడు. సహస్ర తమ్ముడితోనూ నిందితుడు స్నేహంగానే ఉంటూ ఇద్దరూ క్రికెట్ ఆడేవారు. సహస్ర తమ్ముడి వద్ద క్రికెట్ బ్యాట్ ఉంది. అది ఇవ్వాలని అడిగినా ఎప్పుడూ ఇవ్వకపోవడంతో దాన్ని గొందతనం చేయాలని అనుకున్నాడు. ఓటీటీలు ఎక్కువగా చూసే అలవాటు ఉన్న బాలుడు.. దొంగతనం చేయడానికి ప్రణాళిక వేసుకున్నాడు. నెల రోజుల పాటు ఇందు కోసం పరిస్థితులు గమనిస్తూ వస్తున్నాడు. ఓటీటీలో క్రైమ్ థ్రిల్లర్ చూసే అలవాటు ఉన్న బాలుడు.. దొంగతనం ఎలా చేయాలో బాలుడు ముందుగానే స్లిప్‌లో రాసుకున్నాడు. చివరిలో మిషన్ డన్ అని కూడా స్లిప్‌లో రాసుకున్నాడు. సహస్ర ఇంట్లో అందరూ పనులకు వెళ్లారని తెలుసుకున్న బ్యాట్ దొంగతనం కోసం సహస్ర ఇంటికి వెళ్లాడు. కిచెన్ లో ఉన్న బ్యాట్ తీసుకుని వెళ్తుంటే సహస్ర గుర్తించి చొక్కా పట్టుకుంది. ఆపై బాలికను తోసేసి కళ్లుమూసి విచక్షణ రహితంగా కత్తితో పొడిచాడని పోలీసులు తెలిపారు. సహస్ర హత్య తరువాత బాలుడు తల్లికి కూడా అనుమానం వచ్చింది. ఆ విషయాన్ని బాలుడ్ని కూడా అడిగింది. అయితే తాను చంపలేదని.. కానీ నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావ్ అని తల్లిపై తిరగబడినట్లుగా పోలీసులు చెప్పారు. పోలీసులకు బాలుడుపై ముందే అనుమానం వచ్చిందని.. ప్రాసెస్ ప్రకారం విచారిస్తూ వచ్చే సరికి ఆలస్యం అయింది. వేరే వారు కూడా గోడ వద్ద బాలుడు తచ్చాడుతూ ఉన్న విషయాన్ని చూసి మాకు చెప్పారని పోలీసులు ప్రకటిచం?రు. మర్డర్ తరువాత బాలుడు షర్ట్ కు రక్తం మరకలు అంటుకున్నాయని.. దండెం మీద ఆరేసిన షర్టును అడ్డుపెట్టుకొని ఇంట్లోకి వెళ్లి స్నానం చేశాడన్నారు. బాలుడు రెండు నెలల కిందట ఓ స్మార్ట్ ఫోన్ కొన్నాడని.. అతి ఎక్కడి నుంచి వచ్చిందో ఆరా తీస్తున్నామన్నారు. బాలుడి ఇంట్లో కూడా ఫోన్ కొనేందుకు డబ్బులు ఇవ్వలేదని.. దాన్ని బట్టి ఇతర నేరాలు లు ఇంకేమైనా చేశాడా అనే విషయంపై విచారణ చేస్తున్నామని సీపీ మహంతి తెలిపారు. ఓ చిన్న బ్యాట్ కోసం ఏ మాత్రం సంకోచించకుండా బాలిక ప్రాణాలు తీసిన బాలుడి ఉదంతం అందర్నీ షాక్‌కు గురి చేసింది. అయితే ఈ హత్య కేసులో ఆ బాలుడే కాదు.. అతని తల్లిదండ్రుల పాత్ర కూడా ఉందని..వారిపై కూడా కేసులు నమోదుచేయాలని సహస్ర తల్లిదండ్రులు డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేశారు.

వాడిని వదలద్దు

తన కూతురిని చంపిన బాలుడ్ని వదలొద్దని సహస్ర తండ్రి కృష్ణ అన్నారు. అన్యాయంగా తన కూతుర్ని పొట్టనపెట్టుకున్నా డని వాపోయారు. పక్కా ప్లాన్ చేసుకుని దొంగతనానికి వచ్చాడని..అడ్డొచ్చిన తన కూతుర్ని చంపేశాడని అన్నారు సహస్ర తండ్రి కృష్ణ. తన కూతుర్ని చంపేసినవాడికి బతికే హక్కు లేదు. హంతకుడు బాలుడు కాదు.. పెద్దవాడే అని చెబుతున్నారాయన. సహస్రను చంపిన వాడికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. అటు సహస్రను చంపిన బాలుడ్ని విడిచిపెట్టొద్దని డిమాండ్ చేశారు పెదనాన్న యాదయ్య. సహస్రలాగే బాలుడ్ని కూడా శిక్షించాలన్నారు. చిన్న వయసులో ఇంత క్రిమినల్ మైండ్ ఉందని.. రేపు బయటకు వస్తే మరో ఘోరం చేయరన్న గ్యారంటీ ఏంటని ప్రశ్నించారు. తమ బిడ్డలతో రోజూ ఆడుకుంటూ.. చివరకు సహస్ర పాలిట యముడిలా మారాడన్నారు యాదయ్య. బాలుడు కేవలం దొంగతనం కోసమే వచ్చాడని, సహస్ర అరిచిందనే చంపేశాడని చెబుతున్నారు.

వైద్య ఆరోగ్య శాఖలో 1700 ఉద్యోగాలు



హైదరాబాద్ : లంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవల మెరుగుదల కోసం ఒక ముఖ్యమైన అడుగు వేసింది. వైద్యారోగ్య శాఖ పరిధిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ (ుఎఎఖ), ఆర్టీసీ ఆసుపత్రులలో మొత్తం 1,623 వైద్యుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో టీవీవీపీ ఆసుపత్రుల్లో 1,616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, ఆర్టీసీ ఆసుపత్రుల్లో ఏడు ఈ ప్రకటనను వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు విడుదల చేసింది ఆన్‌లైన్ దరఖాస్తులు సెప్టెంబరు 8 నుంచి సెప్టెంబరు 22 వరకు అందుబాటులో ఉంటాయి. అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పోస్టులను మల్టీజోన్-1 (858), మల్టీజోన్-2 (765) పరిధిలో భర్తీ చేయనున్నారు. వివిధ స్పెషలిస్టుల పోస్టులు కూడా ఈ నోటిఫికేషన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ నియామ కాల ద్వారా ఎంపికైన వైద్యులు ప్రైవేటు ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నియామకాలు పూర్తయితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న తీవ్రమైన వైద్యుల కొరత తీరుతుంది. ప్రస్తుతం, టీవీవీపీ పరిధిలోని 178 ఆసుపత్రుల్లో మొత్తం 4,357 వైద్యుల పోస్టులు మంజూరైనప్పటికీ, కేవలం 1,369 మంది రెగ్యులర్, 565 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ తాజా నియామకాలతో పల్లె ప్రజలకు వైద్యసేవలు అందించే జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల లభ్యత గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుతం కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న వైద్యులను ప్రోత్సహించడానికి.. వారికి 20 పాయింట్లు అదనంగా కలపనున్నారు. ఈ నిర్ణయం వారి సేవలను గుర్తించి, వారిని రెగ్యులర్ చేయడానికి ఒక అవకాశాన్ని కల్పిస్తుంది. పూర్తి సమాచారం కోసం అభ్యర్థులు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఈ నియామ కాలతో రాష్ట్రంలో ప్రభుత్వ ఆరోగ్య సేవలు మరింత బలోపే తం అవుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఇక రెవెన్యూ శాఖలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూడా శుభవార్త. ప్రభుత్వం ఈ శాఖలో మరిన్ని పోస్టులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రెవెన్యూ శాఖలో మొత్తం 217 కొత్త పోస్టుల భర్తీకి మార్గం సుగమమైంది. ఈ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయనున్నారు. తెలంగాణలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి, వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలంగా నిలిచిపోయిన నియామక ప్రక్రియలు తిరిగి ప్రారంభం కావడం వారికి ఆశను కల్పిస్తోంది. తాజాగా మంజూరైన 217 పోస్టులు ఏడు జిల్లాల్లో ఉన్నాయి. ఈ పోస్టులకు సంబంధించి త్వరలోనే అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది.

రెడ్ క్రాస్ బ్లడ్ సంస్థకి సెలక్ట్ అయిన ప్రభుత్వ డిగ్రీ కాలేజీ

రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ : -రామచంద్రపురం పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు కి సెలెక్ట్ అయిందని డిగ్రీ కాలేజీ యాజమాన్యం తెలిపారు. దాంట్లో భాగంగా విద్యార్థులకు ఈ సంస్థ యొక్క విధి విధానాలు అలానే ఎలాంటి సమయాలలో ఎటువంటి వారికి ఉపయోగపడుతుందో అని విద్యార్థులకు వివరణ ఇచ్చారు. అయితే ఈ సందర్భంగా డిగ్రీ విద్యార్థులు కొన్ని అంశాలుపై ఆక్టివిటీ చేశారు. అనంతరం కాలేజీ అధ్యాపక సిబ్బంది పలువురు మాట్లాడుతూ గాయపడిన మరియు అనారోగ్యంతో ఉన్నవారికి సహాయం అందించే ఒక అంతర్జాతీయ మానవతా సంస్థ రెడ్ క్రాస్ అని అన్నారు. ఇది స్విట్జర్లాండ్‌కు చెందిన హెన్రీ డునాంట్ దీనిని 1863 లో స్థాపించారని తెలిపారు. దీని ప్రధాన లక్ష్యం అత్యవసర వైద్య సహాయం అందించడం, దాతృత్వం, మరియు విపత్తుల నుండి ప్రభావితమైన వారికి సహాయం చేయడమే దిని లక్ష్యం అన్నారు. అందులో ముఖ్యంగా యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు, మరియు ఇతర అత్యవసర పరిస్థితులలో బాధితులకు రక్తం ధానం చేసి సహాయం అందించడమే ప్రధాన అంశం. ఇది భారతదేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (%×=జూ%) అనుబంధంగా పనిచేస్తుందని వివరించారు. స్థానిక కాలేజీ నుండి ఎమ్మార్వో మరియు పోలీస్ స్టేషన్ వరకు ర్యాలిగా వెళ్ళి ఎమ్మార్వో, ఎస్ఐ ని కలిసి పలు సూచనలు తీసుకోవడం జరిగింది.

శంకరపట్నం కస్తూరిబా పాఠశాలలో 9 మంది విద్యార్థులపై ఎలుకల దాడి

కరీంనగర్ : నెల క్రితం సైదాపూర్ మహాత్మా జ్యోతిరావు పూలే సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల పై ఎలుకల దాడి ఘటన మరవక ముందే శంకరపట్నం కస్తూర్బా బాలికల విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థులపై ఎలుకలు దాడి చేసి గాయపర్చడం కలకలం సృష్టిస్తుంది. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం లో విద్యార్థినుల పై ఎలుకలు దాడి చేశాయి. ఒకే సారి తొమ్మిది మంది విద్యార్థినుల పై దాడి చేసి గాయపర్చాయి. దీంతో భయాందోళాలకు గురైన విద్యార్థినులు సంబంధిత ప్రిన్సిపాల్ కు సమాచారం అందించడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలిసి స్థానిక ఏంఈఓ కస్తూర్బా బాలికల విద్యాలయానికి చేరుకొని విచారణ చేశారు. తొమ్మిదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థుల పై ఎలుకలు దాడి చేసిన మాట వాస్తవమేనని వారికి చికిత్స అందించామని తెలిపారు. ఎలుకలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించామన్నారు. అయితే కస్తూర్బా పాఠశాల నుండి తొమ్మిది మంది విద్యార్థినులు ఎలుకలు కరిచాయని వచ్చారని వారికి చికిత్స అందించామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బైట్ -

హుజురాబాద్‌లో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

కుక్కల బెడదకు చెక్ పెట్టేలా అధికారుల చర్యలు

కరీంనగర్ : కరీంనగర్ జిల్లాలో కుక్కల బెడదకు చెక్ పెట్టేలా హుజురాబాద్ మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వీధి కుక్కలను పట్టుకుని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు. హుజురాబాద్ మునిసిపల్ పరిధిలో ఇటీవల కుక్కలు హల్చల్ చేస్తున్నాయి. కోతులతో పాటు కుక్కలు దాడి చేసి గాయపరుస్తుండడంతో వాటిని పట్టుకొని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసే పనిలో మున్సిపల్ అధికారులు నిమగ్నమయ్యారు. కుక్కలను పట్టుకోవడానికి యు పి నుండి ప్రత్యేక టీమ్ ను రంగం లో దించారు. పట్టణంలో పలు విధుల్లో తిరుగుతూ వలల సహాయంతో వాటిని పట్టుకొని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలించారు. వాటిని ఒక రోజు అబ్జర్వేషన్ లో పెట్టి అనంతరం స్టెరిలెజేషన్ తరువాత వ్యాక్సిన్ ఇచ్చి తిరిగి అదే ప్రదేశం లో వదిలి పెడతామని అధికారులు తెలిపారు.

వైన్స్ టెండర్లలో అరెకటికలకు ప్రభుత్వం 30 శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించిన అరెకటిక అభివృద్ధి సంఘం ప్రతినిధులు

హైదరాబాద్ : మటన్ వృత్తి- సారా వృత్తి జన్మత: ఐన అరెకటికలకు ప్రభుత్వం వైన్స్ టెండర్లలో 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని అరెకటిక అభివృద్ధి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సచివాలయం లో సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అద్యక్షులు భూంపల్లి అశోక్ దాదా, ఉపాధ్యక్షులు జి రమేష్, కె.వెంకటేశ్వర్ , ఎం నాగ శేషు జాయింట్ సెక్రెటరీ జె.శ్రీనివాస్, ట్రెజరర్ కేడి దినేష్, కేడి గోపాల్ జి, మొదలగు వారితో కలిసి మాట్లాడారు. మాదే అయినా మాకు గత ప్రభుత్వం 2021 సం.లో నూతన ఎక్సైజ్ పాలసీలో సైతం అన్యాయం చేసింది. అప్పటి ఎక్సైజ్శాఖామంత్రి గౌజ్లకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% ఏ మాత్రం సంబంధంలేని వీరికి కట్టబెట్టిండు. మాకు న్యాయం చేయండని అనేక ఉద్యమాలు చేసినా, మెమోరాండాలు ఇచ్చినా మా అరె కటికలకు న్యాయం జరుగలేదు. ఏ ఒక్కటి ఇవ్వలేదు. మా సుటన్

అందరినీ ఆకట్టుకునే చిత్రం సుందరకాండ'

- రొమాంటిక్ కామెడీ చిత్రం,
- వినాయకచవితి పండుగ నాడు కుటుంబ సమేతంగా చూసి ఆనందించండి
- హీరో నారారోహిత్
- అందరి హృదయాలను టచ్ చేస్తుంది :
- హీరోయిన్ శ్రీదేవి విజయ కుమార్

రాజమహేంద్రవరం,: 'సుందరకాండ' సినిమా రొమాంటిక్ కామెడీతో కూడిన ఒక మంచి కుటుంబ కథా చిత్రమని హీరో నారా రోహిత్ అన్నారు. వినాయక చవితి రోజున విడుదలయ్యే ఈ సినిమా ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని ఆనందం వ్యక్తం చేశారు. వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించిన సుందరకాండ చిత్రం ఈ నెల 27న వినాయక చవితి పండగనాడు విడుదలవు తున్న నేపథ్యంలో చిత్ర ప్రమోషన్ లో భాగంగా రాజమండ్రి విచ్చేసింది. ఈసందర్భంగా శనివారం స్థానిక హెూటల్ షెల్టన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారా రోహిత్ మాట్లాడుతూ సినిమా విశేషాలను పంచుకున్నారు. 'సుందరకాండ' అందమైన కథ అని,ఈచిత్రం అందరి హృదయాలను తాకుతుందన్నారు. కుటుంబ సమేతంగా చూసి ఆనందించాలని కోరారు. గతంలో వచ్చిన వెంకటేష్ సుందరకాండకు దీనికి సంబంధం లేదని,అలాగే పౌరాణికంగా కూడా ఉండదని, ఇది ఒక అందమైన ప్రేమ కథ అని హీరో నారా రోహిత్ వివరించారు. ఈసినిమాలో 'ప్రదీశ్' డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీగా కెమెరా పనితనం చూపించాడని , లియోన్ జేమ్స్ సంగీతం ఆకట్టుకుంటుందని నారా రోహిత్ చెప్పారు. తమది రాజకీయ కుటుంబమేనని, రాజకీయాల్లోకి రావాలనుకుంటే ముందుగా చెప్పే వస్తానని, సినిమాల్లోకి, రాజకీయాల్లోకి ఎవరినీ రాకుండా ఎవరూ అడ్డుపెట్టలేరని ఆయన ఓ ప్రశ్నకు నవ్వుతూ సమాధానమిచ్చారు. కొత్తగా మరో సినిమా స్క్రిప్ట్ వర్క్ లో ఉందని, త్వరలోనే ప్రకటిస్తామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కథానాయిక శ్రీదేవి విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఇది మంచి కుటుంబ కథా చిత్రమని, అందరినీ అలరిస్తుందని అన్నారు. చాలా రోజుల విరామం తర్వాత నటిస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని సంతోషం వ్యక్తంచేసారు. ఈ సినిమాలో పాటలు చాలా బాగా వచ్చాయన్నారు కామెడీతో కూడిన ఈ ప్రేమకథా చిత్రం అందరి హృదయాలను టచ్ చేస్తుందన్నారు. ఈ సినిమా తర్వాత హీరో నాగశౌర్య తో చేస్తున్నానని ఆమె తెలిపారు.మరో కథానాయిక 'విర్తి వాఘని' మాట్లాడుతూ, మంచి కథతో రూపొందించిన ఈ చిత్రం తప్పకుండా అందరినీ ఆకట్టుకుంటుందని, తాను తెలుగులో నటించిన తొలిచిత్రమని,ఈ సినిమా విడదల కోసం తాను చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ఆమె తెలిపారు. నిర్మాత సంతోష్ మాట్లాడుతూ సుందరకాండ సినిమాలో రఘుబాబు, అజయ్, నరేష్, సత్య తదితర సీనియర్ నటులు నటించారని తెలిపారు. ఈ సినిమా చూసి ప్రేక్షకులు ఆనందిస్తారని అయన విశ్వాసం వ్యక్తం చేసారు. పాటలకు ఇప్పటికే మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ సినిమాను ఆదరించి, తమను ఆశీర్వదించాలని ఆయన ప్రేక్షకులను కోరారు.

అదనపు ఎస్పీ మురళీకృష్ణ కు స్వర్ణాంధ్ర సత్కారం

రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా అదనపు ఎస్పీ ఎన్బీఎం మురళీకృష్ణ కు పోలీస్ శాఖ రాష్ట్రస్థాయి మహెూన్నత సేవా పతకం రావడం పట్ల స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవ అభినందనలు తెలిపింది . ఈ మేరకు శనివారం ఉదయం స్థానిక జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో మురళీకృష్ణను స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు వ్యవస్థాపకులు పడాల రామిరెడ్డి మురళీకృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారిగా మురళీకృష్ణ ఎక్కడ పని చేసిన అందరితో స్నేహభావంతోను సత్సంబంధాలు కలిగి ఉండి అందరిని సమాధారిస్తారని రాంబాబు కొనియాడారు.గత మూడు దశాబ్దాలు గా స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమాల్లో మురళీకృష్ణ స్వచ్ఛందంగా పాల్గొని ప్రోత్సహిస్తారని రాంబాబు తెలిపారు.ఈ సందర్భంగా మురళీకృష్ణను దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.

ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించండి - ఆర్డీవో రాణి సుస్మిత

విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు డివిజన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీస్ మరియు రెవెన్యూ ద్వారా తగిన అనుమతులను పొందవలెనని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. వినాయక చవితి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో శనివారం కొవ్వూరు పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం నందు కొవ్వూరు డివిజన్ పరిధిలోని అధికారి యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకుంటారని ఇలాంటి నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండటంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి తగిన ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు వినాయక చవితి మండపాలను ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పనిసరిగా అనుమతులు పొందాలని నిమజ్జనం నిర్వహించే తేదీతో పాటు సమయాన్ని కూడా ముందుగా తెలియజేయాలని అన్నారు తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు నిబంధనలను అతిక్రమించి ఎవరు ప్రవర్తించిన తగిన చర్యలు తప్పమన్నారు ప్రజలు వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు డిఎస్పీ దేవ కుమార్ , కొవ్వూరు డివిజన్ పరిధిలోని ఎమ్మార్వోలు పోలీస్ సిబ్బంది ఫైర్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

25న ఛలో రాజమహేంద్రవరం కలెక్టరేట్

- నిరసన కార్యక్రమం విజయవంతం చేయండి
- అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా కమిటీ పిలుపు

రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్: తొలగించిన దివ్యాంగుల పింఛన్లు కొనసాగించాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు అధ్యక్షతన దివ్యాంగుల సంఘాల నాయకుల సమావేశం శనివారం ధవలేశ్వరంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ కార్యదర్శి ముత్యాల పోసి కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవల్లి భరత్ కుమార్ హాజరయ్యి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టుకతో వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగుల వైకల్య శాతం తగ్గించడం దారుణం అన్నారు. వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులను సైతం అనర్హులుగా ప్రకటించడం పట్ల ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి దివ్యాంగులపై నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రద్దు చేసిన దివ్యాంగుల పింఛన్లు కొనసాగించాలని, పుట్టుకతో వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగుల వైకల్య శాతాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ ఈనెల 25 తేదీన రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల తో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు 9849640432 , 9866188321,99124 95088 నెంబర్ల కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం. తిరుపతిరావు(అను), దివ్యాంగుల విభాగం జిల్లా సబ్బిళ్ళ విజయ దుర్గ రెడ్డి , రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడు కె.వి.ఆర్ సాగర్, ఆల్ ఇండియా డిజేబుల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఖండేల్లి రజనీకుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదం పకీర్, రూరల్ అధ్యక్షుడు అల్లం పుష్కరం,మహిళ అధ్యక్షురాలు బసనబోయిన దుర్గ పాల్గొన్నారు.

క్యాన్సర్ లక్షణాలను గుర్తిస్తే అధునాతన వైద్యసహాయం అందించవచ్చు

- పీఎంపీలకు క్యాన్సర్ వ్యాధులపై అవగాహన

నిడదవోలు,విశ్వం వాయిస్ న్యూస్: కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) నిడదవోలు మండలం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆనంద్ ఇన్ ఫంక్షన్ హాల్లో మండల అద్యక్షులు పోతుల సత్య వర ప్రసాద్ అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సులో రాజమండ్రి కి చెందిన జీవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రామ్ గోపాల్ తేజ,జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి పీ దేవానందం చేతుల మీదుగా నిడదవోలు పీఎంపీల తరుపున దైనందిన సుఖ జీవనానికి సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండటానికి అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన కరపత్రాలు ఆవిష్కరించారు.అనంతరం జరిగిన అవగాహన సదస్సు లో డాక్టర్ రామ్ గోపాల్ తేజ మాట్లాడుతూ పేగులకు సంబంధించిన క్యాన్సర్ లను ఎలా గుర్తించాలో తెలిపారు. ఎవరికైనా క్యాన్సర్ లక్షణాలను తొలి దశలో గుర్తిస్తే అధునాతన వైద్య పరీక్షల ద్వారా వైద్య సహాయం అందించవచ్చని అన్నారు,కాలేయం కు వచ్చే హెపటైటీస్ ఎ,బి,సీ వైరస్ ల గురించి తెలిపారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ లో చేయు అత్యవసర వైద్యం గురించి, మెదడుకు,వెన్నుపాముకు, సంబంధించిన అత్యవసర చికిత్సల గురించి వివరించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ పి మాణిక్యాంబ (బాల) మాట్లాడుతూ గర్భాశయం క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ల గురించి వివరించారు. హెచ్పీవీ వ్యాక్సిన్ ఏ సమయంలో ఎలా వేయించుకోవాలో వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం,మండల కార్యదర్శి పీవీవీ సత్యనారాయణ, కోశాధికారి పేరూరి దానశంకరం, గోవిందరావు సత్యనారాయణ, శ్రీనివాస్, శివ,పండు, సూర్య కుమారి, కృష్ణ ,కాశిం, మస్తాన్ ,తేజ తదితరులు పాల్గొన్నారు.దగ్గర లో ఉన్న స్టార్ బటర్ ఫ్లై ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కరపత్రాలు పంపిణీ చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి సూచనలు తెలిపారు.

ప్రతి వ్యక్తి ధ్యానం- శాఖాహారం- పిరమిడ్ శక్తిపై అవగాహన ఏర్పరచుకోవాలి

- శ్రీశ్రీశ్రీ సదానందగిరి స్వామీజీ.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: ప్రతి వ్యక్తి ధ్యానం శాకాహారం పిరమిడ్ శక్తి వంటి వాటిపై అవగాహన ఏర్పరచుకొని ఆధ్యాత్మికంగా ప్రశాంత జీవనం సాగించాలని హిమాలయ యోగి శ్రీశ్రీశ్రీ సచ్చిదానందగిరి స్వామీజీ అన్నారు. శనివారం కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భక్తులకు ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అలవర్చుకుంటే చక్కటి ఆరోగ్యంతో పాటు భగవంతునితో సానిహిత్యం ఏర్పడుతుందన్నారు. ప్రతి వ్యక్తి మానసిక ప్రశాంతతకు ధ్యానం చక్కటి ఫలితాన్ని ఇస్తుందని, ప్రతి జీవియందు దయగుణం కలిగి ఉండాలన్నారు. శాఖాహారం తీసుకుంటే అమృ తాహారంగా పనిచేస్తుందని తద్వారా మానసిక ప్రశాంతతతో పాటు మనిషి జీవన ప్రమాణం పెరుగుతుందన్నారు.108 గ్రామాల్లో ధ్యాన కేంద్రాలు ఏర్పాటుకు సంకల్పం చేస్తున్నామని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి లక్ష్మణరావు మాస్టారు, సంగిశెట్టి శ్రీనివాస్ మాస్టారు, అల్లు జయశ్రీ, వెంకటేశ్వర మాస్టారు, సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్, జాజుల రాము, మాజీ సర్పంచ్ తనకాల రామలింగేశ్వరరావు (బాబు) పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం రోడ్డు త్వరితగతిన పూర్తి చేయాలి ఆర్ అండ్ బి అధికారుల సమావేశంలో బత్తుల

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల్లో ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు పనుల గురించి ఆర్ %డ% బి అధికారులతో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ముఖ్యంగా సీతానగరం రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు .రోడ్డు నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. నియోజకవర్గంలో అన్ని ఆర్ %డ% బి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. రాబోయే 2027 పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్ %డ% బి డిపార్ట్మెంట్ పరిధిలో గల అన్ని రోడ్డు పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ %డ% బి ఈఈ,డీఈ, జెఈ లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత

మునిసిపల్ ఛైర్పర్సన్ భావన రత్న కుమారి

విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు కొవ్వూరు పట్టణం సుందరీకరణ ధ్యేయంగా మున్సిపాలిటీ పనిచేస్తుందని కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు.శనివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీరామ కాలనీ నందు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను, మరియు పిచ్చి మొక్కలను తొలగించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ ఇంటిని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన రోగాలు దరి చేరవని వర్షాకాలంలో అంటూ రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ మేస్త్రిలు సిబ్బంది పాల్గొన్నారు

శాంతి యుత జీవనానికి మధ్య వర్తిత్వం సులువైన మార్గం 9 వ అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ

విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు శాంతి యుత జీవనానికి మధ్య వర్తిత్వం సులువైన మార్గం అని 9వ అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ అన్నారు. రాష్ట్ర మరియు జిల్లా న్యాయాధికార సంస్థల ఆదేశాల మేరకు శనివారం కొవ్వూరు పట్టణంలోని కోర్ట్ ప్రాగణం నందు చైర్మన్ 9 వ అదనపు జిల్లా జడ్జి ఎం .అనురాధ మధ్య వర్తిత్వం న్యాయ వాదులతో సమేవేశం నిర్వహించారు .కొవ్వూరు కోర్ట్ ప్రాగణం నందు జులై 10వ తేదీ నుండి సెప్టెంబర్ 30 తేదీ వరకు 90రోజులు పాటు మధ్యవర్తిత్వం తో కేసులు పరిష్కారం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మీడియేషన్ ఓ పి కేసులలో 30 జంటలకు మీడియేసన్ జరపగా ఒక ఓ పి కేసులో ఒక జంట ను కలపడం జరిగింది. ఈ సందర్భంగా 9 వ అదనపు జిల్లా జడ్జ్ ఎం అనురాధ మాట్లాడుతూ కక్షి దారులమధ్య మనస్పర్థలు లేకుండా సత్వర న్యాయం కోసం మధ్య వర్తిత్వం ద్వారా సమన్యాయం జరుగుతుందని, దీర్ఘ కాలిక కేసుల పరిష్కరని కి రాజీయే రాజమార్గం అని అన్నారు .కోర్ట్ ల లో ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారంలో కక్షి దారులు మధ్య వర్తిత్వం ద్వారా రాజీ పడితే తమ విలువైన సమయన్ని డబ్బు ను ఆదా చేసుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడప వచ్చునని తెలిపారు.కేసుల రాజీకి ప్రత్యే కంగా శిక్షణ పొందిన న్యా య వాదులను నియమించడం జరిగిందని వారి సేవలను వినియోగించు కోవాలని అన్నారు .ఈ కార్య క్రమం లో సీనియర్ సివిల్ జడ్జి జి .వి .యల్ .సరస్వతి, మీడియేటర్లు పాల్గొన్నారు

ఈ నెల 31న కాంట్రాక్టు లెక్చరర్స్ రాష్ట్ర కౌన్సిల్ అత్యవసర సమావేశం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: చివరి దశలో నిలిచిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను పునఃప్రారంభించాలని,మే నెల సంబందించిన 2024 మరియు 2025 వేతనాలు తక్షణమే విడుదల చేయాలని తదితర సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడానికి కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి అత్యవసర సమావేశం ఈ నెల 31న విజయవాడ యూటీఎఫ్ భవన్ జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సమావేశానికి ఉభయ గోదావరిజిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి,మాజీ ఎమ్మెల్సీలు హాజరౌతారని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికి మా సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రెగ్యులరైజ్ చేసి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కి విజ్ఞప్తి చేశారు.ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర నాయకులు కె.రత్నకుమారి,బిజె గాంధీ,జాన్ బాబు, శేషగిరి, ఉమాదేవి,లతా,శాం కిరణ్, కాశీ రత్నం,ఖాదర్ వల్లీ తదితరులున్నారు.

ఇబ్బందైతే కొనకండి!

న్యూఢిల్లీ

భారత్ నుంచి ముడి చమురు సహా పలు రకాల శుద్ధిచేసిన ఉత్పత్తులను కొనడం మీకు ఇబ్బంది అనుకుంటే అస్సలు కొనొద్దని ట్రంప్ సర్కార్‌కు భారత విదేశాగ మంత్రి జైశంకర్ తెగేసి చెప్పారు. ట్రంప్ పాలనాయంత్రాంగం అనుక్షణం స్వప్రయోజనాలతో వాణిజ్యంచేస్తూ భారత్ సైతం అదేపనిచేస్తుంటే తప్పుబట్టడం హాస్యాస్పదంగా ఉందని జైశంకర్ వ్యాఖ్యానించారు. పలుదేశాలపై ఎడాపెడా పన్నుల పిడిగుద్దులు కురిపించే ట్రంప్ అవలంభించే విదేశాంగ విధానం పూర్తిగా అగమ్యగోచరంగా తయారైందని ఎద్దేవాచేశారు. ఢిల్లీలో జరుగుతున్న 'వరల్డ్ లీడర్స్ ఫోరమ్'లో ఆయన అతిథిగా పాల్గొని పలు అంశాలపై నిర్మొహమాటంగా మాట్లాడారు. "మా సరుకు కొనాలని మీపై ఒత్తడి చేయట్లేదు కదా. మీరు భారతీయ చమురు ఉత్పత్తులను కొనకపోతే వేరే దేశాలు కొంటాయి. సరుకులను యూరప్ అమ్ముతుంది. అమెరికా కూడా అమ్ముతుంది. భారత్ సైతం అమ్ముతుంది. మావి వద్దనుకుంటే, సమస్య అనుకుంటే కొనకుంటే సరిపోతుందికదా"అని జైశంకర్ వ్యాఖ్యానించారు.'అమెరికా సంప్రదాయక విదేశాంగ విధానానికి ట్రంప్ తిలోదకాలిచ్చారు. ఏ దేశం గురించి ఆయన ఏం అనుకుంటున్నారో ఎవ్వరికీ తెలీదు. అసలు ట్రంప్ సారథ్యంలో అమెరికా విదేశాంగ విధానం అగమ్యగోచరంగా, అధ్వానంగా తయారైంది. ఇలాంటి విదేశాంగ విధానాన్ని, ఇంత బాహాటంగా అమలుచేసిన

అమెరికా అధ్యక్షుడిని ప్రపంచం కనీవినీ ఎరుగదు. సొంత వ్యాపారం, వాణిజ్యం పెంచుకోవడంపైనే ట్రంప్ సర్కార్ దృష్టిపెడుతుందని అందరూ అంటారు. మరి అలాంటప్పుడు భారత్ వంటి దేశాలు రష్యా వంటి దేశాలతో వాణిజ్యం చేస్తుంటే మీకొచ్చిన ఇబ్బంది ఏంటి?. మీరు చేస్తున్న పనిని వేరొకరు చేయొద్దనడం హాస్యాస్పదం. సొంతింటిని గాలికొదిలేసి పక్కింట్లో ఏం జరుగుతుందా అని ట్రంప్ యంత్రాంగం తొంగి చూస్తుంటే నవ్వొస్తోంది. ముందు మీ ఇంటిని చక్కదిద్దుకోండి"అని ట్రంప్‌కు జైశంకర్ చురకటించారు.

మధ్యవర్తిత్వం ఉత్తిదే

"మేలో ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్, భారత్ యుద్ధంలో మునిగిపోకుండా తాను ఆపానని బీరాలు పలుకుతున్న ట్రంప్ మాటల్లో ఆవగింజంత అయినా నిజం లేదు. అసలు మధ్యవర్తిత్వాన్ని భారత్ ఏనాడూ ప్రోత్సహించలేదు. గతంలోనూ తగాదా తీర్చమని ఎవ్వరినీ పెద్దమనిగా పిలవలేదు. 1970వ దశకం నుంచి చూసినా గత అర్ధశతాబ్దకాలంలో పాకిస్తాన్‌తో పొరపొచ్చాలకు సంబంధించి ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించకూడదని భారత్ ఏనాడో నిర్ణయించుకుంది"అని అన్నారు.

అన్నింట్లో వైఖరి సుస్పష్టం

"ప్రతి అంశానికి సంబంధించి భారత్‌కు స్పష్టమైన విధానముంది. అమెరికా 50 శాతం టారిఫ్‌లు విధించినాసరే ఎలాంటి వాణిజ్య ఒప్పందాల్లోనైనా మన రైతుల ప్రయోజనాలే భారతప్రభుత్వానికి అత్యున్నతం. వ్యూహాత్మక వాణిజ్యం మొదలు రక్షణ, టారిఫ్‌లు, మధ్యవర్తిత్వం దాకా ప్రతి అంశంలో భారత్ స్వీయప్రయోజనాలకే విలువ ఇస్తుంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి సంబంధించి అమెరికా ప్రతినిధి బృందంతో ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. సాగు, డెయిరీ ఉత్పత్తుల విషయంలో రైతుల ప్రయోజనాలు, సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణకు భారత్ పట్టుబట్టడంతో ఈ అంశాల్లో ఇంకా ప్రతిష్టంభన కొనసాగుతోంది"అని జైశంకర్ అన్నారు. పన్నుల భారం మోపడంతో అమెరికా సత్సంబంధాలు సన్నగిల్లి కొత్తగా చైనాతో బంధం కాస్తంత బలపడిందన్న వాదనను ఆయన కొట్టిపారేశారు. "ఒక సందర్భాన్ని వేరొక సందర్భంతో పోల్చిచూసి తుది నిర్ణయానికి, అంచనాకు రావడం సబబుకాదు"అని వ్యాఖ్యానించారు.

అధికార లాంఛనాలతో.. సురవరం అంత్యక్రియలు

న్యూఢిల్లీ/హైదరాబాద్/అమరావతి

సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరగనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు అధికారులను శనివారం ఆదేశించారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన చేసింది. సురవరం అంతిమయాత్ర ను ఆదివారం నిర్వహిస్తున్నామని సీపీఐ ప్రకటించింది. సురవరం భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రి నుంచి హిమాయత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం(మగ్దూం భవన్)కి తరలిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భౌతికకాయాన్ని ప్రజల సందర్శనకు ఉంచుతారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి గాంధీ వైద్య కళాశాల వరకు అంతిమయాత్ర నిర్వహిస్తారు. సురవరం భౌతికకాయాన్ని వైద్య, విద్య పరిశోధనల నిమిత్తం వైద్యకళాశాలకు అప్పగించనున్నారు. కాగా, పార్టీ శ్రేణులు ఎర్ర వస్త్రాలు ధరించి సురవరం అంతిమయాత్రలో పాల్గొనాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కోరారు.

అత్యున్నత నేతల్లో ఒకరు సురవరం

దేశంలోని అణగారిన వర్గాల ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు సురవరం అని సీపీఐ కొనియాడింది. భారత కమ్యూనిస్టు అత్యున్నత నాయకుల్లో ఒకరిగా సురవరం ఎప్పటికీ గుర్తుండిపోతారని పేర్కొంది. ఈ మేరకు ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సురవరం చిత్రపటానికి సీపీఐ నేతలు నివాళులర్పించారు. సురవరం మరణానికి సంతాపంగా పార్టీ జెండా అవనతం చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ప్రధాన కార్యదర్శిగా, అఖిల

భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) అధ్యక్షుడిగా సురవరం చేసిన ప్రజాపోరాటాలను నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నల్లగొండలో ఫ్లోరైడ్ కాలుష్యం, రైతుల సమస్యలు, నల్లధనం, 2జీ కుంభకోణం వంటి అంశాలపై పార్లమెంటులో చేసిన ప్రసంగాలతో సురవరం అన్ని పార్టీల గౌరవం పొందారని స్మరించుకున్నారు. ఇక, హైదరాబాద్ కేర్ ఆస్పత్రిలో ఉన్న సురవరం భౌతికకాయాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలువురు నేతలు శనివారం సందర్శించారు. పార్టీ కార్యాలయంలో సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు.

ప్రముఖుల సంతాపం

సురవరం మరణం పట్ల ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, తమిళనాడు సీఎం స్టాలిన్, కేరళ సీఎం పినరయి విజయన్ సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. నిత్యం ప్రజల కోసమే పని చేసే సురవరం ఇక లేరంటే నమ్మలేకపోతున్నానని చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు. న్యాయంకోసం, ఆత్మగౌరవం కోసం సురవరం సాగించిన ఉద్యమజీవితం స్ఫూర్తిదాయకమని తమిళనాడు సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. సురవరం కమ్యూనిస్టు నాయకుడే కాక గొప్ప పార్లమెంటేరియన్ అని కేరళ సీఎం పినరయి కొనియాడారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ కూడా సురవరం మృతికి సంతాపం తెలియజేశారు. విద్యార్థి దశ నుంచే ప్రజాపోరాటాలు చేస్తూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితం ధారబోసిన వ్యక్తి సురవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పీడిత ప్రజల కోసం అనేక ప్రజాపోరాటాలు చేసిన ఉద్యమనేత సురవరం అని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పేర్కొన్నారు. సురవరం మరణం పార్టీకి తీరని లోటు అని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. సురవరం మృతి పట్ల సీపీఐ(ఎం) సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షులు అనిల్ సంతాపం వ్యక్తం చేశారు.

కోట్ల విజయభాస్కర్‌రెడ్డిపై సురవరం పోటీ

సురవరం సీపీఐ తరఫున 1980 నుంచి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగారు. 1994లో కర్నూల్ జిల్లాలోని డోన్ నియోజకవర్గంలో అప్పటి సీఎం కోట్ల విజయభాస్కర్‌రెడ్డిపై పోటీ చేసి ఓడిపోయారు. అంతకుముందు 1980, 1985 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత 1998లో 12వ లోక్‌సభకు, 2004లో 14వ లోక్‌సభకు నల్లగొండ నుంచి ఎన్నికయ్యారు. కాగా, ఉమ్మడి ఏపీలో జరిగిన విద్యుత్ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు.

అమెరికాకు తపాలా సర్వీసులు తాత్కాలికంగా బంద్

-మొదటిపేజీ తరువాయి

అమెరికా సర్కార్ జూలై 30న ఉత్తర్వు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆగస్టు 29 నుంచి అమల్లోకి తీసుకొస్తామని వెల్లడించింది. ఈ నేపథ్యంలో అమెరికాకు పంపించే అన్ని రకాల పోస్టల్ ఐటమ్స్‌పై వాటి విలువతో సంబంధం లేకుండా ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) టారిఫ్ ఫ్రేమ్‌వర్క్ కింద కస్టమ్స్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. 100 డాలర్ల దాకా విలువైన బహుమతులపై ఎలాంటి పన్ను ఉండదు. యూఎస్ కస్టమ్స్ విభాగం నుంచి అనుమతి పొందినవారు పోస్టల్ షిప్‌మెంట్స్‌పై పన్ను వసూలు చేసి, అమెరికా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు ఈ నెల 25 నుంచి అమెరికాకు పోస్టల్ పార్శిళ్లను పంపించడం ఆపేస్తున్నట్లు విమానయాన సంస్థలు ప్రకటించాయి. తపాలా శాఖ ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. 100 డాలర్ల దాకా విలువైన లేఖలు, డాక్యుమెంట్లు, గిఫ్ట్ ఐటమ్స్ మినహా ఇతర పార్శిళ్ల బుకింగ్‌ను నిలిపివేస్తున్నట్లు స్పష్టంచేసింది. పార్శిళ్లను అమెరికాకు పంపడానికి ఇప్పటికే సొమ్ము చెల్లించినవారు రీఫండ్ పొందవచ్చని సూచించింది. ఆయా పార్శిళ్లను తిరిగి పొందాలని పేర్కొంది. వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామని ఒక ప్రకటనలో వివరించింది. అమెరికాకు అన్ని రకాల పోస్టల్ సేవలను సాధ్యమైనంత త్వరగా పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలియజేసింది. అమెరికా పన్ను నిబంధనల్లో మార్పుల కారణంగా భారత్‌తోపాటు స్కాండినేవియా, ఆస్ట్రియా, ఫ్రాన్స్, బెల్జియం తదితర దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఆయా దేశాలు అమెరికాకు పార్సిల్ డెలివరీలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన తర్వాత విదేశాలపై టారిఫ్‌ల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇండియా సహా పలుదేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధానికి తెరతీశారు. ఇందులో భాగంగానే పోస్టల్ సేవలపై పన్నురహిత మినహాయింపులను ఉపసంహరించారు.

ఏడాదికి 50 రాకెట్లు ప్రయోగించగలమా?

న్యూఢిల్లీ

అంతరిక్ష రంగంలో భారత్ వరుస విజయాలతో దూసుకెళ్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రైవేటు రంగం ముందుకొచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. ఏటా 5 నుంచి 6 ప్రధాన రాకెట్లను ప్రయోగిస్తున్నామని.. ప్రతి ఏడాది 50 రాకెట్లను ప్రయోగించే స్థాయికి మనం చేరుకోగలమా..? అంటూ అంతరిక్ష శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను ప్రశ్నించారు. శనివారం జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధాని మాట్లాడారు. భవిష్యత్తులో చేపట్టే మిషన్ల కోసం భారత్ వ్యోమగాముల సమూహాన్ని ఏర్పాటు చేయబోతోందని.. ఇందులో యువత కూడా పాలుపంచుకోవాలని కోరారు. 'మనం చంద్రుడు, అంగారక గ్రహాన్ని ఇప్పటికే చేరుకున్నాం. ఇప్పుడు ఇంకా లోతైన అంతరిక్షంలోకి తొంగి చూడాలి. త్వరలోనే గగన్‌యాన్ మిషన్‌ను ప్రారంభించబోతున్నాం. అలాగే సొంత స్పేస్‌స్టేషన్‌ను కూడా నిర్మించుకోబోతున్నాం' అని చెప్పారు.

ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్ బరస్ట్.. పలువురు గల్లంతు

చమోలీ

ఉత్తరాఖండ్‌ను మళ్లీ భారీ వరదలు చుట్టుముట్టాయి. తాజాగా చమోలీ జిల్లాలో థరలీలో కురిసిన భారీ వర్షం కారణంగా వరదలు సంభవించాయి. ఫలితంగా అనేక నివాస ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. లెక్కలేనన్ని వాహనాలు బురదలో కూరుకుపోయాయి. విద్యాసంస్థలను మూసివేశారు. వరదలు కారణంగా పలువురు గల్లంతైనట్లు సమాచారం. ఈ విపత్తుపై సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు తక్షణం వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని సహాయక చర్యలు మొదలుపెట్టాయి. వరదల్లో చిక్కుకున్నవారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి ఎక్స్ వేదికగా స్పందిస్తూ 'చమోలీ జిల్లాలోని థరాలి ప్రాంతంలో క్లౌడ్?బరస్ట్ సంభవించింది. జిల్లా యంత్రాంగం, ఎస్‌డిఆర్ఎఫ్, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపడుతున్నారు. తాను స్థానిక పరిపాలన అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాను. ప్రజలంతా సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నానని' అన్నారు ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వర్షాల కారణంగా సంభవించిన విపత్తుకు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక అనుసంధాన రహదారులు మూసుకుపోవడంతో ప్రజలు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంతలో ఆగస్టు 22 నుంచి 25 వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. పిథోరగఢ్, బాగేశ్వర్ జిల్లాల్లోని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. భారత వాతావరణ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం అతి స్వల్ప సమయంలో భారీ వర్షాలకు దారి తీయడాన్నే క్లౌడ్ బరస్ట్ అని అంటారు.

2047 నాటికి స్పేస్ లీడర్ ఇండియా

న్యూఢిల్లీ

ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మిషన్‌కు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) సిద్ధమవుతోంది. స్వదేశీ వ్యోమగాములను స్వదేశీ పరిజ్ఞానంతో, స్వదేశీ రాకెట్‌లో అంతరిక్షంలోకి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2027లో ఈ మానవసహిత యాత్ర చేపట్టే అవకాశం ఉంది. అంతకంటే ముందు గగన్‌యాన్ యాత్ర(జీ1)లో భాగంగా ఈ ఏడాది డిసెంబర్‌లో మానవరహిత టెస్టు ఫ్లైట్‌ను ప్రయోగించబోతున్నారు. వ్యోమమిత్ర హ్యూమనాయిడ్ రోబోను అంతరిక్షంలోకి పంపిస్తారు. మానవసహిత యాత్రకు అవసరమైన సంక్లిష్ట సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలను పరీక్షించడమే జీ1 యాత్ర ఉద్దేశం. మానవసహిత గగన్‌యాన్ యాత్రకు నలుగురు వ్యోమగాములు శుభాంశు శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్ ఎంపికయ్యారు. ఇస్రో ఆధ్వర్యంలో వారికి ఇప్పటికే శిక్షణ ప్రారంభమైంది. శుభాంశు శుక్లా ఇటీవల అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి(ఐఎస్ఎస్)కు వెళ్లొచ్చిన సంగతి తెలిసిందే. జాతీయ అంతరిక్ష దినం సందర్భంగా నలుగురు వ్యోమగాములు శనివారం సమావేశమయ్యారు. తమ అనుభవాలు పంచుకున్నారు. ఐఎస్ఎస్ నుంచి మన భూమిని దర్శించడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని శుభాంశు పేర్కొన్నారు. అది అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మానవులకు భూమి ఎంతో విలువైన గ్రహం అని అర్థమైందని చెప్పారు. ఐఎస్ఎస్ యాత్ర తనకు అతిపెద్ద పాఠమని, ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. గగన్‌యాన్ యాత్ర కోసం ఆసక్తిగా ఎదురు

చూస్తున్నానని వ్యాఖ్యానించారు. భారతదేశ అంతరిక్ష ప్రయోగాల్లో ఇదొక స్వర్ణయుగమని, ఇందులో తాను భాగస్వామి అవుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఒక వ్యోమగామి దృష్టి ఎల్లప్పుడూ సరిహద్దులకు అతీతంగా ఉంటుందని గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్ అన్నారు. అంతరిక్ష రంగంలో పనిచేసేవారు ఇతర గ్రహాలపై ఆవాసాలు, భవిష్యత్తు గురించి ఆలోచిస్తారని వెల్లడించారు. అంతరిక్ష ప్రయోగాలు మన ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తాయన్నారు. గగన్‌యాన్ మిషన్ అనేది ఎన్నో ఇతర మిషన్ల సమ్మేళనం అని వివరించారు. 2047 నాటికి ఇండియా 'స్పేస్ లీడర్'గా ఎదగడానికి ఈ యాత్ర దోహదపడుతుందన్నారు. మరో 20 ఏళ్లలో మనం అగ్రస్థానానికి చేరుకోవడం ఖాయమన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలపై అంగద్ ప్రతాప్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇతర దేశాల్లో ఎన్నో పెద్ద అవకాశాలు వచ్చినప్పటికీ వదులుకొని మన దేశం కోసం వారు పని చేస్తున్నారని కొనియాడారు.

మానవ సహిత యాత్రల్లో ముందడుగు

అంతరిక్ష కార్యకలాపాలు ఏవైనా సరే అవి మన భూమికి, మనుషులకు లబ్ధి చేకూర్చేలా ఉండాలని అజిత్ కృష్ణన్ అభిప్రాయపడ్డారు. అలా లేకపోతే అవి వ్యర్థమేనని ఉద్ఘాటించారు. మానవ సహిత అంతరిక్ష యాత్రల్లో భారత్ ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో భారత్ మరెన్నో గొప్ప విజయాలు సాధించడానికి స్పేస్ సైంటిస్టులు, వ్యోమగాములు కలిసికట్టుగా పని చేయాలన్నారు. గత ఐదేళ్లలో ఎంతో సాధించామని, చంద్రుడిపైకి వెళ్లామని, డాకింగ్ ప్రక్రియను విజయవంతం చేశామని గుర్తుచేశారు. స్పేస్ సెక్టార్‌లో ఎన్నో స్టార్టప్‌లు వస్తున్నాయని చెప్పారు. అంతరిక్షంలో మన పరుగులు చూసి ఇతర దేశాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యానించారు. మన్ రోడ్‌మ్యాప్%–%2047 చాలా బలంగా ఉందన్నారు. అంతరిక్ష ప్రయోగాల్లో మనం ఇప్పటిదాకా సాధించింది తక్కువేమీ కాదని బాలకృష్ణన్ నాయర్ పేర్కొన్నారు.

తెలుగు సెంటిమెంట్ పండుతుందా?

హైదరాబాద్

మోకాలికి... బోడిగుండుకు ముడిపెట్టడం అంటే ఇదే. రెండు లక్షల టన్నుల యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకునే పక్షానికే తాము ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతి ఇస్తామని బీఆర్ఎస్ చెప్పడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమల్లోకి రావాలంటే కాంగ్రెస్ అధ్వర్యంలో ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారు. తెలుగువాడైన జస్టిస్ సుదర్శన రెడ్డిని గెలిపించుకోవడానికి తెలుగు రాష్ట్రాల ఎంపీలు అందరూ కలిసి రావాలని కూడా ఆయన కోరారు. గతంలో పీవీ నరసింహారావు ప్రధాని అయినప్పుడు ఆయన లోక్ సభకు ఎన్నిక అవ్వడానికి అప్పటి టీడీపీ అధినేత ఎన్టీ రామారావు మద్దతిచ్చిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేస్తున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో సెంటిమెంట్ రాజకీయాలు పనిచేసే అవకాశం తక్కువే. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కూడా అనుకూలంగా లేవు. కాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అప్పాయింట్‌మెంట్ ఇస్తే తాను కలిసి మద్దతు కోరతానని రేవంత్ రెడ్డి అంటే, కాంగ్రెస్ ఒక చిల్లరపార్టీ అని, రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థికి మద్దతిచ్చే ప్రసక్తి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్ తేల్చేశారు. మరో వైపు తాము బీఆర్ఎస్ మద్దతు కోరలేదని కేంద్ర మంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్‌తో సంబంధాలు పెట్టుకోవడానికి బీజేపీ ఇష్టపడడం లేదన్నమాట. తెలంగాణలో సొంతంగా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బీజేపీ ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో కేసీఆర్‌ను సంప్రదించలేదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు జస్టిస్ సుదర్శనరెడ్డి.. టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తనకు సత్సంబధాలు ఉన్నట్టుగా మాట్లాడడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ తెలంగాణకు చెందిన పార్టీ. ఆ రాష్ట్రానికే చెందిన ప్రముఖుడు ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్నప్పుడు ఆయనకు మద్దతివ్వడం ఒక నైతిక బాధ్యత. జస్టిస్ సుదర్శనరెడ్డి పట్ల వీరికి వ్యతిరేకత కూడా ఉండదు కానీ ఆయన కాంగ్రెస్ కూటమి పక్షాన పోటీలో ఉండడం ఇబ్బంది అవుతుంది. ఎందుకంటే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామే అన్నట్టుగా బీఆర్ఎస్ పోటీపడుతోంది. అలాంటి సమయంలో రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థికి మద్దతు ఇస్తే, కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యాయన్న బీజేపీ ఆరోపణలకు బలం చేకూర్చినట్లవుతుందన్నది వారి భయం కావచ్చు. అలాగని బీజేపీ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతిస్తే బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసిపోయాయన్న కాంగ్రెస్ ప్రచారానికి బలం చేకూరినట్టు అవుతుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు ఉన్న నాలుగు ఓట్లు ఎవరికి పడతాయన్నది ఆసక్తికరంగా మారింది. తటస్థంగా ఉండే అవకాశం ఉంది. పీవీ నరసింహరావు నంద్యాల నుంచి లోక్‌సభకు పోటీ చేసినప్పుడు టీడీపీ ఆయనకు మద్దతిచ్చిన మాట వాస్తవమే కానీ.. తరువాతి కాలంలో పీవీ తన ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు టీడీపీని చీల్చి ఏడుగురు ఎంపీలను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. పైగా... పీవీ ప్రధానిగా ఉండగా.. ఆ తరువాత కూడా కాంగ్రెస్ పార్టీ ఆయనకు తగిన గౌరవం ఇవ్వలేదన్న విషయాన్ని బీజేపీ, బీఆర్ఎస్‌లు ఇప్పుడు ఎత్తి చూపుతున్నాయి. పీవీ మరణాంతరం ఆయన భౌతిక కాయాన్ని ఏఐసీసీ ఆఫీస్ ఆవరణలోకి అనుమతించలేదని ఆ పార్టీలు వ్యాఖ్యానిస్తున్నాయి. వీటికి కాంగ్రెస్ సమాధానం ఇచ్చే పరిస్థితి లేదు. ఇంకో విషయం. ప్రముఖ నేత నీలం సంజీవరెడ్డి తొలిసారి కాంగ్రెస్ అధికారిక అభ్యర్థిగా రాష్ట్రపతి పదవికి పోటీ చేసినప్పుడు ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ పార్టీ నిర్ణయాన్ని కాదని స్వతంత్ర అభ్యర్థి వీవీ గిరికి మద్దతిచ్చారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నీలం సంజీవరెడ్డికి కాకుండా వీవీ గిరికి మద్దతిచ్చింది. ఆ సమయంలో కాసు బ్రహ్మానందరెడ్డి సీఎంగా ఉన్నారు. అప్పుడు కూడా తెలుగు సెంటిమెంట్ పట్టించుకోలేదన్నమాట. నీలం సంజీవరెడ్డి రెండోసారి జనతా పార్టీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా రాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యారు.తెలుగువాడైన వెంకయ్యానాయుడు ఉప రాష్ట్రపతి పదవికి పోటీ చేసినప్పుడు తెలంగాణ కాంగ్రెస్ సపోర్టు చేసిందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. అప్పట్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ గోపాలకృష్ణ గాంధీని బలపరిచింది.

ఇక ఏపీ విషయాన్ని చూస్తే రెండు సభలలో కలిపి తెలుగుదేశం కు 17 మంది ఎంపీల బలం ఉంది. జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. బీజేపీకి ఆరుగురు సభ్యులు ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌కు 11 మంది ఎంపీలున్నారు. తమకు మద్దతివ్వాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాద్ సింగ్ వైసీపీ అధ్యక్షుడు జగన్ ను కోరారు. రాజ్యాంగ పదవులకు ఎన్నిక జరిగినప్పుడు అనుసరించడానికి జగన్ ఒక పద్ధతి పెట్టుకున్నారు. ఆ ప్రకారమే ఎన్డీయేకు మద్దతిస్తున్నట్లు శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. ఇక టీడీపీ, జనసేనలు ఎన్డీయేలోనే ఉన్నందున అవి సుదర్శనరెడ్డికి ఓటు వేసే పరిస్థితి లేదు.చంద్రబాబుకు, రేవంత్ రెడ్డి కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ రాజకీయంగా ఉప రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెస్ కూటమికి టీడీపీ మద్దతు ఇవ్వలేదు. కాకపోతే జస్టిస్ సుదర్శనరెడ్డి తనకు చంద్రబాబుతో ఉన్న సంబంధాల గురించి వ్యాఖ్యానించిన తీరు ఆసక్తికరంగా ఉంది. చంద్రబాబుతో ప్రత్యేక అనుబంధం ఉందని కాని, సంబంధం లేదని కానీ చెప్పలేనని ఆయన అంటున్నారు. 1995లో ఎన్టీఆర్, చంద్రబాబుల మధ్య జరిగిన న్యాయ పోరాటానికి సంబంధించి తీర్పు ఇచ్చిన బెంచ్‌లో తాను కూడా సభ్యుడనని ఆయన వెల్లడించారు. చంద్రబాబు మంచి, చెడు బేరీజు వేసుకోవచ్చుని, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆయన సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. సుదర్శనరెడ్డి వ్యూహాత్మకంగా మాట్లాడినా చంద్రబాబు ఇప్పటికిప్పుడు ఎన్డీయేను కాదనే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఒక ప్రకటన చేస్తూ సుదర్శనరెడ్డికి మద్దతు ఇచ్చి తన కృతజ్ఞత తెలుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చంద్రబాబుపై ఆశలు పెంచుకుంటున్నట్లుగా ఉంది. బీహారు శాసనసభ ఎన్నికలలో బీజేపీ కూటమి ఓడిపోతే, కేంద్రంలో మోడీ ప్రభుత్వం పడిపోయే అవకాశం ఉందని, చంద్రబాబు ఎన్డీయే నుంచి బయటకు వస్తారని కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అల్కా లాంబా జోస్యం చెప్పారు. భవిష్యత్తులో ఏమి జరుగుతుందో చెప్పలేం కాని చంద్రబాబుతో కాంగ్రెస్‌కు ఉన్న రహస్య సంబంధాలను ఆమె తెలియచేసినట్లుగా ఉంది.రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీతో చంద్రబాబు హాట్ లైన్ పెట్టుకున్నారని ఇప్పటికే మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తెలంగాణ వరకు చూస్తే లోక్ సభలో కాంగ్రెస్‌కు ఎనిమిది, రాజ్యసభలో ముగ్గురు సభ్యులు ఉన్నారు. బీజేపీకి 8 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. ఎంఐఎంకు ఒకటి, బీఆర్ఎస్‌కు నాలుగు రాజ్యసభ స్థానాలూ ఉన్నాయి. ఈ రకంగా చూస్తే సుదర్శనరెడ్డికి కేవలం ఈ 12 మంది మద్దతు మాత్రమే లభించే పరిస్థితి ఉంది. కాగా తెలుగు సెంటిమెంట్‌ను రేవంత్ రెడ్డి వాడితే, బీజేపీ కూటమి తమిళ సెంటిమెంట్ వాడే అవకాశం ఉంటుంది. అక్కడ మెజార్టీ స్థానాలు డీఎంకే పార్టీకి ఉన్నాయి. కాంగ్రెస్, డీఎంకేలు ఒకే కూటమిలో ఉన్నాయి. అక్కడ బీజేపీ పక్షాన ఒక్క ఎంపీ కూడా లేరు. అన్నాడీఎంకేకు మాత్రం ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఉన్నారు. మిగిలిన వారు డీఎంకే, కాంగ్రెస్ కూటమికి చెందినవారే. అయినప్పటికీ తమిళనాడుకు చెందిన బీజేపీ నేతను ఉప రాష్ట్రపతి పదవికి పోటీలో దించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ ఈ ఎంపిక చేసి ఉండవచ్చు. పోటీచేస్తున్న రాధాకృష్ణన్ తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో, సుదర్శనరెడ్డి తెలుగు రాష్ట్రాల నుంచి మెజార్టీ మద్దతు పొందలేరన్నమాట. కాగా బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పదే,పదే ప్రస్తావిస్తున్న కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి రెడ్డి అగ్రవర్ణాలకు చెందిన ప్రముఖుడిని అభ్యర్థిగా ఎలా పెడతారని బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రశ్నిస్తున్నాయి. సుదర్శనరెడ్డి గెలిస్తే బీసీ రిజర్వేషన్లకు కేంద్రంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంటుందని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఇది కూడా మోకాలికి, బోడు గుండుకు ముడిపెట్టడమే. కాగా ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్ బీసీ వర్గానికి చెందినవారని బీజేపీ ప్రచారం చేస్తోంది. అందువల్ల కాంగ్రెస్ బీసీ కార్డు ఈ సందర్భంగా పనిచేసే అవకాశం ఉండదు. మొత్తం మీద జస్టిస్ సుదర్శనరెడ్డిని ఎంపిక చేయడం ద్వారా కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డి తన పరపతి పెంచుకునే అవకాశం ఉంది.అంతకు తప్ప ఆయన ప్రయోగించిన తెలుగు సెంటిమెంట్ కాని, బిసి రిజర్వేషన్ ల వాదన కాని ఫలించే పరిస్థితి కనిపించడం లేదు.

సర్కారీ ఆఫీసుల్లో.. సోలార్ వెలుగులు

మెదక్

ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్స హించడంతో పాటు కరెంట్ బిల్లుల భారం తగ్గించుకోవాలని భావిస్తోంది. ఆదిశగా చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ క్రమంలో దృష్టి సారించిన యంత్రాంగం సంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రభుత్వ భవనాలు, వాటికి వినియోగిస్తున్న విద్యుత్ కనెక్షన్ల వివరాల సేకరణలో నిమగ్నమైంది. ఈ నెల 29లోగా పూర్తిస్థాయి సమాచారం సేకరించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించినప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో ఆలస్యమైంది. తదుపరి ఆదేశాలకు అనుగుణంగా ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. దీంతో బిల్లులు భారీగా వస్తున్నాయి. సరిపడా నిధు లు లేని కారణంగా పలు శాఖలు కరెంట్ బిల్లులు సైతం చెల్లించలేని పరిస్థితి. రూ.కోట్ల లో బకాయిలు పేరుకుపోతున్నాయి. ఇది ప్రభుత్వానికి తీవ్ర భారమవుతోంది. దీనిపై దృష్టి సారించిన సర్కారు జిల్లాలోని ఆసుపత్రులు, అంగన్వాడీలు, పాఠశాలలు, పంచా యతీ, ఇతర కార్యాలయాల భవనాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్లాంట్లను టీజీ రెడ్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యం త్రాంగం ప్రభుత్వ కార్యాలయాల భవనాల గుర్తింపునకు కసరత్తు చేపట్టింది. ఇటీవల అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ భవనాల వివరాలు అందించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్య దర్శులు వివరాలు సేకరిస్తుండగా , మున్సిపల్ పరిధిలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు.భవనంపై కప్పు విస్తీర్ణం, విద్యుత్ కనెక్షన్ కేటగిరీ, నెల వారీగా వినియోగం వంటి సమాచారం సేకరిస్తున్నారు. విద్యుత్ వినియోగం తక్కువగా ఉండే చోట ఎల్టీ, ఎక్కువగా ఉన్న భవన సముదాయాలపై హెచ్టీ సర్వీసులతో కూడిన ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు.కలెక్టరేట్, జిల్లా ఆసుపత్రి వంటి విశాల భవనా లపై 100 కిలోవాట్లకు పైబడి సామర్థ్యంతో కూడిన ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. క్షేత్రస్థాయి సమాచారం ఆధా రంగా ప్రతిపాదలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా ఏర్పాటు చేయనున్నారు. తద్వారా విద్యుత్ ఆదాతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రయోజకనకరంగా ఉం టుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

కవిత దారెటు..?

హైదరాబాద్

కీయాలు ఒకే విధంగా ఉండవు. ఒకే విధంగా ఉంటే వాటిని రాజకీయాలు వారు. సరిగ్గా ఇదే సమయానికి ఏడాది క్రితం కల్వకుంట్ల కవిత, కల్వకుంట్ల తారకరామారావు ఒక మాటగా, ఒక గొంతుకగా ఉండేవారు. కల్వకుంట్ల కవితను ఢిల్లీలో జైల్లో నుంచి బయటకు తీసుకురావడానికి కల్వకుంట్ల తారకరామారావు విశ్వ ప్రయత్నాలు చేశారు. రోజుల తరబడి హస్తినలో తిష్ట వేశారు. చివరికి కల్వకుంట్ల కవితను బయటికి తీసుకొచ్చారు. జైలు నుంచి బయటికి రాగానే కవిత తన సోదరుడికి రాఖీ కట్టారు. తమ ఇద్దరి మధ్య అనుబంధాన్ని చాటుకున్నారు. ఏమైందో తెలియదు.. ఏం జరిగిందో తెలియదు.. ఇద్దరి మధ్య విభేదాలు పెరిగిపోయాయి. అవి ఊహించని స్థాయికి చేరుకున్నాయి. వాస్తవానికి ఇటువంటి మనస్పర్ధలు గతంలో ఎన్నడు కూడా వారిద్దరి మధ్య రాలేదు. వచ్చే అవకాశాన్ని కూడా వారి తండ్రి కల్పించలేదు. కానీ ఇప్పుడు ఇద్దరి మధ్య ఆగాధం మరింత పెరిగిపోయింది. అది పూడ్చలేని స్థాయికి చేరుకుంది.కల్వకుంట్ల కవితకు ఒకప్పుడు గులాబీ పార్టీ అనుకూల మీడియా విపరీతమైన ప్రాధాన్యమిచ్చేది. బీభత్సమైన స్పేస్ కల్పించేది. అప్పట్లో కేంద్ర దర్యాప్తు బృందం కవితను అరెస్ట్ చేసినప్పుడు గులాబీ మీడియా పతాక స్థాయి శీర్షికలతో వార్తలను ప్రచురించింది.. ప్రసారం కూడా చేసింది. అక్కడి దాకా ఎందుకు జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా కవితకు గులాబీ మీడియా విపరీతమైన స్పేస్ ఇచ్చింది. ఎప్పుడైతే తన రాజకీయ అడుగులకు కవిత అడ్డు తగులుతున్నారు అనుకున్నారో.. అప్పటినుంచి ఆమె పాత్ర నామ మాత్రమైపోయింది. ఆమెతో తండ్రి కూడా మాట్లాడటం లేదని తెలుస్తోంది. మరోవైపు గులాబీ మీడియా కూడా కవిత వార్తలకు ప్రయారిటీ ఇవ్వడం లేదు. ఇటీవల కవిత మీద ఓ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై గులాబీ పార్టీ నాయకులు స్పందించలేదు. చివరికి జాగృతి కార్యకర్తలే రంగంలోకి దిగి బీభత్సం సృష్టించారు. ఇంత జరిగినప్పటికీ గులాబీ మీడియా సింగిల్ కాలం వార్తను కూడా ఆమె కోణంలో ప్రచురించలేదు. ప్రసారం చేయలేదు.కవిత ప్రస్తుతం రాజకీయంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆమె కంటూ సొంత మీడియా ఉండాలని.. ఆమె వాదనను, ఆమె వార్తలను సమాజానికి చేరవేయాలంటే ఒక వ్యవస్థ ఉండాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.." గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు బలమైన సోషల్ మీడియాను ఏర్పాటు చేసుకున్నారు. మీడియా పరంగా కూడా ఆయనకు సపోర్ట్ ఉంది. ఆయన రాజకీయంగా ఎదగడానికి ఎంతో కొంత స్కోప్ ఉంది. అలాంటప్పుడు కవిత కూడా అటువంటి సోషల్ మీడియాను, మీడియాను ఏర్పరచుకోవాలి. అప్పుడే ఆమె కంటూ ప్రజల్లో మరింత గుర్తింపు లభిస్తుంది. ఇలానే ఆమె గనుక తన శైలి కొనసాగిస్తే ఇబ్బంది పడకతప్పదు. ఎందుకంటే సొంత మీడియా ఉంటేనే రాజకీయాలలో రాణించగలుగుతారు. లేకుంటే ఇబ్బంది పడక తప్పదని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అమెరికా నుంచి వచ్చిన తర్వాత తనకంటూ సొంత మీడియాను ఏర్పాటు చేసుకునే దిశగా కవిత అడుగులు వేయాలని వారు గుర్తు చేస్తున్నారు.

కార్మికుల సంఘం నుంచి కవిత ఔట్

అదిలాబాద్

రాజకీయాలలో వ్యక్తిగత అవసరాలు మాత్రమే ఉంటాయి. వ్యక్తిగత అవసరాల కోసం నాయకులు ఏమైనా చేస్తారు. ఎంతకైనా తెగిస్తారు. చివరికి తమ ప్రయోజనాల కోసం కుటుంబ సభ్యులను దూరం చేసుకోవడానికి, దూరం పెట్టడానికి వెనుకాడరు. ఇప్పుడు ఇక సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చింది కాబట్టి విష ప్రచారానికి.. అడ్డగోలు వ్యక్తీకరణలలో ఏమాత్రం తగ్గరు.పై ఉపోద్ఘాతం మాదిరిగానే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి కనిపిస్తోంది. కొంతకాలంగా జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవితకు, ఆమె సోదరుడు భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు మధ్య విభేదాలు ఏర్పడినట్టు వార్తలు వస్తున్నాయి. ఇటీవల రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని రాఖీ కట్టడానికి తాను వస్తానని సందేశం పంపినప్పటికీ.. కవితకు అవుట్ ఆఫ్ స్టేషన్ అని కేటీఆర్ రిప్లై ఇచ్చినట్టు మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను అటు జాగృతి అధినేత్రి.. ఇటు గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఖండించలేదు. పైగా జాగృతి అధినేత్రి కుమారుడు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్నప్పుడు టాటా కెసిఆర్ ఆశీర్వాదం తీసుకోవడానికి ఎరవల్లి వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళాడు. ఆ సమయంలో జాగృతి అధినేత్రి కూడా ఉన్నారు. పడక గదిలో ఉన్న కేసీఆర్ వద్దకు ఆయన సతీమణి శోభమ్మ కవిత కుమారుడిని తీసుకెళ్లారు. కవితను చూసి కూడా పడకగది నుంచి గులాబీ దళపతి బయటికి రాలేదని తెలుస్తోంది. కవిత ఎర్రవల్లి క్షేత్రానికి వెళ్ళినప్పుడు కేటీఆర్, హరీష్ రావు కూడా అక్కడికి చేరుకున్నారని సమాచారం.ఈ పరంపర ఇలా కొనసాగుతుండగానే.. జాగృతి అధినేత్రి అమెరికాలో ఉండగానే.. గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆమెకు కోలుకోలేని షాక్ ఇచ్చారు. నల్ల బంగారం విస్తారంగా ఉన్న ప్రాంతాలలో గులాబీ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగే కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ ను నియమించారు. ఇటీవలే గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈ నిర్ణయాన్ని ప్రకటించగా.. బుధవారం దానిని అమలులోకి తెచ్చారు. వాస్తవానికి కొప్పుల ఈశ్వర్ నియామకాన్ని జాగృతి అధినేత్రి స్వాగతించారు. అక్కడితోనే కవిత ఆగలేదు నల్లగనుల్లో కార్మికుల పక్షాన పోరాడుతున్న వివిధ సంఘాల నాయకులతో ఆమె భేటీ అయ్యారు. ఒకవేళ కొప్పుల ఈశ్వర్ నియామకం అధికారికంగా పూర్తయితే.. తను కూడా గనులు విస్తరించిన ప్రాంతంలో కీలకపాత్ర పోషించాలని కవిత అనుకున్నట్టు తెలుస్తోంది. కవితతో రియాజ్ లాంటి సీనియర్ కార్మిక సంఘం నాయకులు ఉండడం పై వాదనలకు బలం చేకూర్చుతోందిప్రస్తుతం జాగృతి అధినేత్రి అమెరికాలో ఉన్న నేపథ్యంలో.. ఇక్కడ జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత తన కార్యాచరణను కల్వకుంట్ల కవిత ప్రారంభిస్తారని సమాచారం. ఇప్పటికే జాగృతి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తన తండ్రికి కాలేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని ఆమె తీవ్రంగా తప్పు పట్టారు. ధర్నా చౌక్ లో నిరసన కూడా చేపట్టారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఇటీవల ఆందోళన కూడా చేశారు. తెలంగాణ కవులు, కళాకారులతో సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారు. మొత్తంగా చూస్తే కల్వకుంట్ల కవిత తనకంటూ సొంతంగా రాజకీయ క్షేత్రాన్ని నిర్మించుకుంటున్నారు. అమెరికా నుంచి వచ్చిన తర్వాత ఆమె తదుపరి అడుగులు ఏంటనేది తేలుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

యూరియా కొరత అధిగమించేందుకు సర్కారు చర్యలు

హైదరాబాద్

రాష్ట్రంలో గతకొన్ని రోజులుగా యూరియా సమస్య హాట్ టాపిక్‌గా మారింది. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడంలేదని అధికార పార్టీ ఆరోపిస్తుంటే.. మరో పక్క రాష్ట్ర బీజేపీ నేతలు అలాంటిదేమీ లేదని కొట్టిపడేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రంగంలోకి దిగారు.యూరియాను ఎప్పటికప్పుడు సరఫరా కేంద్రాలకు తరలించేలా అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో లారీ అసోసియేషన్స్ మధ్య ఏర్పడిన పోటీతో యూరియా రవాణా నిలిచిపోవడంతో.. ట్రాన్స్‌పోర్ట్ సమస్యను స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తున్నారు మంత్రి తుమ్మల. రామగుండం యూరియా ఫ్యాక్టరీతోనూ మంత్రి నిరంతర సంప్రదింపులు జరుపుతున్నారు.

కీళ్ల నొప్పులు వేధిస్తున్నాయా..?

వర్షాకాలం, చలి కాలంలో చాలామందిని వేధించే ప్రధాన సమస్య కీళ్ల నొప్పులు. వాతావరణంలో తేమ, ఉష్ణోగ్రత మార్పుల కారణంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. అయితే కొన్ని సాధారణ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. వ్యాయామం: తేలికపాటి వ్యాయామం, యోగా, స్ట్రెచింగ్ వంటివి కీళ్ల కదలికను మెరుగుపరుస్తాయి. రక్త ప్రసరణను పెంచుతాయి. అయితే వ్యాయామం చేసేటప్పుడు తేమతో కూడిన ప్రదేశాలకు దూరంగా ఉండటం మంచిది.కీళ్లను చలి నుంచి రక్షించడం చాలా ముఖ్యం. మోకాళ్లు, నడుము భాగాలను వెచ్చని దుస్తులతో కప్పి ఉంచండి. అలాగే, తడి బట్టలు, బూట్లు, చెప్పులు ఎక్కువసేపు ధరించకుండా ఉండండి. సరైన ఆహారం: మీ ఆహారంలో పసుపు, అల్లం, తాజా పండ్లు చేర్చుకోండి. ఇవి సహజసిద్ధంగా మంటను తగ్గిస్తాయి. అలాగే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండే అవిసె గింజలు, వాల్‌నట్‌లు, చేపలు తినడం వల్ల వాపు తగ్గుతుంది. ఉప్పు ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించడం కూడా చాలా ముఖ్యం. వర్షాకాలంలో సూర్యరశ్మి తక్కువగా ఉండటం వల్ల శరీరంలో విటమిన్ డి స్థాయిలు తగ్గుతాయి. కాబట్టి, పాలు, పనీర్, ఆకుకూరలు వంటి విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం అవసరం. సరైన భంగిమ: ఒకే చోట ఎక్కువసేపు కూర్చోవడం కీళ్లపై ఒత్తిడిని పెంచుతుంది. ప్రతి 45 నిమిషాలకు లేచి కాసేపు అటూ ఇటూ తిరగండి. కూర్చున్నప్పుడు సరైన భంగిమలో కూర్చోవడం కూడా అవసరం. వర్షాకాలంలో తడి ప్రదేశాల్లో జారిపడి గాయాలయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి యాంటీ-స్లిప్ బూట్లు ధరించడం మరియు తడి నేలలపై జాగ్రత్తగా నడవడం చాలా ముఖ్యం. బరువు నియంత్రణ: అధిక బరువు కీళ్లపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. కొద్దిగా బరువు తగ్గినా నొప్పి గణనీయంగా తగ్గుతుంది. తగినంత నీరు త్రాగడం వల్ల కీళ్లలోని ద్రవాలు గట్టిపడకుండా ఉంటాయి. ఇది కీళ్ల కదలికను సులభతరం చేస్తుంది. ఈ చిట్కాలను పాటించడం ద్వారా కీళ్ల నొప్పుల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

మునగ గింజల్లో దాగున్న ఆరోగ్య రహస్యాలు

మునగ ఆకులు వాటి లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. కానీ మునగకాయల్లోని చిన్న విత్తనాలు కూడా తక్కువేమీ కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ఈ విత్తనాలు మునగ కాయల నుండి వస్తాయి. శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఉపయోగించబడుతున్నాయి. ఈ విత్తనాలలో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు, శక్తివంతమైన మొక్కల సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మునగ గింజలు ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్, విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. మన శరీర కణాలను వృద్ధాప్యం, వ్యాధుల నుండి రక్షిస్తాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మంట తగ్గుతుంది. శరీర రోగనిరోధక శక్తి బలపడుతుంది. మునగ గింజలు శరీరంలో ఇన్సులిన్ లాగా పనిచేసే సమ్మేళనాలతో నిండి ఉన్నాయని, ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుందని అనేక అధ్యయనాలు చూపించాయి. ఇది ముఖ్యంగా మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. మునగ గింజలు మెగ్నీషియం, జింక్, ఇనుము, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలు, కండరాలు, నరాల పనితీరుకు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలకు చాలా ముఖ్యమైనవి. మునగ గింజలలో జింక్, విటమిన్ సి కనిపిస్తాయి. ఇవి మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. తరచుగా వచ్చే వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే మునగ గింజలు జీర్ణక్రియకు సహాయపడతాయి. మలబద్ధకాన్ని నివారిస్తాయి. మంచి బ్యాక్టీరియాను పోషిస్తాయి. ఈ విత్తనాలు ఒమేగా-3, ఒమేగా-9 కొవ్వు ఆమ్లాలను అందిస్తాయి. ఇవి చర్మాన్ని తేమగా ఉంచుతాయి. ముడతలను తగ్గిస్తాయి. జుట్టును బలపరుస్తాయి. మునగ గింజల నూనెలో అద్భుతమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను ప్రోత్సహిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ విత్తనాలు మెదడు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను ఇనుము, జింక్‌ను అందిస్తాయి. దీంతోపాటుగా జ్ఞాపకశక్తి, నాడీ వ్యవస్థను బలోపేతం చేస్తాయి.

రోజుకో ఖర్జూరం పండు తింటే..

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మంచివి. అందుకే వీటిని ఎక్కువగా ఆహారంలో భాగంగా తీసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. ముఖ్యంగా ఖర్జూరాలు శరీరానికి చాలా మంచివి. ఖర్జూరాలు.. ప్రకృతి సహజంగా లభించే తీపి పదార్థం. అంతేకాదు, ఇది పోషక విలువలకు నిలయం కూడా. రోజూ ఓ ఖర్జూరం తినడం వల్ల శరీరంలో ఎన్నో సానుకూల మార్పులు వస్తాయని నిపుణులు అంటున్నారు. ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంగా కూడా పనిచేస్తుంది. ఖర్జూరంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది కడుపును శుభ్రపరచడానికి, మలబద్ధకం సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఖర్జూరంలో కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాకండుడా ఆర్థరైటిస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఖర్జూరంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ బి6, ఐరన్ శరీరాన్ని వివిధ వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఖర్జూరాలు శరీరంలో రక్త ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి. అవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూడా సహాయపడతాయి. అందువల్ల ప్రతిరోజూ ఓ ఖర్జూరం పండు తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు, శక్తి లభిస్తాయి. ఖర్జూరంలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఖర్జూరంలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ మూలకాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్ల వంటి వ్యాధుల నుంచి రక్షిస్తాయి. వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడతాయి. ఖర్జూరంలో లభించే కాల్షియం ఎముకలను బలపరుస్తుంది.

గుమ్మడి ఆకులతో మస్త్ ఆరోగ్యం!

అన్ని రకాల పండ్లు, కూరగాయలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, మనం గుమ్మడికాయ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఎందుకంటే..గుమ్మడి దాని గుణాల కారణంగా ఆరోగ్య నిధి అంటారు. ఇది మాత్రమే కాదు, ఆయుర్వేదంలో గుమ్మడికాయను మంచి ఔషధంగా కూడా వర్ణించారు. కానీ గుమ్మడికాయ, దాని గింజలతో పాటుగా దాని ఆకులు కూడా తింటారని, అవి రుచిలో, ఆరోగ్య పరంగా కూడా ప్రయోజనకరంగా ఉంటాయని మీకు తెలుసా. గుమ్మడికాయ ఆకులు ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటాయి. మీరు నిరంతరం మలబద్ధకంతో బాధపడుతుంటే గుమ్మడికాయ ఆకులు ఉపశమనం కలిగిస్తాయి. గుమ్మడికాయ ఆకులలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీరు దీన్ని ప్రతిరోజూ తీసుకుంటే మలబద్ధకం నుండి మీకు తక్షణ ఉపశమనం లభిస్తుంది. ఇది మాత్రమే కాదు ఇది కడుపుని క్లియర్ చేయడానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గుమ్మడికాయ ఆకులు గుండె సమస్య గ్యాస్ట్రిక్ సమస్యను నివారిస్తుంది. గుమ్మడికాయ ఆకులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో భాస్వరం కూడా ఉంటుంది. ఇది మీ ఎముకలను బలపరుస్తుంది. దంతాల అభివృద్ధిలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు దీన్ని ప్రతిరోజూ తీసుకుంటే, కీళ్ల నొప్పులు, అలసట నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

గుమ్మడికాయ ఆకులలో మంచి మొత్తంలో ఇనుము కూడా ఉంటుంది. ఇది రక్తహీనతను నయం చేస్తుంది. ఋతుస్రావ సమయంలో కడుపు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మీరు ఋతుస్రావ సమయంలో కూడా దీనిని తినవచ్చు. గుమ్మడికాయ ఆకులలో చిన్నగా కరిగే ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఇది మీ ప్రేగులలో ఆమ్లం ఏర్పడే ప్రక్రియను ఆపడానికి పనిచేస్తుంది. ఇది రక్త కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గిస్తుంది. దీనిలో ఉండే ఫైబర్ గుండె జబ్బులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

నిమ్మకాయ ముక్కను ఫ్రిజ్‌లో పెడితే ఏమవుతుంది?

నిమ్మకాయంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అందం నుంచి ఆరోగ్యం వరకు దీనిని వివిధ రూపాలలో ఉపయోగిస్తారు. నాన్ వెజ్ ఉందంటే నిమ్మకాయ ఉండాల్సిందే. నిమ్మకాయ కేవలం ఆహార పదార్థాలలో రుచిని పెంచడానికి మాత్రమే కాదు.. ఇతర ఉపయోగాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నిమ్మకాయను కోసి ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల కొన్ని అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని యాంటీ బాక్టీరియల్, సిట్రిక్ యాసిడ్ లక్షణాలు ఫ్రిజ్‌ను శుభ్రంగా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఫ్రిజ్‌ను ఎంత శుభ్రంగా ఉంచినా కొన్నిసార్లు అందులో దుర్వాసన రావడం సాధారణం. ఇలాంటి సందర్భాలలో ఒక నిమ్మకాయను రెండు ముక్కలుగా కట్ చేసి రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే ఆ దుర్వాసన తొలగిపోతుంది. నిమ్మకాయలోని సిట్రిక్ యాసిడ్ చెడు వాసనను పీల్చుకుని, ఫ్రిజ్‌లో తాజా సువాసన ఉండేలా చేస్తుంది. ఫ్రిజ్‌లో ఉంచిన కొన్ని ఆహార పదార్థాలు త్వరగా చెడిపోతుంటాయి. ఈ సమస్యను నివారించడానికి నిమ్మకాయ ముక్కలను ఉపయోగించవచ్చు. నిమ్మకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆహార పదార్థాలు త్వరగా చెడిపోకుండా కాపాడతాయి. అయితే ఈ ప్రయోజనం కోసం ఎప్పుడూ తాజా, శుభ్రమైన నిమ్మకాయ ముక్కలను మాత్రమే ఉపయోగించడం మంచిది. నిమ్మకాయ ముక్కలను ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల కలిగే మరో ప్రయోజనం, ఇది ఫ్రిజ్‌లోని గాలిని సహజంగా శుద్ధి చేస్తుంది.

నిమ్మకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, సిట్రిక్ యాసిడ్ ఫ్రిజ్‌లోని గాలిని తాజాగా ఉంచుతాయి. దీనివల్ల ఫ్రిజ్‌లో ఉండే బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్ల ప్రమాదం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది మన ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా సహాయపడుతుంది.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

బిజినెస్

సౌత్ ఇండియన్ బ్యాంక్ నుంచి 'ఎస్ఐబీ గోల్డ్ ఎక్స్‌ప్రెస్' ప్రారంభం

ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన సౌత్ ఇండియన్ బ్యాంక్, వినియోగదారుల కోసం సరికొత్త గోల్డ్ లోన్ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. 'ఎస్ఐబీ గోల్డ్ ఎక్స్‌ప్రెస్' పేరుతో ఈ రుణ పథకాన్ని శుక్రవారం ప్రారంభించినట్లు బ్యాంకు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ స్కీమ్ ద్వారా వినియోగదారులు తమ బంగారం విలువలో 90 శాతం వరకు రుణంగా పొందవచ్చని పేర్కొంది. ఈ పథకం కింద కనీసం రూ. 25,000 నుంచి గరిష్ఠంగా రూ. 25 లక్షల వరకు రుణం తీసుకోవచ్చు. తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించేందుకు మూడేళ్ల వరకు సౌకర్యవంతమైన కాలపరిమితిని కూడా బ్యాంకు కల్పిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాలు ఉన్నవారికి ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని బ్యాంకు వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), ఇతర చిన్న వ్యాపారుల ఆర్థిక అవసరాలను లక్ష్యంగా చేసుకుని ఈ పథకాన్ని రూపొందించినట్లు సౌత్ ఇండియన్ బ్యాంక్ వివరించింది. వ్యాపార విస్తరణ, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు లేదా ఇతర వ్యక్తిగత ఖర్చుల కోసం ఈ రుణాన్ని సులభంగా వినియోగించుకోవచ్చని తెలిపింది. ఈ లోన్‌పై ఎలాంటి దాపరిక ఛార్జీలు ఉండవని, పూర్తి పారదర్శకతతో సేవలు అందిస్తామని బ్యాంకు స్పష్టం చేసింది.

రియల్ మనీ గేమ్‌ల నిలిపివేత

ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదం లభించినందున.. చట్టంగా మారింది. ఇందులో ఏ క్లాజులు ముందుగా అమల్లోకి తెస్తారనే విషయాలపై ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్ స్పష్టతనిచ్చారు. 'ప్రతిపాదిత నిబంధనలపై ఐటీ శాఖ పనిచేస్తోంది. ఇస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషియల్ గేమ్స్ ప్రోత్సాహం, నియంత్రణ విషయంలో ఒక వ్యవస్థను తీసుకొస్తారు. అదే సమయంలో ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్-2025లో పేర్కొన్న నియంత్రణ సంస్థను ఏర్పాటు చేస్తార'ని కృష్ణన్ వివరించారు. ఈ చట్టం ద్వారా దేశంలో అన్నిరకాల ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధించగా, ఇప్పటికే సంస్థలు రియల్ మనీ గేమ్‌లను నిలిపివేశాయి. అదే సమయంలో ఇ-స్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషియల్ గేమింగ్‌ను ప్రోత్సహించడానికీ ఈ బిల్లును తీసుకొచ్చారు. 'సొంతంగా నిలబడగలిగే చట్టం కాదిది. బిల్లులోని ఇతర సెక్షన్లకు ముందే 'నిషేధా'న్ని అమల్లోకి తీసుకొచ్చే అవకాశాన్ని పరిశీలిస్తున్న'ట్లు తెలిపారు. ఎందుకంటే ఆ విషయానికి సంబంధించిన నిర్దిష్ట నిబంధనలేమీ అందులో లేవన్నారు. నజారా టెక్నాలజీస్ షేర్ల పతనం కొనసాగుతోంది. మూడు రోజుల్లో ఇవి 17.52% మేర విలువను కోల్పోయాయి. ఈ కంపెనీకి చెందిన అసోసియేట్ సంస్థ మూన్‌షైన్ టెక్నాలజీస్ నిర్వహిస్తున్న 'పోకర్‌బాజీ' తన రియల్ మనీ ఆన్‌లైన్ గేమ్స్‌ను నిలిపేయడం ఇందుకు నేపథ్యం. అన్ని రకాల ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తూ గురువారం పార్లమెంటు ఒక బిల్లుకు ఆమోదం తెలిపిన అనంతరం ఈ పరిణామం చోటు చేసుకుంది. 'ఆగస్టు 21, 2025న పార్లమెంటు ఆమోదించిన ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్, 2025 నేపథ్యంలో రియల్ మనీ గేమింగ్ కార్యకలాపాలను నిలిపేస్తున్న'ట్లు మూన్‌షైన్ టెక్నాలజీస్ ఒక ప్రకటనలో తెలిపింది. నజారాకు ఈ కంపెనీలో 46.07% వాటా ఉంది.

ఏటీఎం కొత్త రూల్స్.. ఇక ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.23 ఛార్జ్

బ్యాంకు ఖాతాదారులకు డెబిట్ కార్డు (ఏటీఎం) కార్డులు ఉంటాయి. నగదు అవసరమైనప్పుడు బ్యాంకుకు వెళ్లకుండా సమీపంలోని ఏటీఎం ద్వారా తీసుకుంటారు. ఇతర బ్యాంక్ ఏటీఎంలో సైతం నగదు తీసుకోవచ్చు. అయితే, ఇష్టం వచ్చినన్ని సార్లు నగదు విత్ డ్రా, బ్యాలెన్స్ ఎంక్వైరీ వంటి బ్యాంకింగ్ సేవలు ఉచితంగా వినియోగించుకునేందుకు లేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త రూల్స్ ప్రకారం ఏటీఎం ఉచిత లావాదేవీల తర్వాత ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఒక్కో ట్రాన్సాక్షన్‌కి గరిష్ఠంగా రూ. 23 వరకు వసూలు చేయనున్నారు. మరి ఆ వివరాలు తెలుసుకుందాం. ఆర్‌బీఐ కొత్త రూల్స్ ప్రకారం హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో ఏటీఎం ద్వారా ఒక నెలలో 3 ట్రాన్సాక్షన్లు మాత్రమే ఉచితంగా నిర్వహించవచ్చు. ఇక నాన్ మెట్రో ప్రాంతాల్లో ఈ లిమిట్ 5గా ఉంది. ఈ లిమిట్ దాటితే పీఎన్‌బీ, హెచ్‌డీఎఫ్‌సీ వండి బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయి. అయితే, ఎస్‌బీఐ పాత ఛార్జీలనే వసూలు చేస్తుండడం కాస్త ఊరట కల్పించే విషయం. చాలా బ్యాంకులు కొత్త ఛార్జీలకు మారిపోయాయి. ఉచిత పరిమితిలో క్యాష్ విత్ డ్రా సహా బ్యాలెన్స్ ఎంక్వైరీ, పిన్ మార్పు వంటి ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ లావాదేవీలు ఉంటాయి. అయితే, క్యాష్ రిసైక్లర్ మెషన్ ద్వారా నగదు జమ చేయడం అనేది ఉచితం. కానీ, ఏటీఎం ద్వారా నగదు ఉపసంహరణ అనేది లిమిట్ దాటితే ఛార్జీలు పడతాయి. ఇవి బ్యాంకును బట్టి మారుతుంటాయి. ఒక సారి మీరు లిమిట్ దాటిన తర్వాత ట్రాన్సాక్షన్ నిర్వహిస్తే అదనపు లావాదేవీలు ఒక్కో దానిపై రూ. 23 ప్లస్ జీఎస్‌టీ ఛార్జ్ చేస్తాయి బ్యాంకులు. ఉదాహరణకు పంజాబ్ నేషనల్ బ్యాంకులో లిమిట్ దాటిన తర్వాత ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లు నిర్వహిస్తే రూ. 23 ఛార్జ్ పడుతుంది. నాన్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లు అయితే రూ. 11 కట్టాల్సి వస్తుంది. ఏటీఎం నిబంధనలను పక్కనబెడితే బ్యాంక్ ఖాతాలో నగదు ట్రాన్సాక్షన్లకూ పరిమితి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక బ్యాంక్ ఖాతా నుంచి రూ. 20 లక్షలు ఆపైన డిపాజిట్ చేసినా, విత్ డ్రా చేసినా పాన్, ఆధార్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ లావాదేవీల వివరాలు ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం చేతికి వెళ్తాయి. నల్లధనాన్ని అరికట్టి బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకతను తీసుకొచ్చేందుకు ఈ పరిమితిని విధించారు. అందుకే ఏటీఎం ద్వారా ట్రాన్సాక్షన్లు నిర్వహించేటప్పుడు జాగ్రత్త వహించాలి. తమ ఖాతా ఉన్న బ్యాంక్ ఏటీఎంలలోనే నగదు విత్ డ్రా చేయడం మంచిది. అదనపు ఛార్జీలు పడకుండా చూసుకోవాలి.

కేవలం 24 రూపాయలే.... వారందరికీ జియో మంచి ఛాన్స్!

ముకేశ్ అంబానీ నేతృత్వంలో ప్రారంభమైన జియో వ్యాపారాలు దూసుకెళ్తున్నాయి. కొత్త కొత్త రంగాల్లోకి ప్రవేశిస్తూ సంచలనాలు సృష్టిస్తున్నాయి. ఆర్థిక సేవల విభాగం జియోఫైనాన్స్ మరో సంచలనానికి తెరలేపింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అతి తక్కువ ధరకే ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేసే అవకాశాన్ని కల్పిస్తోంది. కేవలం 24 రూపాయలతో ఐటీఆర్ ఫైలింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు ఇది అదిరే శుభవార్త అనే చెప్పాలి. జియో ఫైనాన్స్ యాప్ ద్వారా కొత్త ట్యాక్స్ ప్లానింగ్, ఫైలింగ్ ఫీచర్ తెచ్చింది. ట్యాక్స్ పేయర్లు ఈ యాప్ ద్వారా పన్ను విధానం ఎంచుకోవడంతో పాటుగా గరిష్ఠ మినహాయింపులు పొందేందుకు సహాయం చేయనున్నట్లు జియోఫైనాన్స్ పేర్కొంటోంది. అయితే, ట్యాక్స్ పేయర్లలో ఒక ప్రశ్న మొదలైంది. రూ.24 ప్లాన్ అనేది ట్యాక్స్ పేయర్లందరికీ వర్తిస్తుందా? ఇతర ప్లాట్‌ఫామ్స్ అయిన క్లియర్ ట్యాక్స్, ట్యాక్స్ బడ్డీ, ట్యాక్స్ 2 విన్, మైఐటీ రిటర్న్ వంటి వాటితో ఎలా భిన్నంగా ఉంటుంది? అని ప్రశ్నిస్తున్నారు. జియోఫైనాన్స్ సంస్థ ట్యాక్స్ బడ్డీ భాగస్వామ్యంతో ఈ రూ.24 ప్లాన్ ప్రకటించింది. ప్రస్తుత ట్యాక్స్ మార్కెట్లో అత్యంత చీఫ్ ప్లాన్ అని చెప్పవచ్చు. ఇది ఒక బేసిక్ ప్లాన్. రూ.24 ప్లాన్ అనేది కేవలం ఐటీఆర్-1 ఫైలింగ్ కి మాత్రమే వర్తిస్తుంది. అంటే కేవలం రూ.5 లక్షల లోపు ఆదాయం ఉండి ఒకే ఫారం 16 అందుకునే ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది. ఈ ప్లాన్ ద్వారా సీఏ సహాయం ఉండదు. ట్యాక్స్ పేయర్ స్వయంగా ఫైలి చేయాల్సి ఉంటుంది. నిల్ ఐటీఆర్ లేదా సింపుల్ ఐటీఆర్ 1 ఫైలింగ్ చేసేందుకు మాత్రమే వర్తిస్తుంది. అయితే ఇది బిజినెస్ ఆదాయం, క్యాపిటల్ గెయిన్స్, విదేశీ పెట్టుబడుల వంటి కాంప్లెక్స్ ట్యాక్సులు ఉన్న వారికి పని చేయదు. నిపుణుల సహాయం తీసుకోవాలని అనుకునే వారికి జియోఫైనాన్స్ రూ.999 ప్లాన్ అందిస్తోంది.

ఆసియా కప్ 2025.. వాళిద్దరిని ఎందుకు ఎంపిక చేయలేదు?

స్పోర్ట్స్

ఆసియాకప్-2025 టోర్నమెంట్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎంపిక చేసిన జట్టుపై విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. టీ20లలో నిలకడైన ఫామ్‌తో అద్భుతంగా రాణిస్తున్న శ్రేయస్ అయ్యర్‌ను పక్కనపెట్టడం ఇందుకు ప్రధాన కారణం. అదే విధంగా.. శుబ్‌మన్ గిల్ ను వైస్ కెప్టెన్‌గా జట్టులోకి తిరిగి తీసుకురావడం.. యశస్వి జైస్వాల్‌ను స్టాండ్ బై ప్లేయర్‌గా ఎంపిక చేయడం.. భారత క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అంతేకాదు.. ప్రసిద్ కృష్ణను కాదని.. హర్షిత్ రాణాను ప్రధాన జట్టుకు ఎంపిక చేయడంతో సెలక్షన్ కమిటీ తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.

ప్రత్యక్ష ప్రసారం చేయాలి

ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "అర్హులైన చాలా మంది ఆటగాళ్లకు జట్టులో చోటు దక్కడం లేదు. అసలు ఓ ఆటగాడిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారు?.. వేరొకరిని ఎందుకు పక్కనపెడుతున్నారు? అన్న విషయాలపై ప్రతి ఒక్కరికి స్పష్టత రావాలంటే.. సెలక్షన్ కమిటీ సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలి. చాలా కాలంగా నేను ఇదే మాట చెబుతున్నా. ఇప్పటికీ అదే అంటున్నా. ఏదో హడావుడిగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. అర్హులైన వారిని తప్పించడం గురించి ఒకటీ, అరా లైన్లలో సమాధానం చెప్పడం సరికాదు" అని మనోజ్ తివారి అభిప్రాయపడ్డాడు.

వారిద్దరు అర్హులు.. అయినా ఎందుకు ఎంపిక చేయలేదు

అదే విధంగా.. "ఆసియా కప్ జట్టులో స్థానానికి అర్హులైన ఇద్దరు.. శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్. కానీ వీరిద్దరికి జట్టులో చోటు దక్కలేదు. ప్రస్తుత హెడ్‌కోచ్ గౌతం గంభీర్ పాత ఇంటర్వ్యూలో ఓసారి పరిశీలిస్తే.. టీ20 జట్టు నుంచి జైస్వాల్‌ను అస్సలు పక్కనపెట్టకూడదని అతడు చెప్పిన సందర్భాలు కోకొల్లలు. ఇప్పుడు మరీ స్వయంగా అతడే ప్రధాన కోచ్. అయినా.. యశస్వి జైస్వాల్‌కు చోటు దక్కలేదు కదా!" అంటూ టీమిండియా యాజమాన్యం తీరుపై మనోజ్ తివారి ఆగ్రహం వ్యక్తం చేశాడు. వార్తా సంస్థ %ూచీ×%తో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు.

వేచిచూడాల్సిందే

కాగా శ్రేయస్ అ?య్యర్‌ను ఆసియా కప్-2025 టోర్నీకి ఎంపిక చేయకపోవడం గురించి చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌కు మీడియా సమావేశంలో ప్రశ్న ఎదురైంది. ఇందుకు బదులిస్తూ.. "ఇందులో అతడి తప్పేం లేదు. మా తప్పు కూడా లేదు. జట్టులో స్థానం కోసం అతడు ఇంకొన్నాళ్లు వేచిచూడాల్సిందే. ప్రస్తుతం 15 మందికే అవకాశం ఉంది. అందులో అతడిని ఎవరి స్థానంలో పిలిపించాలో చెప్పండి" అంటూ ఎదురు ప్రశ్న వేశాడు. కాగా సెప్టెంబరు 9- 28 మధ్య ఆసియా కప్ టీ20- టోర్నీ నిర్వహణకు షెడ్యూల్ ఖరారైంది. యూఏఈ ఇందుకు వేదిక.

శ్రీలంక క్రికెట్‌లో నవతరం.. ప్రత్యర్థులుగా దిగ్గజాల వారసులు

ప్రపంచ క్రికెట్‌లో వారసత్వం కొత్తేమీ కాదు. తమ తండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ అంతర్జాతీయ క్రికెట్‌లో మెరిసిన కుర్రాళ్లు చాలామందే. ఇప్పుడు శ్రీలంక నుంచి మరోతరం రాకెట్‌లా దూసుకొస్తోంది. ఆ దేశ దిగ్గజాలు ముత్తయ్య మురళీధరన్ సన్ జయసూర్య కుమారులు క్లబ్ క్రికెట్‌లో తలపడుతున్నారు. 'ఎస్ఎస్‌సీ' క్లబ్‌కు జయసూర్య తనయుడు రనుక్ జయసూర్య, 'తమిళ్ యూనియన్' జట్టుకు నరేన్ మురళీధరన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దాంతో.. లెజెండరీ ఆటగాళ్ల వారసుల పోరును చూసేందుకు అభిమానులు ఆసక్తి కనబరుస్తున్నారు. శ్రీలంక క్రికెట్‌కు విశేష సేవలందించిన జయసూర్య, మురళీధరన్ ఇద్దరూ ఇద్దరే. ఒకరేమో విధ్వంసక ఓపెనర్‌గా చెలరేగి ఆడితే.. మరొకరు బంతితో మ్యాజిక్ చేశారు. సుదీర్ఘ కాలం జట్టు విజయాల్లో కీలకమైన ఈ ఇద్దరూ రిటైర్మెంట్ తర్వాత తమ వారసులను తీర్చిదిద్దే పనిలో విజయవంతం అయ్యారు. 'పీ.సారా ఓవల్ మైదానంలో ఈరోజు ముఖ్యమైన క్లబ్ క్రికెట్ మ్యాచ్ జరుగనుంది. ఎస్ఎస్‌సీ, తమిళ్ యూనియన్ మధ్య జరిగే ఈ మ్యాచ్‌కు ఓ ప్రత్యేకత ఉంది. ఎస్ఎస్‌సీ జట్టుకు వెటరన్ జయసూర్య కుమారుడు రనుక్, తమిళ్ యూనియన్ టీమ్‌కు మురళీధన్ కొడుకు నరేన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు దిగ్గజాల వారసులు మైదానంలో తమ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు' అని ఎక్స్ పోస్ట్‌లో ఒక యూజర్ వెల్లడించాడు.

అంచనాలు అందుకుంటారా..!

స్పిన్ లెజెండ్ మురళీధరన్ కుమారుడైన నరేన్ నాలుగు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. టీ20ల్లో 11 పరుగులు చేసి రెండు వికెట్లు తీశాడు. కానీ, అతడి తండ్రి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్ల వీరుడిగా చరిత్ర సృష్టించాడు. మిస్టరీ బౌలింగ్‌తో బ్యాటర్లను వణికించిన ముత్తయ్య.. వన్డేల్లో 534 వికెట్లు తీశాడు. టెస్టుల్లో 800 వికెట్లతో ఎవరికీ సాధ్యంకాని రికార్డు నెలకొల్పాడీ వెటరన్. జయసూర్య కుమారుడు రనుక్ ఇప్పుడిప్పుడే స్టార్‌గా ఎదుగుతున్నాడు. అతడి తండ్రి జయసూర్య వన్డేల్లో 13,430 రన్స్.. టెస్టుల్లో 6,973 పరుగులు సాధించాడు. ఆల్‌రౌండర్ అయిన అతడు వన్డేల్లో 323 వికెట్లు, టెస్టుల్లో 98 వికెట్లు పడగొట్టాడు.

అనారోగ్యంతో కెప్టెన్సీకి దూరమైన గిల్.. బాధ్యతలు అతడికేనా..?

టెస్టు సారథిగా తొలి సిరీస్‌లోనే తన ముద్ర వేసిన శుభ్‌మన్ గిల్ బ్యాటర్‌గానూ గొప్పగా రాణించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ ఆటగాళ్లకు కౌంటర్ ఇవ్వడంతో పాటు.. తన కూల్ కెప్టెన్సీతో తగిన నాయకుడు దొరికాడనే ప్రశంసలు అందుకున్నాడు. అండర్సన్ -టెండూల్కర్ ట్రోఫీలో సూపర్ ఫామ్‌తో చెలరేగిన గిల్ దేశవాళీ క్రికెట్‌లో దంచేస్తాడని అనుకున్నారంతా. దులీప్ ట్రోఫీలో కెప్టెన్‌గా తమ జట్టును టీమిండియా ప్రిన్స్ అలవోకగా గెలిపిస్తాడనుకుంది నార్త్ జోన్ కానీ. ఈ స్టార్ ప్లేయర్ అనారోగ్యం కారణంగా ఈ టోర్నీకి దూరమయ్యాడు. దేశవాళీ క్రికెట్ 2025-26 సీజన్‌లో మొదటిదైన దులీప్ ట్రోఫీ ఆగస్టు 28న మొదలవ్వనుంది. జోన్ల ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో నార్త్ జోన్ జట్టు శుభ్‌మన్ గిల్‌పై ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఇంగ్లండ్‌లో ఇరగదీసిన అతడికి కెప్టెన్సీ కట్టబెట్టి.. పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. కానీ, తీరా టోర్నీకి ఐదు రోజుల ముందు గిల్ అనారోగ్యానికి గురయ్యాడు. ఫిజియోథెరపిస్టులు అతడిని పరీక్షించి కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దాంతో.. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్‌లోపు కోలుకొని, ఫిట్‌నెస్ సాధించాలనుకుంటున్నాడు భారత సారథి. ప్రస్తుతం ఛండీగఢ్‌లోని తన ఇంట్లో సేద తీరుతున్న గిల్ తన ఆరోగ్యం మెరుగయ్యాక నెట్స్‌లో ప్రాక్టీస్ షురూ చేయనున్నాడు. దులీప్ ట్రోఫీకి శుభ్‌మన్ గిల్ దూరమైనందున వైస్ కెప్టెన్‌గా ఎంపికైన అంకిత్ కుమార్ నార్త్ జోన్ జట్టును నడిపించే అవకాశముంది. ఆసియా కప్ స్క్వాడ్‌లోని పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానాలు కూడా ఒకే ఒక మ్యాచ్ ఆడనున్నారు. యూఏఈకి వెళ్లడానికి ముందు ఇద్దరూ ఈస్ట్ జోన్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగుతారు.

నార్త్ జోన్ స్క్వాడ్ : శుభ్‌మన్ గిల్(కెప్టెన్), శుభం ఖజూరియా, అంకిత్ కుమార్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదొని, యశ్ దయాల్, అంకిత్ కల్సి, నిశాంత్ సింధు, సాహిల్ లోత్రా, మయాంక్ దగర్, యధ్వీర్ సింగ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, అన్షుల్ కంభోజ్, అఖీబ్ నబీ, కన్హయ్య వధావన్ (వికెట్ కీపర్).

రీప్లేస్‌మెంట్స్ : ఒకవేళ గిల్, అర్ష్‌దీప్, హర్షిత్‌లు ఆసియాకప్ స్క్వాడ్‌కు ఎంపికైతే వీళ్ల స్థానాన్ని భర్తీ చేసేందుకు ముగ్గురిని ఎంపిక చేశారు సెలెక్టర్లు. శుభం రొహిల్లా (గిల్), గుర్నూర్ (అర్ష్‌దీప్ సింగ్), అనుజ్ థక్రాల్ (హర్షిత్ రానా).

భలే ఇరకాటం వచ్చిందోయ్

సెప్టెంబర్ 5 విడుదల కావాల్సిన మిరాయ్ వాయిదా పడటం ఖాయమేనని విశ్వసనీయ సమాచారం. ఇప్పటిదాకా ప్రమోషన్లు పూర్తి స్థాయిలో మొదలు పెట్టకపోవడం, ఫెడరేషన్ సమ్మె వల్ల బ్యాలన్స్ ఉన్న ముఖ్యమైన పనులు ఆగిపోవడం ఫైనల్ కట్ ని ఆలస్యం చేస్తున్నాయని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికిప్పుడు అవన్నీ పూర్తి చేసుకుని పది రోజుల్లో సిద్ధం చేయడం జరగని పనని భావించడంతో వాయిదా వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది. ఇది చూచాయగా తెలిసిన మరుక్షణం సోషల్ మీడియా స్టార్ మౌళి హీరోగా రూపొందిన లిటిల్ హార్ట్స్ సెప్టెంబర్ 5 వచ్చేందుకు రెడీ అవుతోందట. అనౌన్స్ మెంట్ ఏ నిమిషమైనా రావొచ్చు. ఇప్పుడు మిరాయ్ చేతిలో ఉన్నది సెప్టెంబర్ 12 ఒకటే. అక్కడేమో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కిష్కిందపురి ఉంది. దానితో కాంపిటీషన్ గురించి టెన్షన్ అక్కర్లేదు కానీ ముందైతే నిర్ణయం తీసుకుంటే వాళ్ళు వెనక్కు తగ్గడమో లేదా బయ్యర్లు థియేటర్ల సర్దుబాటు గురించి మాట్లాడుకోవడమో చేయొచ్చు. మాస్ జాతర ఎలాగూ వచ్చే సూచనలు లేవు కాబట్టి ఆ డేట్ సేఫ్ అవుతుంది. సెప్టెంబర్ 25 ఓజి ఉంటుంది. దానితో ఢీ కొట్టడం ఎంత మాత్రం సేఫ్ కాదు. అసలు మిరాయ్ నిర్మాత టిజి విశ్వ ప్రసాదే దానికి ఒప్పుకోరు. లేదంటే అక్టోబర్ కు వెళ్లడం తప్ప మిరాయ్ కు మరో ఆప్షన్ ఉండదు. ఇదో పెద్ద సస్పెన్స్ గా మారిపోయింది. హనుమాన్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని చేసిన సినిమా కావడంతో తేజ సజ్జకు మిరాయ్ సోలో రిలీజ్ చాలా కీలకం. హనుమాన్ టైంలో సంక్రాంతి సీజన్ కాబట్టి మహేష్ బాబు, నాగార్జున, వెంకటేష్ ను తట్టుకుని కంటెంట్ బలంతో గెలిచాడు. ప్రతిసారి పరిస్థితులు అంత సానుకూలంగా ఉండవు.

పూజా హెగ్డేకు మళ్లీ నిరాశేనా?

పూజా హెగ్డే బేసిగ్గా బాలీవుడ్ హీరోయిన్ అయినా.. ఆమెకు స్టార్ ఇమేజ్ వచ్చింది, పెద్ద పెద్ద సినిమాలు చేసింది తెలుగులోనే. కెరీర్ ఆరంభంలో చేసిన ముకుంద, ఒక లైలా కోసం లాంటి చిత్రాలు నిరాశపరిచినా.. 'దువ్వాడ జగన్నాథం'తో బ్రేక్ అందుకున్న ఆమె.. చూస్తుండగానే పెద్ద రేంజికి ఎదిగిపోయింది. అరవింద సమేత, మహర్షి, అల వైకుంఠపురములో లాంటి ఘనవిజయాలతో ఆమె దూసుకెళ్లింది. కానీ ఆమె ప్రైమ్ ఎక్కువ కాలం కొనసాగలేదు. వరుస ఫ్లాపులు ఆమెను వెనక్కి లాగేశాయి. ఎంత వేగంగా పైకి ఎదిగిందో.. అంతే వేగంగా కింద పడిపోయింది. రెండేళ్లకు పైగా తెలుగులో ఆమెకు సినిమానే లేని పరిస్థితి తలెత్తింది. 'గుంటూరు కారం' నుంచి తప్పించాక.. తెలుగులో ఇంకో అవకాశమే అందుకోలేకపోయింది పూజా. తన రీఎంట్రీ మూవీ గురించి వార్తలు వస్తున్నాయి కానీ.. అవేవీ నిజం కావడం లేదు. ఇటీవల పూజా సైతం తన టాలీవుడ్ రీఎంట్రీ గురించి మాట్లాడింది. తాను ఓ సినిమాకు సంతకం చేసినట్లు చెప్పింది. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నేలకుడితి అనే కొత్త దర్శకుడు సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో చేయబోయే సినిమాలో పూజా నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. దాని గురించి ఇక అధికారిక ప్రకటన రావడమే తరువాయి అనుకున్నారు. కానీ ఇప్పుడు ఉన్నట్లుండి కథ అడ్డం తిరిగింది. ఈ చిత్రంలో పూజా నటించట్లేదు. ఆమె

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

ఆ బ్లాక్ బస్టర్ హిట్ మిస్ చేసుకున్న వైష్ణవి చైతన్య

వైష్ణవి చైతన్య.. తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదట్లో చిన్న చిన్న షార్ట్ ఫిల్మ్స్ ద్వారా యూట్యూబ్ లో గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా షణ్ముక్ జస్వంత్ తో కలిసి ఆమె చేసిన సాఫ్ట్ వేర్ డెవలపర్ సిరీస్ ఏ స్థాయిలో విజయం సాధించిందో చెప్పక్కర్లేదు.ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. షార్ట్ ఫిల్మ్స్, సినిమాలు, ఇన్ స్టా రీల్స్ ద్వారా భారీ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. బేబీ సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసింది. ఆనంద్ దేవరకొండ నటించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టయ్యింది. ఈ సినిమాతో వైష్ణవి చైతన్య ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. బేబీ సినిమాతో టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ స్టార్ స్టేటస్ సంపాదించుకున్న వైష్ణవికి.. ఆ తర్వాత తెలుగులో వరుస అవకాశాలు క్యూ కట్టాయి. బేబీ తర్వాత లవ్ మీ, జాక్ వంటి చిత్రాలతో ఆకట్టుకుంది. ప్రస్తుతం చేతిలో మరిన్ని చిత్రాలతో బిజీగా ఉంది. పదిహేనేళ్ల వయసులోనే నటిగా అవకాశాల కోసం ప్రయత్నాలు స్టార్ట్ చేసింది వైష్ణవి. గతంలో బేబీ మూవీ ప్రమోషన్లలో తన జర్నీ గురించి అనేక విషయాలు పంచుకుంది. ఓ ఈవెంట్ లో ఉదయం నుంచి సాయంత్రం వరకు డ్యాన్స్ చేస్తే ఏడు వందలు ఇచ్చారని తెలిపింది. ఇక బేబీ సినిమాకు ముందు ఆమె రెండు సినిమాలకు అగ్రిమెంట్ చేసుకుందట. అందులో ఒకటి బలగం సినిమా. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డ్స్ గెలుచుకుంది. అయితే ఈ సినిమాకు ముందుగా వైష్ణవిని ఎంపిక చేసుకున్నారట. కానీ అప్పటికే ఆమె బేబీ సినిమాతో బిజీగా ఉండడంతో బలగం నుంచి తప్పుకుందట. దీంతో బేబీ కోసం బలగం బ్లాక్ బస్టర్ హిట్ మిస్ చేసుకుంది. కానీ ఆ తర్వాత వచ్చిన బేబీ మూవీ సైతం భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో తెలుగులో ఆమె క్రేజ్ మారిపోయింది.

యూత్‌ని మెస్మరైజ్ చేసే కథ

శ్రీ లక్ష్మీ, మీడియా 9 క్రియేషన్స్ బ్యానర్ పై నేతి శ్యామ్ సుందర్ నిర్మిస్తున్న చిత్రం 'మిస్టర్ రోమియో'. ఏ రీల్ లైఫ్ స్టోరీ అనేది ట్యాగ్‌లైన్. మనోజ్ కుమార్ ఖట్వోకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో గురుచరణ్ నేతి, అమిషి రాఘవ్ హీరో, హీరోయిన్స్‌గా నటించారు. ఎస్ కే షఫిఖ్, ఖన్సాలీ, కుల్దీప్ రాజ్ పురోహిత్ ముఖ్య పాత్రలను పోషించారు. చైతన్య గరికిన స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. ప్రజ్వల్ క్రిష్ సంగీతం సమకూరుస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను హీరోయిన్ శ్రియా శరణ్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా హీరో గురు చరణ్ నేతి మాట్లాడుతూ,'ఇదొక క్యూట్ లవ్ స్టోరీ. మనోజ్ కుమార్ ఈ చిత్రాన్ని అద్భుతంగా రూపొందిస్తున్నారు. యువతను ఆకట్టుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయి' అని తెలిపారు. 'ఇది చిన్న సినిమా అయినా విజువల్‌గా మాత్రం పెద్ద సినిమా చూసిన అనుభవం కలుగుతుంది. సినిమా మొత్తం దాదాపు పూర్తయి పోయింది. ప్రస్తుతం ఆర్ఆర్ వర్క్ జరుగుతోంది. గురుచరణ్ చాలా ఎనర్జిటిక్‌గా నటించాడు. తన పర్ఫార్మెన్స్ అందరూ మెచ్చేలా ఉంటుంది. విజువల్‌గా మేం ఊహించిన దానికంటే డబుల్ రిజల్ట్‌ను అందించాడు సినిమాటోగ్రాఫర్ చందు' అని దర్శకుడు మనోజ్ కుమార్ అన్నారు. శ్రియా శరణ్ మాట్లాడుతూ, 'టీజర్ చాలా బాగుంది. మూవీ కూడా బ్యూటీఫుల్‌గా ఉంటుంది. ఈ కథ యూత్‌ని మెస్మరైజ్ చేసేలా ఉంటుంది. ఇందులో పార్ట్ అయిన ప్రతి ఒక్కరికి ఈ చిత్రం విజయం సాధించి, మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను' అని అన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com